Published from Visakhapatnam
PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 48 Issue No :48 | బుధవారం Wednesday | జనవరి 21, 2026 21 JANUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## నితీన్ నబీన్
# నా బాస్

### నేను కార్యకర్తను మాత్రమే : ప్రధాని మోదీ

- బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నబిన్
- పార్టీ చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడైన జాతీయ అధ్యక్షుడిగా గుర్తింపు
- నూతన అధ్యక్షుడిని అభినందించిన మోదీ, అమిత్ షా, రాజ్నాథ్ సింగ్
- వికసిత భారత్ లక్ష్య సాధనలో నబిన్ నాయకత్వం కీలకమన్న ప్రధాని



2 పేజీలో..

న్యూఢిల్లీ : బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ (46) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ చరిత్రలోనే అత్యంత పిన్న వయసులో ఈ పదవిని చేపట్టిన నేతగా ఆయన రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టినీ ఆకర్షించాయి. "ఇకపై పార్టీ వ్యవహారాల్లో నితిన్ నబిన్ నా బాస్, నేను ఒక సాధారణ కార్యకర్తను మాత్రమే" అని మోదీ పేర్కొన్నారు.మంగళవారం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన 'సంఘటన్ పర్వ్' కార్యక్రమంలో నితిన్ నబిన్ ఎన్నికను అధికారికంగా ప్రకటించారు.



## రాష్ట్రంలో 50శాతం పచ్చదనం

- రాష్ట్ర భూ భాగంలో 2047 నాటికి 50 శాతం గ్రీనరీ
- ఉగాది నుంచి గ్రీన్ కవర్ యాక్షన్ ప్లాన్ అమలు
- గ్రీన్ కవర్, గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టుల్లో స్వజాతి వృక్షాలకు ప్రాధాన్యం
- తీర ప్రాంతాల్లో పెనుగాలులు, ఉప్పు నీటిని తట్టుకునే మొక్కల పెంపకం
- నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు సన్నద్ధం కావాలి
- అటవీశాఖతో పాటు వివిధ శాఖల అధిపతులతో పవన్ కళ్యాణ్ సమీక్ష

- మిగతా 2లో..

## రాష్ట్రాలుగా వేరైనా...
## దేశంగా మేం అంతా
# ఒక్కటే

దావోస్: ప్రపంచ వ్యాప్తంగా విదేశీ పెట్టుబడులకు సురక్షిత గమ్యస్థానం భారతదేశమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపే చూస్తున్నాయని ఆయన అన్నారు. దేశం వేగంగా మార్పు చెందుతోందని స్పష్టం చేశారు. ప్రపంచ ఆర్థిక సదస్సు వేదిక దావోస్‌లో భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇండియా లాంజ్‌ను కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులతో కలిసి సీఎం చంద్రబాబు ప్రారంభించారు.పార్టనర్ విత్ ఇండియా పేరిట ఏర్పాటు చేసిన ఈ ఇండియా లాంజ్‌లో కొద్దిసేపు సమావేశం అయ్యారు.

- సంపదతో పాటు ప్రజల జీవన ప్రమాణాలపైనే మా దృష్టి
- దావోస్‌లో కేంద్ర మంత్రులు, సీఎంలు, మంత్రులతో కలిసి ఇండియా లాంజ్ ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు




కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, పారిశ్రామిక వేత్తలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. నేషన్ ఫస్ట్ అనే స్ఫూర్తి చాటేలా టీమ్ ఇండియాగా అంతా కలిసి పనిచేద్దామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. దేశంలోని వేర్వేరు రాష్ట్రాల నుంచి వచ్చినా అందరం భారత దేశానికే ప్రాతినిధ్యం వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రాలుగా పోటీ పడినా దేశంగా ఒక్కటిగానే ఉన్నామని వివరించారు.

- మిగతా 2లో..



## ధాన్యం కొన్న వెంటనే
# నగదు జమ

### అధికారులకు మంత్రి నాదెండ్ల ఆదేశం

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : ఇకపై ఉదయం ధాన్యం కొంటే.. అదే రోజు సాయంత్రానికి నగదు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. రబీ ధాన్యం కొనుగోలుకు పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని..

రైతు సేవా కేంద్రాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించేలా శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఖరీఫ్‌లో ఇప్పటి వరకు 6,83,623 మంది రైతుల నుంచి రూ.9,890 కోట్ల విలువైన 41.69 లక్షల టన్నుల ధాన్యం సేకరించామని..

- మిగతా 2లో..



## ఎపిలో పదో తరగతి పరీక్షల
# షెడ్యూల్ రిలీజ్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ 2026 విడుదలయ్యింది. మార్చి 16 నుండి ఏప్రిల్ 1 వరకు పరీక్షలు జరగనున్నాయి. దీనిని బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ నవంబర్ 21, 2025న విడుదల చేసింది. ఈ పరీక్షలు మార్చి 16 ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 వరకు జరుగుతాయి.

2 పేజీలో..

## పెట్టుబడులు బూటకం..
# దోపిడీ నిజం

### ఏటా చంద్రబాబు చేసే దావోస్ పర్యటనలన్నీ బోగస్

- వైయస్ జగన్‌ని తిట్టడానికి అంత దూరం వెళ్లాలా?
- కంపెనీల ఏర్పాటు ముసుగులో భారీ భూ దోపిడీ
- బినామీలకు అప్పనంగా కట్టబెడుతున్న చంద్రబాబు
- పారదర్శకంగా ఇవ్వాలనుకుంటే వేలం నిర్వహించేవాడు
- లక్షల కోట్ల ఒప్పందాలంటూ ఊకదంపుడు ప్రచారం
- కార్యరూపం దాల్చిన వాటి వివరాలు మాత్రం చెప్పలేదు
- సతీష్ కుమార్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి : పెట్టుబడుల పేరుతో తండ్రీకొడుకులు చంద్రబాబు, లోకేష్ చేసుకుంటున్న ప్రచారమంతా వట్టి బూటకమేనని, కంపెనీల ఏర్పాటు పేరుతో వేల కోట్ల విలువైన భూములు బినామీలకు దోచిపెట్టి ప్రభుత్వ సంపదను దోపిడీ చేస్తున్నది మాత్రమే నిజమని వైయస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తాడేపల్లి లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏటా పెట్టుబడుల పేరుతో చంద్రబాబు చేస్తున్న దావోస్ పర్యటనలన్నీ బోగస్ అని, లక్షల కోట్ల ఒప్పందాలు జరిగాయని చెప్పడమే తప్ప వాటిలో కార్యరూపం దాల్చిన వాటి వివరాలు చెప్పే ధైర్యం కూటమి ప్రభుత్వానికి లేదని విమర్శించారు.

- మిగతా 2లో..



## మీరు రండి...
## మాపరిస్థితులు గమనించండి

- పెట్టుబడులకు ఏపీని మించినది ఇంకొకటి లేదు...
- దావోస్ వేదికపై పారిశ్రామికవేత్తలకు సీఎం చంద్రబాబు పిలుపు
- 'ఆంధ్రప్రదేశ్ అడ్వాంటేజ్' అంశంపై సీఎం ప్రసంగం

దావోస్ : ఏపీని మించిన అత్యుత్తమ పెట్టుబడుల గమ్యస్థానం మరొకటి లేదని, పారిశ్రామికవేత్తలకు రాష్ట్రం అతిపెద్ద మార్కెట్ అవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోస్‌లోని వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికపై అన్నారు. ఏపీకి వచ్చి రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తోన్న పాలసీలు, పెట్టుబడులకు ఉన్న సానుకూల పరిస్థితుల్ని స్వయంగా పరిశీలించాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు.

- మిగతా 2లో..

## మీడియా మిత్రులకు
# ఇళ్ల స్థలాలు ఖాయం!

### మీడియా సంక్షేమమే లక్ష్యంగా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలం

- జర్నలిస్టుల సంక్షేమానికి తొలి ప్రాధాన్యం
- ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ స్పష్టం






ప్రజాభూమి ప్రతినిధి, సూళ్లూరుపేట : సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధిలో మీడియా పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే వారధిగా పాత్రికేయులు వ్యవహరించాలని కోరారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

2 లో



## అమరావతిపై ఎపితో
# కలిసి పనిచేస్తాం

### బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారెన్ విత్ ఓవెన్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :అమరావతి రాజధాని విషయంలో ఎపి ప్రభుత్వంలో కలిసి పనిచేస్తామని బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారెన్ విత్ ఓవెన్ తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో బ్రిటన్ వ్యవహారాలు చూస్తున్న

2 లో..

# సంపాదకీయం

## వరుస ఎన్నికలతో ఖజానాపై భారం !



ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు పండగే. అలాగే ఓటర్లకు కూడా పండగలాగే సాగుతోంది. ఓట్ల పండగ ఎప్పుడు జరుగుతందన్న భావనలో ఓటర్లు ఉన్నారు. ఇంటికి కనీసం ఓ పదివేలయినా దక్కుతాయని భావిస్తు న్నారు. నిజానికి తెలంగాణలో పంచాయితీ, పరిషత్, మున్సిపల్ ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఇటీవల పంచాయితీ ఎన్నికలను పూర్తి చేశారు. అయితే ఈ ఎన్నికలన్నీ ఒకేదఫా నిర్వహించి ఉంటే ఖజానాపై భారం తప్పేది. ప్రజలకు భారం తప్పేది. కానీ రాజకీయ పార్టీలకు ముఖ్యంగా అధికార పార్టీకి విడతలుగా ఎన్నికలు జరగడం ఇష్టం. జమిలిగా ఎన్నికలు జరిపితే తాము అనుకున్నట్లుగా ఫలితాలు రాకుంటే అభాసుపాలవు తారు. అందుకే తొలుత పంచాయితీ ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధం అవుతోంది. బహుశా ఈ ఫిబ్రవరిలో పంచాయితీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఆ తరవాత మార్చిలో జడ్పీ ఎన్నికలు జరగవచ్చు. ఇలా విడతలుగా ఎన్నికలు జరిగినా.. ఖజానా గుల్లయినా రాజకీయ పార్టీలకు వచ్చే నష్టం లేదు. ఆ నష్టమేదో ప్రజలు పన్నుల రూపంలో భరిస్తారు. ఇకపోతే ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారు కావడంతో రానున్న వారం రోజుల్లో కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. వార్డులు, డివిజన్లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లు ఖరారు చేయడంతో ఏ క్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా కసరత్తు చేస్తోంది. ఈక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌ను హస్తగతం చేసుకునేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తోంది. ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ క్యాండిడేట్లను గెలిపించుకునే బాధ్యతను మంత్రికి అప్పగించింది. ఒక్కో మంత్రిని ఇన్‌ఛార్జులుగా నియమించుకుంది. పార్లమెంట్ నియోజకవర్గానికో ఇన్‌చార్జీను నియమించింది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు పార్టీ సింబల్ మీద జరగనుండడంతో అభ్యర్థుల ఎంపిక దగ్గరి నుంచి పోలింగ్ పూర్తయ్యేంత వరకు జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఎన్నికల సమయంలో ఏ చిన్న పొరపాటు జరిగినా గెలుపోటములపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. దీంతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీలు వ్యూహారచనలో ఉన్నాయి. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల పక్రియకు సంబంధించి ఒక కీలకమైన అడుగు పడింది. రాష్ట్ర మున్సిపల్ రిజర్వేషన్ల జాబితా ఖరారు కావడంతో, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ వివరాలను తన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఈ జాబితాలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు , వార్డుల వారీగా కేటాయించిన రిజర్వేషన్లను స్పష్టంగా పొందుపరిచారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 116 మున్సిపాలిటీ లు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో ఉన్న 2,996 వార్డులు , డివిజన్లకు ఈ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రివర్గం ఫిబ్రవరి నెలలో ఈ ఎన్నికల నిర్వహణకు ఆమోదాన్ని తెలిపింది. ప్రస్తుతం రిజర్వేషన్ల పక్రియ కూడా విజయవంతంగా పూర్తి కావడంతో, ఎన్నికల నిర్వహణకు ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపోయింది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏ క్షణంలోనైనా అధికారికంగా మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. అభ్యర్థులు , రాజకీయ పార్టీలు ఈ రిజర్వేషన్ల ఆధారంగా తమ ప్రచార వ్యూహాలను సిద్ధం చేసుకునే పనిలో నిమగ్న మయ్యారు. ఇకపోతే ఇప్పటికే మున్సిపల్ ఛైర్మన్లు, వార్డుల రిజర్వేషన్లు ఖరారు కావడంతో పట్టణాల్లో ఎన్నికల వేడి ప్రారంభమైంది. ఇప్పటివరకు ఏ వార్డు ఎవరికి రిజర్వ్ అవుతుందోననే టెన్షన్‌తో ఉన్న ఆశావహులు రిజర్వేషన్లు ఖరారు కావడంతో టికెట్ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ఇక ప్రధాన పార్టీలు గెలుపు గుర్రాలపై ఫోకస్ పెట్టాయి. వార్డుల వారీగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్న అభ్యర్థులు, వారి గెలుపోటములపై ప్రభావం చూపే అంశాలను బేరీజు వేసుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఎన్నికలపై ఫోకస్ పెట్టారు. షెడ్యూల్ ఎప్పుడు వచ్చినా ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులను సిద్ధం చేసుకుంటున్నారు. రాజకీయ పార్టీ లీడర్లు అభ్యర్థుల ఎంపికలో బిజీగా ఉన్నారు. యువ ఓటర్లకు గాలం వేసేందుకు వార్డుల్లో ఆశావహులు తమవంతు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ క్రమంలో ఫిబ్రవరిలో పట్టణపోరు ప్రారంభం కానుంది. అందుకు అన్ని పార్టీలు కసరత్తులో ఉన్నాయి. గెలుపుపై ధీమాగానూ ఉన్నాయి. అయితే ప్రతి ఎన్నికల్లోనూ పార్టీలు గెలుస్తున్నాయి. ప్రజలు ఓడుతున్నారు. దీనిని వారు గుర్తించడం లేదు. డబ్బులు తీసుకుని ఓట్లు వేయడం పెరిగింది. ఇటీవలి సర్పంచ్ ఎన్నికల్లో ఇది బయటపడింది. డబ్బులు తీసుకుని ఓట్లు వేయలేదని కొందరు అభ్యర్థులు తమ డబ్బులను వాపస్ ఇవ్వాలని నిలదీసారు. ఇలాంటి సంస్కృతి పోతే తప్ప నిజాయితీగా ఎన్నికలు సాగవు.

## నితీన్ నబీన్ నా బాస్

ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, మాజీ అధ్యక్షుడు జేపీ నడ్డా.. నూతన అధ్యక్షుడిని సత్కరించి అభినందనలు తెలిపారు.
ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పార్టీ రాజ్యాంగానికి అనుగుణంగా ప్రజాస్వామ్యబద్ధంగా సంస్థాగత ఎన్నికలు జరిగాయని తెలిపారు. "ప్రభుత్వ అధినేతగా నాకు ఎంత అనుభవం ఉన్నా, అన్నింటికంటే ముందు నేను బీజేపీ కార్యకర్తను. ఈ విషయంలో గర్వపడతాను" అని మోదీ అన్నారు. "వికసిత భారత్ నిర్మాణానికి రానున్న 25 ఏళ్లు చాలా కీలకం. ఈ ముఖ్యమైన సమయంలో నితిన్ నబిన్ పార్టీని ముందుకు నడిపిస్తారు. ఆయన ఒక మిలీనియల్ (జనరేషన్ వై... జెన్ జెడ్ కు ముందు తరం), యువ శక్తితో పాటు సంస్థాగత అనుభవం కూడా ఉంది" అని ప్రధాని ప్రశంసించారు. అటల్ జీ, అద్వానీజీ నుంచి జేపీ నడ్డా వరకు పార్టీ అధ్యక్షులుగా చేసిన సేవలను మోదీ గుర్తు చేసుకున్నారు. నాయకులు మారినా పార్టీ సిద్ధాంతాలు, దిశ మారవని స్పష్టం చేశారు. అనంతరం మాజీ అధ్యక్షుడు జేపీ నడ్డా మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన యువకుడైన నితిన్ నబిన్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం చరిత్రాత్మకమని అన్నారు. పార్టీకి మార్గనిర్దేశం చేసిన ప్రధాని మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేవలం ఒక్కరే నామినేషన్ వేయడంతో బీజేపీ జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల ఎలక్టోరల్ కాలేజ్ నితిన్ నబిన్ను ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

## రాష్ట్రాలుగా వేరైనా...దేశంగా మేం అంతా ఒక్కటే

పరస్పరం సహకారం అందించుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా వేగంగా రూపాంతరం చెందుతోందని అన్నారు. వచ్చే రెండేళ్లలో ప్రపంచంలో భారత్ 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని.. 2047 నాటికి అగ్రస్థానానికి చేరుకుంటుందని అన్నారు. శక్తివంతమైన నేత ప్రధాని నరేంద్ర మోదీ భారత దేశ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పామని సీఎం స్పష్టం చేశారు.

**సంపదతో పాటు జీవన ప్రమాణాలు కీలకం**

అభివృద్ధిలో సంపద సృష్టి అత్యంత కీలకమే అయినా ప్రజల జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడాలని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఏపీలో ప్రజలందరి జీవన ప్రమాణాలు పెంచడానికి కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రపంచం ఎలా ముందుకు వెళ్తోందో నేర్చుకునేందుకు వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో వీలుంటుందని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అంతా గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అంశాలకు ఎక్కువ ప్రాధాన్యత ఉందన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, రామ్మోహన్ నాయుడు,




అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సొరేన్, గుజరాత్ ఉప ముఖ్యమంత్రి హర్ష్ రమేశ్ కుమార్ సంఘవి, కేరళ మంత్రి పి. రాజీవ్, యూపి మంత్రి సురేశ్ కుమార్ ఖన్నా, తెలంగాణా మంత్రి డి. శ్రీధర్ బాబు, పొంగులేటి సుధాకర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## పెట్టుబడులు బూటకం.. దోపిడీ నిజం

తమను తాము పొగుడుకోవడానికో, వైయస్ జగన్ గారిని తిట్టడానికే దావోస్ వెళ్లడం దేనికని సతీష్ రెడ్డి మండిపడ్డారు. పక్క రాష్ట్రం తెలంగాణలో భూములను వేలం వేసి మరీ కంపెనీలకు అప్పజెబుతుంటే, చంద్రబాబు మాత్రం ఎకరం 99 పైసలకే కట్టబెట్టడం దోపిడీకాక ఇంకేమిటని ప్రశ్నించారు. దీనిపై జర్నలిస్టులు ప్రశ్నిస్తే.. మా ఇష్టం నేనిస్తా అని చెబుతున్న నారా లోకేష్ కి అధికార మదం తలకెక్కిందని మండిపడ్డారు. అంతగా ఇవ్వాలనుకుంటే హెరిటేజ్ ఆస్తులు ఇచ్చుకోవాలని సూచించారు. ఇలాంటి నిరంకుశ నియంత పోకడలతోనే ఫ్రెంచి విప్లవం పుట్టిందనే విషయాన్ని చంద్రబాబు తెలుసుకోవాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వ విధానాలపై తెలుగుదేశం అనుకూల మీడియాలోనే తీవ్రమైన వ్యతిరేక కథనాలు వస్తున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో విచిత్ర వాతావరణం నెలకొంది. ముఖ్యమంత్రిగా పెట్టుబడుల పేరుతో దావోస్ పర్యటనలు చేసే తండ్రీకొడుకులు చంద్రబాబు, లోకేష్ పబ్లిసిటీ పిచ్చికి వందల కోట్ల ప్రజాధనం వృథా అవుతోంది. పెద్ద మొత్తంలో ప్రజాధనం ఖర్చు చేసి తమను తామే పొగుడుకోవడం, వైయస్ జగన్ ని తిట్టడం తప్ప, రాష్ట్రానికి తెచ్చిన పెట్టుబడులు మాత్రం శూన్యం. 2014-19 మధ్య జరిగిందే ఇప్పుడూ జరుగుతోంది. లక్షల కోట్ల ఒప్పందాలు చేసుకున్నామని ఎల్లో మీడియాలో ఇబ్బడిముబ్బడిగా రాయిస్తారే కానీ, వాటిలో కార్యరూపం దాల్చిన వాటి వివరాలు మాత్రం ఎప్పటికీ చెప్పరు. కానీ వైయస్సార్సీపీ హయాంలో వైయస్ జగన్ కృషితో ఏర్పాటైన పరిశ్రమలకు శంకుస్థాపనలు, భూమి పూజలు చేసి తామే సాధించినట్టుగా క్రెడిట్ చోరీకి పాల్పడుతుంటారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు నిత్యం వైయస్ జగన్ ని తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. సీఎంగా చంద్రబాబు రూ.23 లక్షల కోట్ల ఎంఓయూలు చేసుకుంటే వాటిలో కార్యరూపం దాల్చినవి 5 శాతం కూడా లేవు. పారిశ్రామిక అభివృద్ధి, కంపెనీల ఏర్పాటు పేరుతో ఊరూపేరులోని కంపెనీలకు విశాఖలో వేల కోట్ల విలువైన భూములు ఎకరం 99పైసలకు కట్టబెడుతున్నారు. తెలంగాణలో ప్రభుత్వ స్థలం ఓపెన్గా వేలం వేసి ఎకరం రూ. 170 కోట్లకు విక్రయిస్తుంటే, చంద్రబాబు మాత్రం పెట్టుబడుల పేరుతో తన బినామీలకు అప్పనంగా కట్టబెట్టేస్తున్నాడు. భూ పంపిణీ రూపంలో ఏడాదిన్నరలోనే చంద్రబాబు వేల కోట్ల అవినీతికి పాల్పడ్డాడు. అప్పనంగా భూములు కట్టబెట్టడంపై జర్నలిస్టులు నారా లోకేష్ని ప్రశ్నిస్తే.. విమర్శలకు సమాధానం చెప్పకుండా నా ఇష్టం, నేనిస్తా అంటున్న నారా లోకేష్ అహంకారాన్ని ప్రజలే దించుతారు. అప్పనంగా ఇచ్చుకోవాలంటే హెరిటేజ్ ఆస్తులు ఇచ్చుకో, ప్రజల సంపదను దోచిపెట్టడానికి నారా లోకేష్ ఎవరని ప్రైవేట్ కార్యక్రమం అంటూనే నారావారిపల్లెలో కుటుంబంతో కలిసి జరుపుకున్న సంక్రాంతి సంబరాలను టీవీల్లో లైవ్ ఇచ్చుకున్న చంద్రబాబు, వారం రోజులు తండ్రీకొడుకులు విదేశీ పర్యటనకు వెళ్లిన విషయాన్ని ఎందుకు గోప్యంగా ఉంచారు? కనీసం ఏ దేశానికి వెళ్లిందీ ఎందుకు చెప్పలేదు? పర్యటన వివరాలను అంత రహస్యంగా ఉంచాల్సిన అవసరం ఏమొచ్చింది? రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి ఇలా బాధ్యతమరిచి వ్యవహరించడంపై ప్రజల్లో చాలా అనుమానాలున్నాయి. రాష్ట్రంలో దోచుకుంటున్న అవినీతి సంపదను పెట్టుబడుల రూపంలో దాచుకోవడానికే విదేశీ పర్యటనలు చేశారని ప్రజలంతా అనుకుంటున్నారు. దీనికి తండ్రీకొడుకులు చంద్రబాబు, లోకేష్ సమాధానం చెప్పి తీరాల్సిందే. టీడీపీ అనుకూల మీడియా, సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానెళ్లలో సైతం ప్రభుత్వ పెద్దల అవినీతిపై భారీ ఎత్తున విమర్శలు వస్తున్నాయి. రాజనీతి అనే టీడీపీ అనుకూల యూట్యూబ్ ఛానెల్లో రాష్ట్రంలో ఉన్న అనేక మంది ఐఏయస్ అధికారులు వందల కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని అభియోగం మోపారు. ఈ 19 నెలల కూటమి పాలనలో ఒక్కో అధికారి రూ. 300 నుంచి రూ. 500 కోట్ల వరకు దోచుకున్నాడని అందులో సీనియర్ జర్నలిస్ట్ తీవ్రమైన ఆరోపణలు చేశాడు. నిజాయితీ ఉంటే టీడీపీ మీడియా చేసిన ఆరోపణలకైనా చంద్రబాబు ప్రభుత్వం సమాధానం చెప్పుకోవాలి. ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకత ఉందని చంద్రబాబే ఐఏయస్ అధికారుల సమావేశంలో స్వయంగా ఒప్పుకున్నాడు. చంద్రబాబే దోపిడీకి డోర్లు బార్లా తెరవడంతో ఆయన బాటలోనే కూటమి ఎమ్మెల్యేలు కూడా రెచ్చిపోతున్నారు. కుటుంబంతో కలిసి సంతోషంగా జరుపుకోవాల్సిన సంక్రాంతి సంబరాలను సైతం దోపిడీ మార్గంగా మార్చుకున్నారు. కోడి పందేలకు బరులు ఏర్పాటు చేసి కేసినోల తరహాలో పేకాట ఆడించి మద్యం ఏరులై పారించారు. కమీషన్ల రూపంలో వేల కోట్లు దోచుకుతిన్నారు. కూటమి ప్రభుత్వం లాంటి విధానాలను అవలంభించడం వల్లనే ఆనాడు ఫ్రెంచి విప్లవం వచ్చిందనే విషయాన్ని చంద్రబాబు గుర్తుంచుకోవాలి. అభివృద్ధి జరిగితే నేనే అని, అవినీతి జరిగితే పక్కనోళ్ల మీదకు నెట్టే చంద్రబాబు విధానం మార్చుకోవాలని సతీష్ రెడ్డి హితవుపలికారు.

## మీరు రండి...మాపరిస్థితులు గమనించండి

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను చూశాకే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి భారత్ ప్రపంచ శక్తిగా మారుతుందని, అందులో ఏపీ మొదట నిలుస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. దావోస్ పర్యటనలో రెండో రోజు జరిగిన 'ది ఆంధ్రప్రదేశ్ అడ్వాంటేజ్' అంశంపై సీఐఐ బ్రేక్ ఫాస్ట్ సెషన్‌లో సీఎం ప్రసంగించారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీ ఆకర్షించినట్టు చెప్పారు. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, ఇంధనం, డిజిటల్ ఇన్ ఫ్రా, లాజిస్టిక్స్, తయారీ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులకు నెలకొన్న అవకాశాలపై సెషన్‌లో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, తదితర రంగాల్లో పెట్టుబడుల గురించి ముఖ్యమంత్రి వివరించారు. గ్రీన్ అమ్మోనియా, గూగుల్ పెట్టుబడులు, ఏపీ బ్రాండ్ ఇమేజ్ గురించి పారిశ్రామిక వేత్తలకు తెలిపారు. స్పేస్ సిటీ, పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవే కనెక్టివిటీ తదితర అంశాలపై దృష్టి పెట్టినట్టు చెప్పారు. ఏపీలో కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారులకు అన్ని విధాలుగా సహకరిస్తోందని, వ్యవసాయం రంగంతో పాటు వైద్య రంగంలోను డ్రోన్లను ఉపయోగిస్తామని సీఎం చెప్పారు. 2026లో డ్రోన్ అంబులెన్స్ కూడా ఏపీ నుంచి లాంచ్ చేసే ఆలోచన చేస్తున్నామన్నారు. 1,054 కిలోమీటర్ల సముద్ర తీరం, పోర్టులు, ఎయిర్ పోర్టులు ఏపీ బలమని చెప్పారు. వచ్చే 3-4 ఏళ్లలో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందన్నారు.

**బిజినెస్ ఫ్రెండ్లీ స్టేట్ ఆంధ్రప్రదేశ్ :** 'దశాబ్దాలుగా దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరవుతున్నాను. దావోస్‌కు వచ్చిన ప్రతిసారీ పారిశ్రామికవేత్తలు, నిపుణుల నుంచి కొత్త విషయాలు తెలుసుకుంటాను. కొత్త ఆలోచనలు పంచుకుంటాను. టెక్నాలజీ సహా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులను తెలుసుకుని పాలసీలు రూపొందిస్తాను. దావోస్‌లో ప్రపంచ పారిశ్రామికవేత్తల ఆలోచనలు అర్థం చేసుకుని రాష్ట్రాన్ని బిజినెస్ ఫ్రెండ్లీ స్టేట్‌గా మారుస్తున్నాం. నాలెడ్జ్ ఎకానమీ దేశ ఆర్థిక వ్యవస్థనే మారుస్తుంది. సంపద సృష్టి జరుగుతుంది. భారతీయులు... అందులోనూ తెలుగు ప్రజలు టెక్నాలజీని అందిపుచ్చుకోవటంలో ముందుంటారు. టెక్నాలజీని సమర్థంగా వినియోగించుకుంటేనే అద్భుత ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుంది. మరే దేశంలో లేని యువశక్తి భారత్‌లో ఉంది. దేశానికి నేడు తిరుగులేని సమర్థ నాయకత్వం ఉంది. గతంలో పారిశ్రామికవేత్తలను ఏపీకి తీసుకురావాలంటే చాలా కష్టపడాల్సి వచ్చేది. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవు. తెలుగు ప్రజల విజయాలు, ఏపీ బ్రాండ్ సానుకూల అంశంగా మారాయి. ప్రతీ రంగంలో నిర్దిష్ట లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. 'కలిసి ఎదుగుదాం... కలిసి పయనిద్దాం... భవిష్యత్‌ని కలిసి నిర్మిద్దాం...' అని ముఖ్యమంత్రి అన్నారు. బ్రేక్‌ఫాస్ట్ సెషన్‌లో సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, మాస్టర్ కార్డ్ సీఏఓ, కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్ సహా విదేశీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. సెషన్‌కి హాజరైన జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తల దగ్గరకు వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆత్మీయంగా పలకరించారు.

## రాష్ట్రంలో 50శాతం పచ్చదనం

**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** రాష్ట్రాన్ని 50 శాతం పచ్చదనంతో నింపే గ్రీన్ కవర్ ప్రాజెక్టులో అన్ని శాఖలు త్రికరణ శుద్ధిగా భాగస్వామ్యం తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు ఉగాదిలోపు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఉగాది నుంచి గ్రీన్ కవర్ యాక్షన్ ప్లాన్ అమలు కావాలని ఆదేశించారు. పరిశ్రమల శాఖ.. కాలుష్యాన్ని నియంత్రించే మొక్కలు నాటేందుకు, తీర ప్రాంతాల్లో పెనుగాలులు, ఉప్పు నీటిని తట్టుకునే మొక్కల పెంపకానికి సిద్ధం కావాలని నిర్దేశం చేశారు. గ్రీన్ కవర్, గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టుల్లో స్వజాతి వృక్ష జాతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత వర్గాలకు సూచనలు చేశారు. మంగళవారం వెళగపూడి లోని రాష్ట్ర సచివాలయంలో అటవీశాఖతో పాటు వివిధ శాఖల అధిపతులు, ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టుపై చర్చించారు. ప్రాజెక్టు ప్రణాళికలు, నిధుల కేటాయింపు తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపు ప్రాజెక్టుకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.. రాష్ట్రం మొత్తం భూ భాగంలో 2047 నాటికి 50 శాతం పచ్చదనంతో నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకోసం 32.60 లక్షల ఎకరాల్లో మొక్కలు నాటాల్సి ఉంది. ఈ లక్ష్యంలో భాగంగా 2030 నాటికి 37 శాతం పచ్చదనం నింపాల్సి ఉందన్నారు.. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో 30 శాతం గ్రీనరి ఉండగా.., వచ్చే నాలుగేళ్లలో మరో 7 శాతం గ్రీనరీ పెంచాల్సి ఉంది. అందుకోసం 9 లక్షల హెక్టార్లలో చెట్లను నాటాలని పిలుపునిచ్చారు.. ఈ యజ్ఞంలో అన్ని శాఖలు తమ వంతు భాగస్వామ్యం పోషించాల్సి ఉంది. అందులో ఉద్యానవన శాఖ 12 శాతం మొక్కలు నాటే బాధ్యతను స్వీకరించాల్సి ఉంది.. ప్రతి మొక్కా పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడాలి.. వీటితోపాటు అటవీ, పర్యావరణ శాఖలు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలు, నీటిపారుదల శాఖ, పాఠశాల విద్యాశాఖ, రోడ్లు భవనాల శాఖ, పరిశ్రమల శాఖ, వ్యవసాయ శాఖ, కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న రైల్వే తదితర శాఖలు తమ తమ పరిధిలో లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకువెళ్లాల్సి ఉందన్నారు జాతీయ రహదారులకి ఇరువైపులా మొక్కలు నాటే సంప్రదాయం ఉంది.. దీన్ని రాష్ట్ర పరిధిలోని రహదారుల నిర్మాణంలోనూ అమలు చేయాలి అన్నారు పవన్.. గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టు కూడా గ్రీన్ కవర్ పెంపునకు దోహదపడుతుంది.. 970 ఎకరాల తీర ప్రాంతం వెంబడి 40 శాతం అటవీ శాఖ పరిధిలో ఉండగా, మిగిలిన భూభాగంలో ప్రాజెక్టుని ముందుకు తీసుకెళ్లేందుకు అవసరం అయిన ప్రణాళికలు ఆయా శాఖలు సిద్ధం చేయాలి. తీర ప్రాంతం వెంబడి ఉన్న ప్రాంతంలో అక్కడ వాతావరణ పరిస్థితులకు తట్టుకునే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలి. పారిశ్రామిక కారిడార్లలో కాలుష్య నియంత్రణకు తోడ్పడే మొక్కలను పెంచాలి. రైతుల భూముల్లో వారికి దీర్ఘకాలిక ప్రయోజనాలు కల్పించే పండ్ల రకాల మొక్కలు పెంచాలి. కాలువగట్లు, చెరువుల గట్ల వెంబడి కూడా పండ్ల మొక్కలు నాటాలి. మనం నాటే ప్రతి మొక్క పర్యావరణానికి, ప్రజలకు ఉపయోగపడే స్వజాతి మొక్కలు ఉండేలా చూసుకోవాలి. అందుకు సంబంధించి శాఖల వారీ యాక్షన్ ఎ÷-లాన్ అవసరం అన్నారు.. నిర్దేశిత సమయంలో ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంపై ప్రణాళికలు సిద్ధం చేయండి. బడ్జెట్ కేటాయింపులు ముఖ్యమంత్రి తో చర్చిస్తాం.. లక్ష్యాలకు అనుగుణంగా కార్యచరణ సిద్ధం చేసే బాధ్యతను యంత్రాంగం నిబద్ధతతో ముందుకు తీసుకువెళ్లాలి.. అన్ని సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఫిబ్రవరి 5వ తేదీన జరిగే తదుపరి సమావేశానికి పూర్తి స్థాయి ప్రణాళికలతో రావాలని అన్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..

## ధాన్యం కొన్న వెంటనే నగదు జమ

అందులో రూ.9,800 కోట్లు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడలోని పౌరసరఫరాలశాఖ కమిషనరేట్‌లో ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమావేశం నిర్వహించారు. తిరుపతి, నెల్లూరు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ఖరీఫ్ ధాన్యం సేకరణ కొనసాగుతుందని ఆయన వివరించారు. రైతులు ఇబ్బంది పడకుండా తొలిసారిగా ప్రత్యేక రైలు ఏర్పాటు చేసి కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి ధాన్యం తరలిస్తున్నాం. తేమ శాతం, జీపీఎస్, రవాణా సమస్యలు సమర్థంగా అధిగమించాం' అని మనోహర్ పేర్కొన్నారు. రబీలోనూ గోతాలు, రవాణా, నిల్వ సౌకర్యాల్లోనూ ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. సమావేశంలో పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ ఢిల్లీరావు, అధికారులు పాల్గొన్నారు.

## ఎపిలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ రిలీజ్



విద్యార్థులు పూర్తి షెడ్యూల్ ను అధికారిక వెబ్ సైట్ bse.ap.gov.in లో డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఫిజిక్స్, కెమిస్ట్రీలను వేర్వేరు పేపర్లుగా నిర్వహిస్తారు.

**పరీక్షల తేదీలు (ముఖ్యమైనవి) :**

| | |
|---|---|
| మార్చి 16 : | మొదటి భాష |
| మార్చి 18 : | రెండవ భాష |
| మార్చి 20 : | ఇంగ్లీష్ |
| మార్చి 23 : | గణితం |
| మార్చి 25 : | భౌతికశాస్త్రం (ఫిజిక్స్) |
| మార్చి 28 : | జీవశాస్త్రం (బయాలజీ) |
| మార్చి 30 : | సాంఘికశాస్త్రం (సోషల్ స్టడీస్) |
| మార్చి 31 : | మొదటి భాష (పేపర్-2) |
| ఏప్రిల్ 01 : | ఓఎస్ఎస్‌సీ రెండవ భాష (పేపర్-2) |

## మీడియా మిత్రులకు ఇళ్ల స్థలాలు ఖాయం!

**జర్నలిస్టుల చిరకాల కోరికకు సానుకూల హామీ...**

మీడియా ప్రతినిధుల చిరకాల కోరికైన ఇళ్ల స్థలాల అంశంలో పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని వెల్లడించారు. ఈ అంశాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతామని తెలిపారు.

**ఎన్నికల సమయంలోనూ ఇప్పుడూ అండగా...**

2024 ఎన్నికల సమయంలో మీడియా మిత్రులు అన్నదమ్ముల్లా అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. అప్పట్లోనూ, ప్రస్తుతం కూడా అందిస్తున్న సహకారం తనకు ధైర్యాన్ని ఇస్తోందని చెప్పారు.

**పదవుల కోసం కాదూ సేవ కోసమే రాజకీయాలు..**

రాజకీయాల్లోకి అడుగుపెట్టింది పదవుల కోసం కాదని, ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతోనేనని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గ ప్రజలు నేరుగా మెసేజ్?లు, ఫోటోల ద్వారా సమస్యలు తెలియజేస్తున్నారని, ప్రతి సమస్యను పరిష్కరించి బాధితులకు అండగా నిలవడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

**సూళ్లూరుపేటను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం..** సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు. ఇందుకోసం జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల మంత్రులు, ముఖ్యమంత్రిని కలిసి ప్రత్యేక నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని వివరించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని వివిధ పత్రికల రిపోర్టర్లు, టీవీ ఛానళ్ల ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అమరావతిపై ఎపితో కలిసి పనిచేస్తాం

ఓవెన్ మంగళవారం ఉదయం పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమరావతిలో జరుగుతున్న పనుల పురోగతిని మంత్రి వారికి వివరించారు. అనంతరం ఓవెన్ మాట్లాడుతూ అమరావతి విషయంలో జరిగే పనుల విషయంలో బ్రిటీష్ ప్రభుత్వం కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా రివర్ఫ్రంట్ డెవలప్మెంట్తోపాటు ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ ప్రాజెక్టుపైనా ఆసక్తి చూపించారు.

సాగరం నుంచి శిఖరం వరకు..

# 'విశాఖ ఉత్సవ్' సంబురాలు

## జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు అత్యంత వైభవంగా





**విశాఖతో పాటు అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లోనూ ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం**

**మూడు జిల్లాల వ్యాప్తంగా 20 వేదికల్లో 500కు పైగా ప్రదర్శనలు**

**రూ. 500 కోట్ల ఆర్థికాభివృద్ధి, 3000 మందికి ఉపాధి లక్ష్యం**

**విశాఖలో ప్రారంభం - అనకాపల్లిలో ముగింపు వేడుకలు**

**విశాఖ ఉత్సవ్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో మంత్రులు కందుల దుర్గేష్, అనిత, సంధ్యారాణి, డోలా బాలవీరాంజనేయ స్వామి, కొల్లు రవీంద్ర వెల్లడి**

విశాఖపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

ఉత్తరాంధ్ర సాంస్కృతిక వైభవాన్ని, ప్రకృతి సౌందర్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే 'విశాఖ ఉత్సవ్-2026' ను ఈ నెల 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు అత్యంత వైభవంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. మంగళవారం విశాఖ కలెక్టరేట్‌లో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం అనంతరం వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఏరినాలో ఉత్సవాల 'కర్టెన్ రైజర్' (గోడ పత్రికా ఆవిష్కరణ) కార్యక్రమాన్ని మంత్రులు ఘనంగా నిర్వహించారు.ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కందుల దుర్గేష్, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, డోలా బాలవీరాంజనేయ స్వామి, కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను విశ్వవ్యాప్తం చేసేలా నిర్వహించే ఈ ఉత్సవాలకు ప్రజలందరూ కుటుంబ సమేతంగా హాజరై జయప్రదం చేయాలని మంత్రులు కోరారు.ఈసారి విశాఖ ఉత్సవ్‌ను కేవలం విశాఖ నగరానికే పరిమితం చేయకుండా, పొరుగున ఉన్న అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోనూ ఏకకాలంలో నిర్వహించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని తెలిపారు. ఈ ఉత్సవాల ప్రారంభ వేడుకలు విశాఖపట్నం లో వైభవంగా మొదలవుతాయి. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుకల ముగింపు సభను అనకాపల్లి జిల్లాలో నిర వ్రహించ నున్నామ న్నారు. ఉ త్తరాంధ్ర పర్యాటక రంగానికి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా ఈ ఉత్సవాలను ప్లాన్ చేస్తున్నట్లు మంత్రులు తెలిపారు. స్థానిక కళాకారులకు ప్రాధాన్యత ఇస్తూనే, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేలా కార్యక్రమాలు ఉంటాయని స్పష్టం చేశారు. వివిధ శాఖల సమన్వయంతో భద్రత, రవాణా, సౌకర్యాల విషయంలో ఎక్కడా లోటు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

**సీ టూ స్కై' (సాగరం నుంచి శిఖరం వరకు) థీమ్‌తో ఉత్సవాలు**

ఈ సందర్భంగా పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, ఈ ఏడాది విశాఖ ఉత్సవ్‌ను ఒక జిల్లాకు పరిమితం చేయకుండా విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామ రాజు జిల్లాలను కలుపుతూ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. మూడు జిల్లాల్లోని 20 ప్రధాన కేంద్రాలలో 500కు పైగా సాంస్కృతిక, పర్యాటక కార్యక్రమాలు జరగనున్నాయని వెల్లడించారు. ఈ ఉత్సవాల ద్వారా ఉత్తరాంధ్ర ప్రాంతంలో దాదాపు రూ. 500 కోట్ల ఆర్థిక లావాదేవీలు జరుగుతాయని, తద్వారా స్థానిక యువతకు, కళాకారులకు సుమారు 3000 మందికి ఉపాధి లభిస్తుందని మంత్రి దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో కుంటుపడ్డ పర్యాటక రంగాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం తిరిగి పట్టాలెక్కించిందని ఆయన పేర్కొన్నారు. విశాఖపట్నం గ్లోబల్ కోస్టల్ ఎకాలజీకి వేదికగా, అనకాపల్లి సంస్కృతి, రుచికరమైన వంటకాలు మరియు ఎంఎస్ఎంఈలకు చిరునామాగా, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకు, లంబసింగి వంటి ప్రాంతాల్లో గిరిజన సంస్కృతి, ప్రకృతి రమణీయతకు నిదర్శనంగా ఈ ఉత్సవాలు సాగుతాయని తెలిపారు.సీ టూ స్కై స్లోగన్ తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. విశాఖ, అనకాపల్లి, అరకు తదితర ప్రాంతాలను ద్దేశించి సాగరం నుండి కొండ శిఖరాల వరకు ఈ వేడుకలు జరుగుతాయన్నారు.అద్భుతమైన ప్రకృతి రమణీయత కలిగిన ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం, దానికి విశాఖ ఉత్సవ్ అని పేరు నిర్ణయించడం ఆనందంగా ఉందన్నారు. ఇటీవల విజయవాడలో దసరా ఉత్సవ్, సంస్కృతి, సాహిత్యం, సినిమా, నృత్యానికి సంబంధించి ఆవకాయ-అమరావతి ఫెస్టివల్ నిర్వహించామని గుర్తుచేశారు.మైసూరు, కలకత్తాలో జరిగే దసరా ఉత్సవాలను మించి విజయవాడ ఉత్సవ్ ను, ఆ తర్వాత గండికోట ఉత్సవ్, ఫ్లెమింగో ఫెస్టివల్ ను నిర్వహించామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన అనంతరం పర్యాటక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఉత్సవ వాతావరణం కనిపిస్తుందంటే అందుకు కారణం పరిపాలన దక్షుడైన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర సహకారం వల్లనే సాధ్యమైందన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ పరుగులు పెడుతోందన్నారు. సంతృప్త స్థాయిలో అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ప్రజలు ప్రతి కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొంటున్నారని పేర్కొన్నారు.గడిచిన ఐదేళ్లలో పర్యావరణం, పర్యాటకం, కళలు, సంస్కృతి కుంటుపడ్డాయని కూటమి ప్రభుత్వం వచ్చాక వాటిని తిరిగి పట్టాలెక్కించామని మంత్రి దుర్గేష్ తెలిపారు.

ఈ క్రమంలో ఉగాది పురస్కారాలు, కందుకూరి పురస్కారాలు ప్రదా నం చేసి కళలను, కళాకారులను గౌరవించామన్నారు. త్వరలోనే నంది అవార్డులు అందిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రత్యేక పద్ధతిలో ముందుకు వెళ్తుందన్నారు.విశాఖ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధుల భాగస్వామ్యంతో విశాఖ ఉత్సవ్ విజయవంతం అవుతుందన్నారు.విశాఖ ఉత్సవ్ ద్వారా పర్యాటకుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళా సాంస్కృతిక వైభవాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. స్థానిక కళాకారులను, కళలను ప్రపంచానికి పరిచయం చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. ఇప్పటికే సీఎం చంద్రబాబునాయుడు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడంతో పెద్ద ఎత్తున ఇన్వెస్టర్లను ఆకర్షించి ఏడాదిన్నర కాలంలో వేలాది కోట్ల పర్యాటక పెట్టుబడులు సాధించామన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ, కోనసీమ ప్రాంతాలను వివిధ రకాల టూరిజం హబ్ లుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఒక వేడుకగా, ఈవెంట్ గా చూడొద్దని అభివృద్ధికి, అనుభూతికి సూచికగా భావించాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యాటక రంగం వృద్ధి చెందాలని, స్థానికులకు, కళాకారులకు ఉపాధి అవకాశాలు కలగాలని ఆకాంక్షించారు. మీడియా ప్రతినిధుల సృజనాత్మకతకు ఇలాంటి కార్యక్రమాలు దర్పణం పడతాయని, ప్రపంచానికి ఈ కార్యక్రమాలు చూపించే బాధ్యతను తీసుకోవాలని కోరారు. యువత పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొనాలని , తద్వారా భవిష్యత్ లో మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ప్రజలందరూ కుటుంబ సమేతంగా విశాఖ ఉత్సవ్ కు హాజరై మంచి అనుభూతిని పొందాలని పిలుపునిచ్చారు. విశాఖ ఉత్సవ్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధుల భాగస్వామ్యంతో విశాఖ ఉత్సవ్ విజయవంతం అవుతుందన్నారు.ఈ సమావేశంలో ఎంపీ భరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ, పంచకర్ల విష్ణు కుమార్ రాజు, కొణతాల రామకృష్ణ, సుందరపు విజయ్ కుమార్, బండారు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. అధికారుల విభాగం నుండి ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట, విశాఖ కలెక్టర్ హరేందిర ప్రసాద్, అనకాపల్లి కలెక్టర్ విజయకృష్ణన్, అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి, అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## నేడు నీటి సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో బుధవారం నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. గొల్లపల్లి రిజర్వాయర్ నుండి హిందూపురానికి నీరు సరఫరా జరిగే పైప్ లైన్ల మరమ్మత్తు కారణంగా అంతరాయం చోటు చేసుకుంటుందన్నారు. పెనుకొండ సమీపంలోని కియా పరిశ్రమ వద్ద ఆరు లైన్ల వహదారి ఏర్పాటు చేస్తున్నడంతో పైపులైన్ల మరమత్తు చేయడం జరుగుతుందన్నారు. దీని కారణంగా నీటి సరఫరాలో అంతరాయం ఉందని, ఇందుకు పట్టణ ప్రజలు సహకరించాలని కమిషనర్ కోరారు.




## కడప ఇజ్తెమా పోస్టర్ల విడుదల

ప్రజాభూమి, ముదిగుబ్బ

స్థానిక జామియా మసీదులో మంగళవారం ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కడపలో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ – తెలంగాణ రాష్ట్రాల సంయుక్త దీనీ ఇజ్తెమాకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ... కడప జిల్లా పులివెందుల రోడ్డులోని కొప్పర్తి ఇండస్ట్రియల్ ప్రాంతంలో జనవరి 23, 24, 25 తేదీల్లో మూడు రోజుల పాటు ఈ మహత్తర దీనీ ఇజ్తెమా జరగనున్నట్లు తెలిపారు. ఈ ఇజ్తెమాకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నలుమూలల నుంచి లక్షలాది మంది ముస్లిం సోదరులు హాజరుకానున్నారని పేర్కొన్నారు.

ఇస్లామీ య జీవన విధానం, ఆధ్యాత్మికత, నైతిక విలువలపై ప్రముఖ ఉలమా ప్రసంగాలు ఉంటాయని, నమాజులు, దువాలు, దీనీ కార్యక్రమాలు విశేషంగా నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ ఇజ్తెమా ద్వారా సమాజంలో ఐక్యత, సోదరభావం, శాంతి, ధార్మిక చైతన్యం మరింత బలపడుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ప్రతి ముస్లిం సోదరుడు ఈ ఇజ్తెమాకు కుటుంబ సమేతంగా హాజరై కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. పోస్టర్ల విడుదల కార్యక్రమంలో ముస్లిం సంక్షేమ సంఘం నాయకులు, మసీదు కమిటీ సభ్యులు, పట్టణంలోని పలువురు పెద్దలు, యువత పాల్గొన్నారు.




## ఫలితాధారిత విధానంతో విద్యా ప్రమాణాల మెరుగుదల

**- డైరెక్టర్ కుమారస్వామిగుప్తా**

**- ఆర్కేవ్యాలీలో ఓబిఇ వర్క్ షాప్ విజయవంతం**

ప్రజాభూమి, వేంపల్లె

ఫలితాధారిత విద్యా(ఓట్ కమ్ బేసేడ్ ఎడ్యుకేషన్- ఓబీఇ) విధానం అమలు ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగుదల సాధించవచ్చని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. మంగళవారం అంతర్గత నాణ్యత హామీ సెల్ ఆధ్వర్యంలో ఓబిఇ పై ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ వెంకటశివ రిసోర్స్ పర్సన్ గా హాజరై తదితర అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశాలు చేశారు. అలాగే ఈ వర్క్ షాప్ విజయవంతంపై డైరెక్టర్ తో పాటు ఏఓ డా.రవికుమార్ లు హర్షం వ్యక్తం చేశారు. ఐక్యూఏసి డీన్ డా.కోటేశ్వరి మార్గదర్శకత్వంలో కోఆర్డినేటర్ నాగరాజు సమన్వయంతో నిర్వహించారు. అలాగే అసోసియేట్ కోఆర్డినేటర్లు దుర్గకిశోర్, జ్ఞాన వెంకట్, సత్యానంద్, కళ్యాణ్ చక్రవర్తి, శివకృష్ణ కీలకపాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాట మాట పెరిగి ఘర్షణ-ముగ్గురికి గాయాలు

ప్రజాభూమి,పులివెందుల



పట్టణంలోని న్యాక్ బిల్డింగ్ సమీపంలో మాట మాట పెరిగి ఘర్షణ చోటు చేసుకోవడంతో ముగ్గురికి గాయాల పాలైన సంఘటన పులివెందు లలో చోటుచేసుకుంది. నాట్ బిల్డింగ్ సమీపంలో సూర్యనారాయణ రెడ్డి ఇంటి వద్ద పశువులు పాక ఏర్పాటు చేశాడు. అయితే పశువుల పాక వలన దోమలు ఎక్కువగా వస్తున్నడంతో చంద్రశేఖర్ భార్య శ్రీలత పశువులు కట్టేయడం వల్ల దోమలు వ్యాప్తి చెందుతున్నాయని పశువులను దూరంగా కట్టేయాలని సూచించడంతో ఇందుకు ఆగ్రహించిన సూర్యనారాయణ రెడ్డి, సుదర్శన్ రెడ్డిలు శ్రీలతతో ఘర్షణకు దిగారు. దీంతో శ్రీలత భర్త చంద్రశేఖర్ ఘర్షణకు దిగారు దీంతో ఇరువర్గాలు కట్టెలు,రాళ్లు తో ఘర్షణకు పాల్పడ్డారు ఘర్షణ చోటు చేసుకుంది ఈ సంఘటనలో సూర్యనారాయణ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, చంద్రశేఖర్లకు తలకు గాయాలయ్యాయి. గాయపడిన ఇరు వర్గాలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం కులంపై దూషించి తమపై దాడి చేశారని చంద్రశేఖర్ శ్రీలతలు ఆరోపించారు. ఇరువర్గాలు స్టేషన్లో ఫిర్యాదు చేశారని విచారణ చేపట్టి కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

## ఎంపీటీసీ లకు గౌరవ వేతనాలు మంజూరు చేయాలి

**బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడురాగానే రామంజి యాదవ్**

ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండలంలో ఉండే ఎంపీటీసీ లకు గౌరవ వేతనాలు మంజూరు చేయాలి అని రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా అధికారులకు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు రాగేని రామం జి యాదవ్ విజ్ఞప్తి చేశారు పుట్లూరు మండలంలో 11 ఎంపీటీసీలు ఉన్నాయి, ఎంపీటీసీ పరిధిలో గ్రామాల్లో వీరి పాత్ర కీలకమైనది కావున ఎంపీటీసీ లకు పెండింగ్ ఉన్న గౌరవ వేతనాలు మంజూరు చేయాలి అని జిల్లా అధికారులకు ,మండల అధికారాలను బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు రాగేని రామం జి యాదవ్ కోరడమైనది.

## 18వ విడత సామాజిక తనిఖీపై సమావేశం నిర్వహించిన ఎంపీడీవో అలివేలమ్మ

ప్రజాభూమి, పుట్లూరు



పుట్లూరు మండలం మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనం నందు మంగళవారం 18వ విడత సామాజిక తనిఖీ పై ఎంపీడీఓ శ్రీమతి అలివేలమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం సామాజిక తనిఖీ 2024 ఏప్రిల్ 1వ తేదీ నుండి మార్చి 31, 2025 వరకు జరిగినటువంటి ఉపాధి హామీ పంచాయతీ రాజ్ ,ఫారెస్ట్ సంబందించి 661 పనులకు గాను 12.44




కోట్లకు తనిఖీ చేయడం జరుగుతుంది ఈ తనిఖీకి సంబంధించి ఈరోజు అన్ని శాఖల అధికారులచే కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశమునందు ఎంపీడీఓ,ఏపీఓ, పిఆర్,ఏఈ హౌసింగ్ ఏ.ఈ సామాజిక తనిఖీ డీఆర్పీ లు భారతి మరియు లక్ష్మీనారాయణమ్మ, పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది అందరూ కూడా పాల్గొనడం జరిగింది రేపటినుండి అరకటి వేముల చెర్లోపల్లి గ్రామపంచాయతీలందు తనిఖీ ప్రారంభించడం జరుగుతుందని తెలియజేయడమైనది.

## అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన సిడిపిఓ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ పరిధిలోని పాత, కొత్త హస్నాబాద్ అంగన్వాడి కేంద్రాలను హిందూపురం ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఓ వరలక్ష్మిశమంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా అంగన్వాడి కేంద్రాల రికార్డులను, పిల్లల హాజరు శాతాన్ని పరిశీలించారు. గర్భవతులు, బాలింతలతో అంగన్వాడీ కేంద్రంలో అందజేసే పౌష్టికాహారం సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ, గర్భవతులు, బాలింతలకు ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారాన్ని సక్రమంగా అందజేయాలని సూచించారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్ర విద్యార్థులకు ఆటపాటలతో కూడిన ఆంగ్ల విద్యను నేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అనిత, అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మి నరసమ్మ, సునీత, రాజేశ్వరి, మస్తాన్ బీ అంగన్వాడి సహాయకురాళ్లు, బాలింతలు, గర్భవతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రానికి ఆర్టీసీ బస్సులు నడపాలి

**-మండల సమావేశంలో సభ్యుల డిమాండ్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంగా ఉన్న పుట్టపర్తికి హిందూపురం ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సుల ను నడపాలని అధికారులు, ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. ఎంపీడీవో దామోదరమ్మ పర్యవేక్షణలో ఎంపీపీ రత్నమ్మ అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్యసమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సభ్యులు మూకుమ్మడిగా లేచి హాజరైన ఆర్టీసీ అధికారిని కోరారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ అశ్వర్థరెడ్డి, ఉప తహసిల్దార్ మైనుద్దీన్, జడ్పీటీసీ సభ్యులు నాగభూషణం మాట్లాడుతూ, సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడం వల్ల జిల్లా కేంద్రంలో జరిగే సమీక్షా సమావేశాలకు నిర్ణీత సమయానికి చేరుకోలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాకు వెళ్లాలంటే బస్సులు ఉండటమేంటి, పుట్టపర్తికి వెళ్లాలంటే బస్సులు లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పెనుకొండ, గుమ్మయ్యగారిపల్లి కూడలికి ఒక బస్సులో వెళ్లి అక్కడ వేచి ఉండి మరో బస్సుకు వెళ్లాల్సివున్నందున ఇబ్బందిగా ఉందని పేర్కొన్నారు. సామాన్య ప్రజలు తమ అవసరాల కోసం వెళ్లలేకపోతున్న దృష్ట్యా సంబంధిత ఆర్టీసీ డిపో మేనేజర్ వెంటనే హిందూపురం నుండి పుట్టపర్తికి రాకపోకలు సాగించేందుకు ప్రత్యేక బస్సులు నడపాలన్నారు. హంద్రీ-నీవా కాలువల ద్వారా అన్ని చెరువులను నీటితో నింపాలని, నిర్మాణం పూరైన ప్రభుత్వ భవనాల్లో వెంటనే నిర్వహణ ప్రారంభించాలని, చెరువు కట్టలపై పెరిగిన కంపచెట్లను తొలగించాలని, గ్రామాల్లో ఆగిపోయిన అభివృద్ధి పనులు, ప్రస్తుతం జరుగుతున్న పనులను సకాలంలో పూర్తి చేయాలని సభ్యులు పేర్కొన్నారు. వైస్ ఎంపీపీ రఘునాథరెడ్డి, ఎంఈవో గంగప్ప, గృహనిర్మాణ, వైద్య, నీటిపారుదల, వ్యవసాయ, ఉద్యాన, తదితర శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

బుధవారం 21, జనవరి 2026

### ఎస్సీ మోర్చా బిజెపి ఏలూరు జిల్లా కార్యదర్శిగా

## ములకలపల్లి నరసింహారావు నియామకం.

ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు



బిజెపి ఎస్సీ సెల్ ఏలూరు జిల్లా కార్యదర్శిగా వేలేరుపాడు మండలం రుద్రంకోట గ్రామానికి చెందిన ములకలపల్లి నరసింహారావు నియమించబడ్డారు. నరసింహారావు వేలేరుపాడు మండలం అధ్యక్షులుగా గతంలో పనిచేశారు. అధ్యక్షునిగా పలు కార్యక్రమాలను నిర్వహించిన నరసింహ రావు సేవలను గుర్తించిన జిల్లా అధిష్టానం ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేయటం జరిగిందని, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్ ఒక ప్రకటనలో తెలి పారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి జిల్లా కార్యదర్శిగా నియమించటం హర్షణీయమని, ఈ పదవితో తాను ఎస్సీ సామాజిక వర్గంతో కలిసి మెలిసి పనిచేస్తూ బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయగలనన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

### పశువుల భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

-జనసేన మండల అధ్యక్షులు గణేశుల అదినారాయణ



ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు

ప్రభుత్వం కల్పించిన పశువుల భీమా పథకాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని,పశువుల పట్ల, వాటికి వచ్చే రోగాలపై నివారణ చర్యలు తీసుకోవాలని, జనసేన పార్టీ మండల అధ్యక్షులు గణేషుల ఆదినారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని జగన్నాధపురం గ్రామంలో పశువుల భీమా పథకం పై పశుసంవర్ధక శాఖ అధికారులు నిర్వహించిన కార్యక్రమంలో ఆదినారాయణ మాట్లాడుతూ, పశువులు చనిపోతే రైతులకు కలిగే ఆర్థిక నష్టాన్ని భర్తీ చేయడానికి పశు బీమా పథకం వర్తిస్తుందని, దీని ద్వారా రైతులకు 85 శాతం ప్రీమియం, రైతు వాటా 15 శాతం రాయితీ వర్తిస్తుందని అన్నారు. పశువుల కొరకు ప్రభుత్వం వారు జనవరి నెల 19వ తేదీ నుండి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత పశు వైద్యశాల శిబిరాలలో నమోదు చేసుకోవాలని తెలిపారు. భీమా చేసిన తర్వాత పశువులు మరణిస్తే ప్రభుత్వం నేరుగా రైతు ఖాతాలలో నష్టపరిహారం జమ చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా రైతులు పశువులకు ఇన్సూరెన్స్ ఎలా చేసుకోవాలో తెలిపారు. అనంతరం పశుసంవర్ధక శాఖ వారు పశువుల అవగాహన కొరకు రూపొందించినటువంటి బ్రోచర్స్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కరుటూరి రాధాకృష్ణ , రైతులు పశుసంవర్ధక శాఖ అధికారి అశోకు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఏపీటీడబ్ల్యూఆర్ స్కూలుకి 75 వేల రూపాయల టీవీ వితరణ



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు ఏపీ టి డబ్ల్యు ఆర్ స్కూల్ కి ఐడిబిఐ బ్యాంక్ వారి సౌజన్యంతో 75వేల రూపాయల విలువగల టీవీ ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము,టిడిపి అధ్యక్షుడు సుంకవల్లి సాయి, సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు,కూటమి నాయకులు చిర్రి శ్రీనివాస్, కుంజా రమేష్,నాలి శ్రీను,పద్దం వెంకట కృష్ణ,గూడపాటి అరుణ్,కోలా మధు,బండారు అనిల్,కొప్పుల శ్రీకాంత్,దావీదు,సాంబ,దుర్గారావు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభంజనంగా జనవాణి

- ప్రతి సమస్యకు నాణ్యమైన పరిష్కారం
- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి



ప్రతి సమస్యకు నాణ్యమైన పరిష్కారం తప్పకుండా చేకూరుస్తామని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు స్పష్టం చేశారు. మంగళవారం జీలుగుమిల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు గ్రౌండ్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జనవాణి' కార్యక్రమం ప్రజా ప్రభంజనంగా మారింది. మండల వ్యాప్తంగా వివిధ సమస్యలతో బాధపడుతున్న ప్రజలు భారీ సంఖ్యలో హాజరై తమ సమస్యలను వినతుల రూపంలో ఎమ్మెల్యేకి వివరించారు. భూసమస్యలు, పింఛన్లు, రేషన్, ఉపాధి హామీ, విద్యుత్, తాగునీరు, రహదారులు, గృహనిర్మాణం తదితర అనేక సమస్యలపై ప్రజలు వినతులు సమర్పించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శ్రద్ధగా విని, సంబంధిత శాఖల అధికారులను అక్కడికక్కడే ఆదేశిస్తూ ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని స్పష్టమైన సూచనలు చేశారు. ప్రజలకు అన్యాయం జరగకుండా అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రధాన లక్ష్యం. ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను చెప్పుకునే వేదికగా జనవాణి ఉపయోగపడుతోంది. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు నేను, అధికారులు కలిసి పని చేస్తాం. ప్రతి అర్జీపై నాణ్యమైన పరిష్కారం అందిస్తాం" అని అన్నారు. ఈ జనవాణి కార్యక్రమంలో ఎంఆర్వో, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, టీడీపీ మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయి, సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, కూటమి నాయకులు చిర్రి శ్రీనివాస్, కుంజా రమేష్, నాలి శ్రీను, పద్దం వెంకటకృష్ణ, గూడపాటి అరుణ్, కోలా మధు, బండారు అనిల్, కొప్పుల శ్రీకాంత్, దావీదు, సాంబ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్నలో కాండం పురుగుపై అప్రమత్తత




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం వట్టిగుడిపాడు, ఈదుల గూడెం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించగా, ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి జె. భవాని మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో కాండం తొలుచు పురుగుతో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ పురుగు పంట 30 రోజుల తరువాత నుంచి కోత దశ వరకు ఆశించి ఆకులపై గుండ్రని రంధ్రాలు ఏర్పడటం, మొవ్వ చనిపోయి తెల్ల కంకి కనిపించడం వంటి లక్షణాలు చూపుతుందని తెలిపారు. నివారణకు పొలంలో కలుపు, చెత్త లేకుండా శుభ్రంగా ఉంచి, పురుగు ఆశించిన మొక్కలను పీకి నాశనం చేయాలని, అవసరమైతే మోనోక్రోటోఫాస్ 36 ఎస్ఎల్ లేదా క్లోరాంట్రినిలిప్రోల్‌ను సూచించిన మోతాదులో పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ధర్మ త్యాగానికి ప్రతీక వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి





ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చలవాది వెంకటరత్నం, మండల ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చలవాది శైలజ ఆధ్వర్యంలో స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య కులదేవత వాసవి మాత అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో హాజరై సామూహిక కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణం, వాసవి మాత అష్టోత్తర శతనామావళిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఋత్వికులు వాసవి మాత చరిత్రను వివరిస్తూ, ధర్మ పరిరక్షణ కోసం త్యాగమే మార్గమని చాటిన మహనీయురాలిగా వాసవి మాతను కొనియాడారు. సత్యం, నీతి, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం కోసం ఆమె చేసిన ఆత్మార్పణ సంఘటన ఆర్యవైశ్యుల చరిత్రలో చిరస్మరణీయమని తెలిపారు. మహిళా శక్తికి ప్రతీకగా వాసవి మాత నిలిచిందని, ఆమె బోధనలు తరతరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజంలో ధర్మం నిలవాలంటే వ్యక్తిగత త్యాగం అవసరమని ఆమె జీవితం బోధిస్తుందని ఋత్వికులు వివరించారు. అనంతరం ఋత్వికులచే తీర్థ ప్రసాద వినియోగం జరిగింది.

## 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా జీలుగుమిల్లిలో అవగాహన ర్యాలీ

### వాహన చోదకులకు భద్రతపై ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూచనలు

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి




37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని, ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంలో మంగళవారం ఆర్టీవో అధికారుల ఆధ్వర్యంలో వాహన చోదకులకు అవగాహన ర్యాలీని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన చోదకులు, యువత, ప్రజలతో కలిసి రహదారి భద్రతపై నినాదాలు చేస్తూ ర్యాలీ ముందుకు సాగింది. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదు, మద్యం సేవించి వాహనం నడపరాదు, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలంటూ ఎమ్మెల్యే ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ రహదారి ప్రమాదాలు అనేక కుటుంబాలను విషాదంలోకి నెట్టేస్తున్నాయని, చిన్న నిర్లక్ష్యమే ప్రాణ నష్టానికి దారితీస్తుందని అన్నారు. ప్రతి వాహన చోదకుడు తన భద్రతతో పాటు ఎదుటి వ్యక్తి భద్రతను కూడా దృష్టిలో పెట్టుకుని ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. ముఖ్యంగా యువత హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలని, ఇది చట్టం మాత్రమే కాకుండా ప్రాణాలను కాపాడే భద్రతా కవచమని పేర్కొన్నారు. రహదారి భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో అధికారుల, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, టీడీపీ మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయి, సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు,కూటమి నాయకులు చిర్రి శ్రీనివాస్, కుంజా రమేష్, నాలి శ్రీను, పద్దం వెంకట కృష్ణ, గూడపాటి అరుణ్, కోలా మధు, బండారు అనిల్, కొప్పుల శ్రీకాంత్, దావీదు, సాంబ, దుర్గారావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యూరియా వాడకం వ్యవసాయ శాస్త్రవేత్తలతో అవగాహన సదస్సు

ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట



యూరియా వాడకం పైన రైతులకు అవగాహన సదస్సును కె ఎస్ రామవరం గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారి డి ముత్యాలరావు ఆధ్వర్యంలో నిర్వహింప చేశారు. ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, గుంటూరు వారి ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఏరువాక కేంద్రం, అధ్వర్యంలో ఏలూరు జిల్లా శాస్త్రవేత్తలు డాక్టర్ కె. ఫణి కుమా ర్ మరియు డాక్టర్ ఎన్. నాగేంద్ర బాబు వ్యవసాయ శాఖ వారి సమన్వయంతో కామవరపుకోట మండలంలోని కె. యస్. రామవరం గ్రామంలో షెడ్యూల్డ్ కులాల ఉపప్రణాళిక కింద నువ్వు పంట సాగు పై రైతు శిక్షణా కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి డాక్టర్ కె. ఫణి కుమార్ అధ్యక్షత వహించారు. సార్వా వరి తరువాత రైతులు నూనె గింజల పంట నువ్వులు సాగు చేస్తే నాణ్యమైన పోషక విలువలున్న నూనెను ఉత్పత్తి చేసుకోవడమే కాకుండా, విలువ ఆధారిత ఉత్పత్తులు మార్కెటింగ్ చేసుకుని ఆర్థికంగా పరిపుష్టి సాధించవచ్చని అలాగే లాభదాయంగా ఉంటుందని డాక్టర్ కె. ఫణి కుమార్ రైతులకు సూచించారు. పెట్టుబడి వ్యయం తక్కువని, చీడపీడల తాకిడి తక్కువగా ఉండి, పోషక విలువలున్న నూనె గింజ పంటను ఉత్పత్తి చేసుకోవచ్చున్నారు. ఎకరా వరికి కావలసిన నీటితో ఐదు ఎకరాల నువ్వు పంట సాగు చేయవచ్చని తెలిపారు, తక్కువ తడులు, ఎరువులతో ఆరోగ్యమైన పంటను తీసుకోవచ్చన్నారు. తొలిదశలో కలుపు నివారణ, సమతుల్యమైన ఎరువులను వాడుతూ కేవలం 2, 3 తడులతో పంటను పండించుకోవచ్చన్నారు. నువ్వు పంట సాగులో ఒక రూపాయి కర్చుతో 3 రూపాయల లాభాన్ని సాధించవచ్చని చెప్పారు. కామవరపుకోట మండల వ్యవసాయ అధికారి డి. ముత్యాలరావు మాట్లాడుతూ నవ్వు పంట సాగుపై రైతులు అవగాహన కల్పించికుని సాగులో ఖర్చు తగ్గించుకుని మంచి అదనపు ఆదాయాన్ని పెంపొందించుకోవాలని రైతులను కోరారు. తదుపరి పొలం బడి కార్యక్రమంలో భాగంగా యూరియా ఎరువు వాడకంపై అవగాహన కల్పించారు అలాగే ప్రభుత్వం అందించే పథకాల మీద అవగాహన తెచ్చుకుని సద్వినియోగం చేసుకోవాలని రైతాంగాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్, మనోహర్, రైతు సేవా కేంద్రం వి ఏ ఏ వెన్నల, నాగలక్ష్మి, వి హెచ్ ఏ రమేష్, ముసలయ్య, గ్రామ సచివాలయ సిబ్బంది, షెడ్యూల్ కులాల నాయకుడు బుడ్డి ప్రసాద్ అభ్యుదయ రైతు సోదర సోదరీ మణులు పాల్గొన్నారు.

## శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహ స్వామి రథసప్తమి తిరునాళ్లకు ఘన ఏర్పాట్లు

- మంత్రి కొలుసు పార్థసారథి ప్రత్యేక చొరవ
- మహా అన్నదానానికి 20 వేల మంది భక్తుల అంచనా
- ఆలయ అభివృద్ధికి శాశ్వత నిర్మాణాలపై హామీ





ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామంలో శోభన గిరిపై స్వయంభువుగా వెలసిన శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహ స్వామి వారి మాఘ మాస రథసప్తమి తిరునాళ్లను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి శ్రీ కొలుసు పార్థ సారథి నడుం బిగించారు. ఈ తిరునాళ్ల సందర్భంగా నిర్వహించే మహా అన్నదాన మహోత్సవంలో సుమారు 20 వేల మంది భక్తులు పాల్గొనే అవకాశం ఉందని ఆయన తెలిపారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ఈ ఆలయాన్ని మంత్రి పార్థసారథి గారి సారథ్యంలో అభివృద్ధి దిశగా నడిపిస్తూ కొండపైకి ఘాట్ రోడ్ నిర్మాణాన్ని చేపట్టి ఇప్పటివరకు రూ. 3.50 కోట్ల వ్యయంతో శివాలయం వరకు మరియు మూడు గుండ్ల వరకు ఘాట్ రోడ్ అభివృద్ధి చేయించామని, దీని ద్వారా వృద్ధులు, దివ్యాంగులు కూడా సులభంగా కొండపైకి వెళ్లే విధంగా మార్గం సుగమమైందని చెప్పారు. ఈ నెల 19వ తేదీ నుంచి ప్రారంభమైన రథసప్తమి ఉత్సవాలు ఈ నెల 28వ తేదీ వరకు కొనసాగుతాయని, 2001 సంవత్సరం నుంచి భక్తుల సహకారంతో నిరాటంకంగా కొనసాగుతున్న అన్నదాన కమిటీ ఇప్పటివరకు రూ. 28 లక్షల 50 వేల నిధిని సమీకరించిందని తెలిపారు. మంత్రి పార్థసారథి సలహా మేరకు ఈ నిధిని భక్తుల సౌకర్యార్థం శాశ్వత నిర్మాణాల కోసం వినియోగించి ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొంటూ, అవసరమైతే ఈ మొత్తానికి తోడు ప్రభుత్వం నుండి అదనపు గ్రాంట్ విడుదల చేయిస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా మంత్రి కొలుసు పార్థసారథి స్వయంగా అన్నదాన కార్యక్రమానికి లక్ష 16 వేల రూపాయలు విరాళంగా అందించారు. అన్నదాన కమిటీ అన్ని పార్టీలను కలుపుకొని ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. పార్టీలకు అతీతంగా జరగాలని సారధి ఆకాంక్షించారు. అన్నదానానికి కమిటీ ఏర్పాటు చేసి వచ్చిన ప్రతి రూపాయికి పూర్తిగా రసీదులు ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా దర్శనానికి వచ్చే భక్తులకు త్రాగునీరు, మెడికల్ క్యాంపు, శానిటేషన్, ట్రాఫిక్ నిబంధనలు అన్నీ దగ్గరుండి ఇటు సభ్యులను, అటు ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేసి రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు భక్తులకు కావలసిన అన్ని సదుపాయాలు సౌకర్యాలు ఆటంకం కాకుండా చూడాలని ఆదేశించిన మంత్రి పోలీసు రెవెన్యూ వైద్య ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ దేవాదాయ శాఖ వారు నిరంతర పర్యవేక్షణతో సమన్వయంతో పనిచేసి వేడుకలు దిగ్విజయంగా నిర్వహించాలని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా దొంగతనాలు అరికట్టడానికి ప్రణాళిక బద్ధంగా అంకితభావం పనిచేయాలని రక్షక సిబ్బందిని ఆదేశించారు

### ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం



ప్రజాభూమి ప్రతినిధి-ఏటపాక

బూరుగువాయితండా గ్రామంలో బానోత్ లీల అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేసుకోవడం జరిగింది. ఆర్థిక వైద్య సహాయం కొరకు సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో భాగంగా వారి కుటుంబానికి 25,000 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బొల్లా పుల్లయ్య , గ్రామ కమిటీ అధ్యక్షులు ఉండేటి రమేష్, కణితి మధు, ఉండేటి వెంకన్న, బోడా సీత , తేజావత్ బిక్షం, బానోత్ మురళి, చంటి ,బోడ లింగయ్య, బాదావత్ స్వామి, గుగులోత్ శీను తదితరులు పాల్గొన్నారు.

### హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన లక్ష్మీ నరసింహ స్వామి



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి ప్రసిద్ధ శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో మాఘమాస రథసప్తమి శాంతి కళ్యాణ మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు మంగళవారం స్వామివారు హనుమంత వాహనంపై విరాజిల్లి భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. వేకువఝామున స్వామివారికి సుప్రభాత సేవ, నవ కలశ పంచామృతాభిషేకం, విశేష అలంకరణ, అష్టోత్తర శతనామావళి వంటి పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఉదయం 10 గంటలకు శ్రీ లక్ష్మీనరసింహ జ్యుయలరీ మార్ట్ (యండూరు నారసింహ) వారి సహకారంతో శాంతి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారు హనుమంత వాహనంపై ఆగిరిపల్లి పురవీధుల గుండా విహరించి భక్తులను కటాక్షించారు. అనంతరం గౌడ సంఘం వారి సహకారంతో శాంతి కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమాలు ఆలయ కార్య నిర్వహణాధికారి సిహెచ్ సాయి పర్యవేక్షణలో వేదాంతం శేషబాబు, గుడిపూడి అనంతకృష్ణ, లీలా మనోహర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే వాకింగ్, రన్నింగ్ వంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

- కోనసీమ రన్ పోస్టర్ ఆవిష్కరించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.
- ఫిబ్రవరి 8వ తేదీన రావులపాలెం పోతంశెట్టి రామిరెడ్డి పార్క్ నుంచి 3కె రన్, 5కె రన్, 10కె రన్.
- విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

రావులపాలెం – అందరూ ఆరోగ్యంగా ఉండాలి అంటే వాకింగ్, రన్నింగ్ వంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఫిబ్రవరి 8వ తేదీన చిన్నం తేజారెడ్డి, డా.మణిహంస దంపతుల ఆధ్వర్యంలో రావులపాలెంలో జరగనున్న 3కె, 5కె, 10కె రన్ పోస్టర్ ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణతో కలిసి మంగళవారం రావులపాలెంలో ఆవిష్కరించారు. అనంతరం రిజిస్ట్రేషన్ ప్రారంభించారు. 18 సంవత్సరాల లోపు వారు ఒక బ్యాచ్ కింద, 18 సంవత్సరాల కన్నా ఎక్కువ వయస్సు ఉన్నవారు మరో బ్యాచ్ కింద రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. గత నెలలో తణుకులో ఇటువంటి కార్యక్రమం జరిగిందని, ఇప్పుడు రావులపాలెంలో కోనసీమ రన్ పేరుతో ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయ మన్నారు. తేజా రెడ్డి, డా.మణిహంస దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. సేంద్రీయ వ్యవసాయం చేస్తూ, ఆ ఉత్పత్తులతో సొంతంగా వండించి తేజారెడ్డి దంపతులు ప్రతిరోజూ 200 మందికి ఉచితంగా భోజనం పెడుతున్నారని అభినందించారు. అనంతరం ఉచిత భోజనం వడ్డన కార్యక్రమంలో స్వయంగా పాల్గొన్నారు. రన్ గ్రీన్ – బ్రీత్ క్లీన్ నినాదంతో జరగనున్న ఈ కోనసీమ రన్ లో అందరూ రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ రన్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.25 లక్షలతో రావులపాలెంలో
## లూప్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ఎన్‌హెచ్ 216ఏ జంక్షన్ వద్ద కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజా భూమి ప్రతినిధి–రావులపాలెం

రావులపాలెం పట్టణంలో వాహనదారులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం దిశగా మరో కీలక అడుగు పడింది. కళా వెంకట్రావు సెంటర్ వద్ద జాతీయ రహదారి 216ఏ కు అమలాపురం, బొబ్బర్లంక రహదారులను అనుసంధానం చేసే లూప్ రోడ్డు నిర్మాణ పనులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట జనసేన ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్ తో కలిసి ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి అధికారికంగా పనులకు శ్రీకారం చుట్టారు. రూ.25 లక్షల వ్యయంతో ఈ లూప్ రోడ్డు నిర్మాణాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, లూప్ రోడ్డు నిర్మాణం పూర్తయితే కళా వెంకట్రావు సెంటర్ వద్ద తరచుగా ఏర్పడుతున్న ట్రాఫిక్ జాములు తగ్గి, వాహనదారులకు గణనీయమైన సౌకర్యం కలుగుతుందని చెప్పారు. అనంతరం సెంటర్ పరిసరాల్లోని రహదారుల పరిస్థితులను నిశితంగా పరిశీలించి, ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశావర్కర్లకు ఎన్నారై నాగేంద్ర 15 వేలు ఆర్థిక సహాయం.



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

చాలీచాలని జీతాలతో జీవనోపాధి కొనసాగుతున్న ఆశా వర్కర్లకు మానవత్వంతో తన వంతు సహాయంగా ఎన్నారై దేగల నాగేంద్ర 15 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు .ఈసహాయాన్ని నగదు రూపంలో కాకినాడ జిల్లా సంఘం అధ్యక్షురాలు లంక దుర్గాదేవి,సహసర ఆశావర్కర్లు సమక్షంలో గొల్లపాలెం గ్రామంలో గల తిరుమల పంక్షన్ హాలులో తన చాంబర్లో అందజేశారు. జనసేన పార్టీ యువనేతగా , ప్రజాసేవలో తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న బందనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణి సత్యనారాయణ కుమారుడు ఎన్నారై డాక్టర్ దేగల నాగేంద్రను కలిసి చాలీసాలను జీతాలతో నెట్టుకొస్తున్న తాము ప్రభుత్వ రికార్డులను తయారు చేసేందుకు కావలసిన సామాగ్రిని సైతం తామే కొనుక్కోవలసిన పరిస్థితి నెలకొందని వీరు తమ సమస్యలను నాగేంద్ర దృష్టికి తెచ్చారు.దీంతో స్పందించిన నాగేంద్ర వీరికి తనవంతుగా 15 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. నాగేంద్ర మానవత్వంతో చేసిన ఈసహాయానికి పలువురు అభినందనలు తెలియజేశారు.

## బాధిత కుటుంబాలను ఆపన్నహస్తంతో ఆదుకున్నవసుధ వసుధ ఫౌండేషన్

### ఏటపాక సిఐ కన్నపరాజు, ఎస్ఐ అప్పలరాజు చేతుల మీదగా పంపిణి



ప్రజాభూమి ప్రతినిధి–ఏటపాక

సామాజిక సేవలో నిరంతరం ముందుండే వసుధ ఫౌండేషన్ (హైదరాబాద్) మరోసారి తన ఉదారతను చాటుకుంది. ప్రమాదాలు, ప్రాణాంతక వ్యాధులతో ఆర్థికంగా కుంగిపోయిన రెండు కుటుంబాలకు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకుంది.లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని బూరుగువాయి తండాకు చెందిన బాధవత్ నరేష్ ఇటీవల జరిగిన ఘోర వాహన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. కాలు , చేయి స్పర్శ కోల్పోయి మంచానికే పరిమితం కావడంతో ఆ కుటుంబం గడవడమే భారంగా మారింది. ఈ విషయాన్ని శ్రీనివాస్ రాజు ఫౌండేషన్ దృష్టికి తీసుకెళ్లగా, తక్షణమే స్పందించిన వసుధ ఫౌండేషన్ యాజమాన్యం రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. అదేవిధంగా,లక్ష్మీపురం గ్రామానికి చెందిన వల్లాల వెంకన్న గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులకు డబ్బుల్లేక ఇబ్బంది పడుతున్న వెంకన్న పరిస్థితిని గమనించిన ఫౌండేషన్, ఆయనకు కూడా రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. ఈ ఆర్థిక సహాయాన్ని ఎటపాక సీఐ యం. కన్నపరాజు,ఎస్ఐ జీ.అప్పలరాజు చేతుల మీదుగా బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న వారిని గుర్తించి ఆదుకోవడం అభినందనీయమని,వసుధ ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఎందరికో స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

## బహుళ వికలాంగత్వం ఆప్షన్‌ను సదరం వెబ్‌లో వెంటనే ఏర్పాటు చేయాలి

### ఆత్రేయపురంలో కేర్ గివర్స్ శిక్షణ కార్యక్రమం.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

ఆత్రేయపురం – సదరం వెబ్‌సైట్‌లో బహుళ వికలాంగత్వం (మల్టిపుల్ డిసబిలిటీ) ఆప్షన్‌ను వెంటనే ఏర్పాటు చేసి, కొత్త దివ్యాంగ పెన్షన్లను ఆలస్యం లేకుండా మంజూరు చేయాలని పారసంస్థ సిబిఆర్ కోఆర్డినేటర్ బడుగు మహిమారావు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆత్రేయపురం మండలం లొల్ల గ్రామంలోని భవిత సెంటర్‌లో పారసంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగ చిన్నారుల తల్లిదండ్రులకు కేర్ గివర్స్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిమారావు మాట్లాడుతూ, సదరం వెబ్‌లో బహుళ వికలాంగత్వం విభాగం లేకపోవడం వల్ల అనేక మంది దివ్యాంగులు నెలకు రూ.15,000 సహాయం పొందే అవకాశాన్ని కోల్పోతున్నారని తెలిపారు. అలాగే గత రెండు సంవత్సరాలుగా మంజూరు కాని దివ్యాంగ పెన్షన్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులు ఇంటి వద్ద పిల్లల సంరక్షణ, అభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పారసంస్థ తరపున ఫిజియోథెరపీకి అవసరమైన కిట్లను అందజేశారు. ఫిజియోథెరపిస్ట్ డా. నల్లి సంగీత కిట్ వినియోగ విధానాన్ని వివరించారు. కార్యక్రమం చివరలో పారసంస్థ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ సింహారాయిలు మాట్లాడుతూ, దివ్యాంగుల తల్లిదండ్రులకు సంస్థ ఎప్పుడూ తోడుగా ఉంటుందని తెలిపారు. కె. మేరీ బ్లెస్సీ తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవిత టీచర్లు అరుణ, జానకి, పారసంస్థ ఆత్రేయపురం బ్లాక్ కోఆర్డినేటర్ మాగపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు

–పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

కొత్తపేట – స్త్రీల ఆత్మ గౌరవానికి, వాసవీ అమ్మవారు ప్రతీకగా నిలిచారని, వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు కొత్తపేట నియోజకవర్గ ప్రజలందరి మీద ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా మంగళవారం కొత్తపేటలో ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు అందజేశారు. ఆర్యవైశ్యులకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు.

## 23న మలకపల్లిలో మెగా వైద్య శిబిరం



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

ఎన్టీఆర్ ట్రస్ట్ మరియు (ఎం.వి.డి ట్రస్ట్) మలకపల్లి విలేజీ అభివృద్ధి ట్రస్ట్ సంయుక్తన్గా రాష్ట్ర విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ జన్మ దినం సంధర్భంగా తాళ్లపూడి మండలం మలకపల్లి లో ఈ నెల 23 న నిర్వహించనున్నట్లు మలకపల్లి సొసైటీ అధ్యక్షులు, కొవ్వూరు నియోజక వర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఉదయం కొవ్వురు మరియు మండలం లోని పలుగ్రామల టీడీపీ నాయకులు, కొవ్వూరు, తాళ్లపూడి లైన్స్ క్లబ్ సభ్యులు, అధ్యక్షులు అద్వర్యం లో మెడికల్ క్యాంప్ నిర్వహణ పై కార్యాచరణ వెల్లడించారు. మండలం లోని అన్ని గ్రామల ప్రజలు విని– యోగించుకునే విధంగా ఫ్రీ బస్ లు కుదాబీఏర్పాటు చేస్తున్నట్లు జొన్నలగడ్డ చౌదరి తెలిపారు. జి.ఎస్.ఎల్ కో–ఆర్డినేటర్ దాసరి వెంకట్రావు, ప్రసన్న నర్సింగ్ హోమ్ డా.భానుప్రకాస్ మాట్లాడుతూ బ్రెస్ట్ కేన్సర్, గర్భ సంచి కాన్సర్ స్క్రీనింగ్ వంటి విలువైన పరీక్షలు వుచితంగా చేస్తారని, ఈ క్యాంప్ ను వినియోగించుకోవాలని కోరారు. కొవ్వూరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుమాక జయరాజు, తాళ్లపూడి లైన్స్ క్లబ్ అధ్యక్షులు నామన పరమేశ్వర రావు, లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ యణమదుల సుబ్రహ్మణ్యం, మార్ని రామ్మూర్తి, టీడీపీ నాయకులు కోటారు వెంకట్రావు, మద్దిపాటి ప్రకాశం, ఉప సర్పంచ్ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి నిత్య శ్రామికుడిగా బండారు సేవలు

### ఎమ్మెల్యే సత్యానందరావును అభినందించిన పాలూరి సత్యానందం.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

నిత్య శ్రామికుడిగా, ప్రజాసేవే పరమావధిగా శాశ్వత పరిష్కారాల లక్ష్యంగా పనిచేస్తున్న కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావును బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యానందం అభినందించారు. రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా సంక్రాంతి సంబరాలు నిర్వహించడమే కాకుండా, అనతి కాలంలో నియోజకవర్గంలో రూ.150 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టడం ఆయన పనితీరుకు నిదర్శనమని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినప్పటికీ పరిపాలన ప్రజారంజకంగా సాగుతోందని, కొత్తపేట నియోజకవర్గంలో అభివృద్ధి పరిగెడుతోందని పాలూరి తెలిపారు. వాడపల్లి దేవాలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు పలు దేవాలయాలకు నిధులు సమకూర్చారని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 770 మందికి రూ.5 కోట్ల 50 లక్షల చెక్కులు అందించగలిగారని ప్రశంసించారు. వాడపల్లి దేవాలయానికి వెళ్లే ఏటిగట్టు రోడ్డు నిర్మాణానికి పవన్ కళ్యాణ్‌ను కలిసి రూ.7 కోట్ల నిధులు తెచ్చి పనులు ప్రారంభించారని, కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సదుపాయాలు మెరుగుపరచి ఖాళీగా ఉన్న పోస్టుల్లో డాక్టర్లను నియమించారని చెప్పారు. అలాగే ఆర్డీవో, డీఎస్పీ కార్యాలయాలకు శాశ్వత భవనాలు, లొల్ల లాకుల ఆధునికీకరణకు టూరిజం అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయడంలో ఎమ్మెల్యే కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. శాశ్వత పరిష్కారాలే లక్ష్యంగా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్న బండారు సత్యానందరావు పనితీరుపై నియోజకవర్గ ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారని పాలూరి సత్యానందం అన్నారు.

## బాస్కెట్బాల్ విజేతలకు ప్రైజ్ మనీ అందజేత.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా త్రీ అండ్ త్రీ బాస్కెట్బాల్ సీనియర్ బాస్కెట్బాల్ సెలక్షన్స్, కంబాస్కెట్బాల్ సెలక్షన్స్ ఛాంపియన్షిప్ శ్రీ కృత్తివేంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు.లో గేమ్ లో భాగంగా పురుషులు విభాగంలో రామచంద్రపురం, మహిళల విభాగంలో రామచంద్రపురం జట్టు విజయం సాధించింది. ఇందులో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జట్లు ఎంపిక చేయడం జరిగిందని బాస్కెట్బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి పేర్కొన్నారు.ఎంపికైన ఈ ఉమ్మడి తూర్పుగోదావరి జట్లు రామచంద్రపురం శ్రీ కృత్రి వెంటి పేర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో ఈనెల 22 23 తేదీలలో, జరుగు ఆంధ్రప్రదేశ్ రెండవ, త్రీ అండ్ త్రీ సీనియర్ బాస్కెట్బాల్ ఛాంపియన్షిప్ పురుషులు మరియు మహిళలకు పాల్గొంటారని ఆయన తెలిపారు.ఈ గేమ్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి జట్టును ఎంపికచేసి అనంతరం ఢిల్లీలో జరిగే నేషనల్ గేమ్ లో పాల్గొంటారని పేర్కొన్నారు.ఈసంర్భంగా జరిగిన ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదం శెట్టి శ్రీదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, డాక్టర్ కోట సతీష్, బాస్కెట్బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గన్నమని చక్రవర్తి, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శర వేగంగా అభివృద్ధి పనులు

### రూ.50 లక్షలతో నూతన ముఖద్వారానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ఆత్రేయపురం – కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో దాత తాడి నాగ మోహణరెడ్డి సహకారంతో సుమారు రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన ముఖద్వారానికి కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందరావు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్మించనున్న నూతన డార్మెటరీ గదుల స్థలం, వకుళామాత అన్నదాన భవనం, కోనేరు, రథశాల నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అలాగే భక్తుల రాకపోకలకు మరింత సౌకర్యంగా ఉండేలా చేపడుతున్న ఏటి గట్టు రోడ్డు అభివృద్ధి పనులు, త్వరలో ప్రారంభించనున్న నాలుగు లైన్ల బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు పాల్గొని, అభివృద్ధి పనులను నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కాసా చాముండేశ్వరి, పెండెం కుమారి, సలాది నాగేశ్వరావు, సరేళ్ళ సరిత, ఏపుగంటి విజయ కుమారి, చింతపల్లి సత్యనారాయణ, తమ్మన సాయిప్రసాద్, సిస్ట సూర్య కుటుంబరావు పాల్గొన్నారు. అలాగే ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు.

## శ్రీ కృష్ణుని గుడి నిర్మాణానికి నాగేంద్ర 50వేల రూపాయలు విరాళం

- కాజులూరులో పలువురు అభినందనలు
- కమిటి సభ్యులు కృతజ్ఞతలు.



ప్రజాభూమి ప్రతినిది–కాజులూరు

మండల కేంద్రమైన కాజులూరులో నిర్మాణంలో ఉన్న కృష్ణుని గుడికి బంధనపూడి సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ తనయుడు దేగల నాగేంద్ర (ఎన్నారై) 50 వేల రూపాయలు తనవంతుగా విరాళంగా అందజేశారు.ఈమేరకు మంగళవారం నాగేంద్ర తన అనుచరులతో కలిసి బంధనపూడిలో తన స్వగృహం వద్ద గుడి కమిటీ సభ్యులకు దేగల నాగేంద్ర ఫౌండేషన్ తరపున 50 రూపాయలు నగదు రూపంలో అందజేశారు. నాగేంద్ర ఇటివలే సంక్రాంతి పండుగ పురస్కరించుకుని దుబాయ్ నుంచి తన ఇంటికి రావడంతో కాజులూరులో గతంలో నిర్మించిన కృష్ణుని గుడి రహదారి విస్తరణలో భాగంగా తొలగించడంతో పక్కనే వేరేచోట నూతనంగా ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.దీంతో విషయం తన అనుచరులతో ద్వారా తెలుసుకున్న నాగేంద్ర స్పందించి నిర్మాణంలో ఉన్న కృష్ణుని గుడికి తన ఫౌండేషన్ తరపున 50 వేల రూపాయలు విరాళం ప్రకటించి నగదును ఆలయ కమిటీ సభ్యులు తమ్మిరి నాగేశ్వరరావు, మహేంద్రవాడ కొండలరావు, చింతలూరి జగన్ ,గండికోట లోవరాజు, తమరి గంగ బాబు, మహేంద్రవాడ వీర వెంకట సత్యనారాయణ లో సమక్షంలో అందజేశారు. ఈసందర్బంగా నాగేంద్ర చేసిన ఆర్థిక సహాయం పట్ల పలువురు అభినందించారు. అలాగే నాగేంద్రకు శ్రీ కృష్ణుని గుడి సభ్యులు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉద్యోగుల మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

- ఉద్యోగులకు ఆరోగ్య సంరక్షణ ప్రధానం...
- ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు మందుల, పంపిణీ
- జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ




ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

విధి నిర్వహణలో రెవెన్యూ సర్వే ఉద్యోగులు ఎన్నో ఒత్తిళ్లకు గురవుతున్నారని అలాంటి వారి కోసం ఆరోగ్య సంరక్షణ ప్రధానమని భావించి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ తెలిపారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో రెవెన్యూ సర్వే ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపును జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ శివ్ నారాయణన్ నారాయణ శర్మ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా



వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన వివిధ వైద్య పరీక్షల విభాగాలను ఇంచార్జ్ కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఇంచార్జ్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ మాట్లాడుతూ ఉద్యోగులకు ఆరోగ్య సంరక్షణ చాలా ముఖ్యమని శారీరక , మానసిక శ్రేయస్సుకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని గుర్తించి రెవెన్యూ, సర్వే ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా మూడు రోజులపాటు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ రెవెన్యూ శాఖల సమన్వయ సహకారాలతో ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 19 నుండి 21 వరకు నిష్ణాతులైన డాక్టర్లతో ప్రాథమిక స్థాయిలో వచ్చే వ్యాధులను నిర్ధారణ చేసే విధంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శారీరక మానసిక శ్రేయస్సుకు ఇలాంటి వైద్య శిబిరాలు ఉద్యోగులకు ఉపయోగపడతాయన్నారు. అంతేగాక వైద్య పరీక్షల వలన ఉద్యోగుల పనితీరు మెరుగుపడే అవకాశం ఉంటుందన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు ఉచితంగా మందుల పంపిణీ కూడా చేపట్టినట్లు తెలిపారు. రెవెన్యూ సర్వే ఉద్యోగులు వారికి ఉన్న ఆరోగ్య సమస్యలను ఈ ఉచిత మెగా వైద్య శిబిరం ద్వారా పరిష్కరించ కోవచ్చునని తెలిపారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రత కూడా ప్రధానమైనని అందువలన వారి ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో రక్త పరీక్షలు అన్ని రకాల ఎక్కువ త్రీడి థైరాయిడ్ తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఆర్డీవోలు, తాసిల్దార్, సచివాలయంలో పనిచేసే విఆర్వోలు విలేజ్ సర్వేయర్లు, తాసిల్దార్ కార్యాలయంలో పనిచేసే డిప్యూటీ తాసిల్దారులు, కలెక్టరేట్లో పని చేసే ఆయా సెక్షన్ల ఉద్యోగులు, ఇతర సిబ్బంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆరచవతీతీచ మలోల, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, కళ్యాణ్ దుర్గం ఆర్డీవో వసంత బాబు, డి ఎం హెచ్ వో డా. ఈ.బీ దేవి ప్రభుత్వ ఆసుపత్రి సూపరి టెన్ డెంట్ డా. మల్లేశ్వరి ఎన్టీఆర్ వైద్యసేవ కో ఆర్డినేటర్ డా. గంగాధర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు యోగేశ్వరి తాసిల్దార్ హరికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎం.ఐ. ఛాంప్స్ పోటీ పరీక్ష చరిత్రలో రికార్డు సృష్టించిన రిషి విద్యాలయ.. పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి

ప్రజా భూమి, ధర్మవరం



ఎం ఐ చాంప్స్ పోటీ పరీక్ష చరిత్రలో ధర్మవరం రిషి విద్యాలయ పాఠశాల రికార్డు సృష్టించిందని డీన్ భాస్కర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రిషి విద్యాలయ ఎం.ఐ. ఛాంప్స్ ఇండియా నిర్వహించిన ఇంగ్లీష్, గణితం, సైన్స్ పోటీ పరీక్షల్లో విద్యార్థులు అసాధారణ ప్రతిభను ప్రదర్శించి ఘనవిజయం సాధించారు అని తెలిపారు. ఈ పరీక్షల్లో మా పాఠశాల నుంచి మొత్తం 224 మంది విద్యార్థులు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో విద్యార్థులు లెవల్--2కు అర్హత సాధించడం గర్వకారణం అన్నారు. ఇంగ్లీష్ విభాగంలో ఇంగ్లీష్ పరీక్షకు 71 మంది విద్యార్థులు హాజరుకాగా, 65 మంది విద్యార్థులు లెవల్--2కు ఎంపికయ్యారు అని అన్నారు. వారిలో 12 మంది విద్యార్థులు టాప్ 10 ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. గణితం విభాగంలో గణిత పరీక్షకు 93 మంది విద్యార్థులు పాల్గొనగా, 72 మంది విద్యార్థులు లెవల్--2కు అర్హత సాధించారు అని తెలిపారు. అందులో 30 మంది విద్యార్థులు టాప్ 10 ర్యాంకులు సాధించడం విశేషం అని తెలిపారు.సైన్స్ విభాగంలో సైన్స్ పరీక్షకు 93 మంది విద్యార్థులు హాజరుకాగా, 87 మంది విద్యార్థులు లెవల్--2కు ఎంపికయ్యారు అని తెలిపారు.వారిలో 65 మంది విద్యార్థులు టాప్ 10 ర్యాంకులు సాధించి రికార్డు సృష్టించడం జరిగిందన్నారు. ఎం.ఐ.ఛాంప్సచవతీతీచండియా చరిత్రలో,రెండు రాష్ట్రాల్లో ఒకే ఒక్క పాఠశాలగా ఈ స్థాయిలో అత్యధిక అర్హతలు మరియు టాప్ ర్యాంకులు సాధించిన ఘనత రిషి విద్యాలయానికి దక్కింది అని తెలిపారు.ఈ సందర్భంగా డీన్ భాస్కర్ రెడ్డి, సీఏఓ రవీంద్ర, ప్రిన్సిపల్ కరణ్ స్వరూప సింగ్, వైస్ ప్రిన్సిపల్ కల్యాణి, ఏఓ రంగారెడ్డి విద్యార్థుల ప్రతిభను హృదయపూర్వకంగా అభినందించారు. విద్యార్థుల కష్టపడి చేసిన సాధన, ఉపాధ్యాయుల అంకితభావం మరియు తల్లిదండ్రుల సహకారమే ఈ విజయానికి ప్రధాన కారణమని వారు తెలిపారు. పాఠశాల యాజమాన్యం భవిష్యత్తులో కూడా ఇలాంటి గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించింది అని తెలిపారు.

# ఇంఛార్జి జిల్లా కలెక్టర్ & అహుడ వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మ సేవలు మరువలేనివి

- అహుడ కార్యాలయంలో బదిలీపై వెళుతున్న ఇంఛార్జి జిల్లా కలెక్టర్ -అహుడ వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మకి ఘన సన్మానం..

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



నగరంలోని అహుడ కార్యాలయంలో బదిలీపై వెళుతున్న ఇంఛార్జి జిల్లా కలెక్టర్ & అహుడ వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మకి మంగళవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అహుడ చైర్మన్ టి.సి.వరుణ్, అహుడ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, అహుడ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అహుడ చైర్మన్ టి.సి.వరుణ్ మాట్లాడుతూ ఇంఛార్జి జిల్లా కలెక్టర్ & అహుడ వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మ బదిలీపై వెళ్లడం ఊహించలేదని, ఇంఛార్జి జిల్లా కలెక్టర్ నుంచి చాలా విషయాలు నేర్చుకున్నామని, ఆయన సేవలు మరువలేనివన్నారు. తాను చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఇంఛార్జి జిల్లా కలెక్టర్ తో కలిసిమెలిసి పనిచేయడం



జరిగిందని, ఇది తను జీవితాంతం గుర్తించుకునే విషయమన్నారు. ప్రజలకు సేవ చేయడంలో ఇంఛార్జి జిల్లా కలెక్టర్ & అహుడ వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మ ముందు వరుసలో ఉంటారని, అహుడ అభివృద్ధికి ఆయన ఎంతగానో కృషి చేశారని, రాష్ట్రస్థాయిలో అహుడ ప్రధానంగా ఎదిగిందన్నారు. తీసుకున్నారని, ఆయన భవిష్య



ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ , అహుడ వైస్ చైర్మన్ శివ్ చైర్మన్ గా పనిచేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ.. ఆ సమయంలో అధికారులు, ఇందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంతకుముందు చాలా తక్కువ టీంతో అహుడ సిబ్బంది వచ్చారని, చైర్మన్, సెక్రెటరీ, అందరూ కలసి చాలా చక్కగా సహకారం కష్టపడి పనిచేయడం కొనసాగించాలని సూచించారు. అహుడలో పెండింగ్ పనులు

అహుడకి మంచి ల్యాండ్ బ్యాంక్ వచ్చేలా చర్యలు త్వలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నారాయణ్ శర్మ మాట్లాడుతూ తాను అహుడ వైస్ సిబ్బంది అందరూ మంచిగా సహకారం అందించారని ఉందని, ఐదారు నెలల కిందట కొత్తగా అధికారులు, అందించారన్నారు. అధికారులు, సిబ్బంది అందరూ పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అహుడ సెక్రటరీ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అహుడలో వైస్ చైర్మన్ గా శివ్ నారాయణ్ శర్మ బాధ్యతలు స్వీకరించిన వాటి నుంచి పరిపాలన, రెవెన్యూ పరంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇక్కడ నూతనంగా సిబ్బందిని నియమించారని, బిల్డ్, స్టాఫ్ అయిడర్స్ పరిష్కారం చేశారని, అహుడకి ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు చేశారని, జిల్లాలో రాష్ట్రంలోనే లేనివిధంగా ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందుకు మంచి పేరు వచ్చిందని, ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఇంఛార్జి జిల్లా కలెక్టర్ & అహుడ వైస్ చైర్మన్ శివ్ నారాయణ్ శర్మకి శాలువా కప్పి, జ్ఞాపికలు అందజేసి చైర్మన్, సెక్రెటరీ, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అహుడ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, డీఈ రేవంత్, ఈఓ అరుణ కుమారి, ఏఓ రవిచంద్రన్, కేఎండి.ఇషాక్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ దుష్యంత్, జేపీఓ హరీష్ చౌదరి, సర్వేయర్ శరత్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం: బీజేపీ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శిగా శారదమ్మ సన్మానం

ప్రజా భూమి ధర్మవరం



బీజేపీ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శిగా ధర్మవరానికి చెందిన శారదమ్మను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు జేఎం శేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం ధర్మవరం బిజెపి కార్యాలయంలో బిజెపి నాయకులు కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్టీ బీజేపీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు



భాస్కర్ నాయక్ పాల్గొన్నారు. అనంతరం భాస్కర్ నాయక్, ధర్మవరం బిజెపి అధ్యక్షుడు జింక చంద్రశేఖర్, సాకే ఓబులేసు, బిజెపి మహిళా నాయకురాలు బిరే విజయలక్ష్మి కలిసి బిజెపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా శారదమ్మ ను పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు. భాస్కర్ నాయక్ మాట్లాడుతూ.. నూతనంగా మహిళా మోర్చా జిల్లా కార్యదర్శిగా శారదమ్మ ఎన్నిక కావడం సంతోషకరంగా ఉందన్నారు. ఇలాగే పార్టీలో అంచలంచలగా ఎదిగి మరిన్ని పదవులు చేపట్టాలని కోరారు. జింక చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పట్టణంలోని 25 వ వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులకు ఆ సమస్యలను వివరించి పరిష్కరించే దిశగా శారదమ్మ పనిచేశారన్నారు. బిజెపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి శారదమ్మ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్, జేఎం శేఖర్ కు, మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబుకు శారదమ్మ కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి పార్టీ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా పరోక్షంగా కానీ, చరవాణి ద్వారా, ప్రత్యక్షంగా గాని నాకు శుభాకాంక్షలు తెలిపిన వారే ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు.

## పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

ప్రజాభూమి ఎన్ పి కుంట

నంబులపూలకుంట మండలం స్థానిక పోలీస్ స్టేషన్ ను మంగళవారం జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధుల పట్ల అలసత్వం వహించరాదని నిబద్ధతతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు. రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని, ఫిర్యాదుదారులతో మంచిగా మాట్లాడాలని ఎసచవతీతీచ క్రిష్ణమూర్తికి కు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఎస్పీ వెంట డిఎస్పీ శివనారాయణస్వామి, రూరల్ సిఐ నాగేంద్ర స్థానిక పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## పాడి పశువుల భీమాకు దరఖాస్తు చేసుకోండి. పశు వైద్యాధికారి ఎన్. జ్యోతి

ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండల పరిధిలోని పాడి రైతులు ప్రభుత్వ పశు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని పుట్లూరు పశువైద్యాధికారి జ్యోతి తెలిపారు. పాడి రైతులు 149 రూపాయలు బీమాచెల్లిస్తే పశువు మరణిస్తే15 వేల రూపాయల పరిహారం 298 రూపాయలు బీమాచెల్లిస్తే 30 వేల రూపాయల పరిహారం వస్తుందన్నారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

## సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా రామచంద్రప్ప

-నియామక ఉత్తర్వులు అందచేసిన ఎమ్మెల్యే కార్యదర్శులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం కోర్టులలో ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా పి.వి.రామచంద్రప్ప నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, పావులూరి శ్రీనివాసరావు, బాలాజీలు ప్రభుత్వం జారీ చేసిన నియామక ఉత్తర్వులను రామచంద్రప్పకు అందచేశారు. హిందూపురం కోర్టులలో సివిల్, క్రిమినల్ కేసులు వాదిస్తూ అనుభవం ఉన్న రామచంద్రప్ప హిందూపురం నియోజకవర్గం తెలుగుదేశం లీగల్ సెల్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. తెలుగుదేశం పార్టీలో పనితనాన్ని గుర్తించిన హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ రామచంద్రప్పను సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా నియమించేందుకు సహకరించారు. ఈ సందర్భంగా రామచంద్రప్ప మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే బాలకృష్ణ, వ్యక్తిగత కార్యదర్శులు సురేంద్ర, శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ పరంగా తన దృష్టికి వచ్చిన కేసుల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## గండి కొట్టిన స్థలాన్ని పరిశీలించిన ప్రజాసంఘాల నాయకులు

-రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల తీరుపై విమర్శలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ పరిధిలోని సూగూరు చెరువుకు ఇటీవల గండి కొట్టిన నేపథ్యంలో మంగళవారం ప్రజాసంఘాల నాయకులు ఆ స్థలాన్ని పరిశీలించారు. సూగూరు పెద్ద చెరువు వద్ద కట్ట తెగగొట్టిన స్థలాన్ని ప్రజా సంఘాల నాయకులతో పాటు ఆర్.సి.పి. నాయకులు ఏ.శ్రీనివాసులు, బియస్పీ నాయకులు శ్రీరాములు, జై భారత్



భీమ్ఆర్మీ పార్టీ నాయకులు ఉటుకూరు నాగరాజు, ఎం. ఎస్.ఎఫ్. జిల్లా అధ్యక్షులు రవికుమార్, ఎరుకుల హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు కే.శివశంకరయ్య, కెవిపిఎస్ నాయకుల కిరణ్, భవన నిర్మాణ రంగం నాయకులు కే.నర్సన్న తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు చెరువుల నింపే కార్యక్రమాల్లో భాగంగా సూగూరు పెద్ద చెరువుకు నీళ్లు వదిలారని, ఆ చెరువు నిండిన తర్వాత మరువపై పారాల్సిన నీరు మరువ పక్కన చెరువుకు తెగొట్టి చెరువులో నీరు నిలవకుండా నీళ్లన్నీ వెళ్ళిపోయే విధంగా తెగ్గొట్టడం జరిగిందని ఆరోపించారు. సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. చెరువుల్లో నీరు నిల్వ ఉంటే భూగర్భ జలాలు పెంపొందుతాయని, అయితే అధికారుల నిర్లక్ష్యం కారణంగా నీరు వృథా అవుతోందన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం చెరువుకు గండి కొట్టిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు నాయకులు తెలిపారు.

## కాలభైరవస్వామి ఆలయంలో మాఘమాస పూజలు ప్రారంభం

రెండు రోజులపాటు ఘనంగా అమావాస్య పూజలు

కుష్మాండ దీపోత్సవానికి తరలివచ్చిన జనం

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని లక్ష్మీ చక్రవర్తి థియేటర్ ఎదురుగా ఉన్న శ్రీ స్వయంభు కాలభైరవ స్వామి ఆలయంలో మాఘ మాస పూజలు ప్రారంభమయ్యాయి. పూజారి ధనుంజయ ఆచారి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు అమావాస్య పూజలు పెద్ద ఎత్తున నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి కుష్మాండ దీపోత్సవాన్ని



నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన జనం దీపోత్సవంలో పాల్గొన్నారు. బూడిద గుమ్మడికాయలపై దీపాలు వెలిగించారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తర్వాత రోజు కంకణధారణ కార్యక్రమం జరిగింది. స్వామి ఎదుట ఉంచి పూజించిన కంకణాలను పూజారి భక్తులకు అందజేశారు. మాఘమాసం సూర్య భగవానుడితో పాటు పరమ శివునికి అత్యంత విశేషమైన మాసమని.. నెల రోజులపాటు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని పూజారి ధనుంజయ ఆచారి తెలిపారు...



# 14వ అఖిలభారత ఐద్వా సంఘం మహాసభలు జయప్రదం చేయాలి -ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి షేక్ గౌసియా బేగం



ప్రజాభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్లలోని ఐద్వా సంఘం ( మహిళా సంఘం) మండల కమిటీ ఆధ్వర్యంలో ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి షేక్ గౌసియాబేగం 14వ సంఘం అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా సంఘం కడప జిల్లా కార్యదర్శి షేక్ గౌసియా బేగం మాట్లాడుతూ.. ఐద్వా సంఘం మహిళా సంఘం అఖిలభారత 14వ మహాసభలు మన తెలుగు రాష్ట్రంలోని హైదరాబాదులో సుందరయ్య భవనంలో జరగడం గర్వకారణం అని ఆమె అన్నారు మంగళవారం రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు చాలా బాధాకరమని వారు అన్నారు. భారత ప్రజాతంత్ర మహిళా సంఘం 14వ జాతీయ మహాసభలు 2026 జనవరి 25 నుంచి 20వ తేదీలో తెలంగాణ రాష్ట్రంలోని మొట్టమొదటిసారిగా జరుగుతున్న ఈ మహాసభలకు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వేదిక కానుందా వారన్నారు దేశ నలుమూలల నుంచి వెయ్యి మంది ప్రతినిధులు హాజరవుతున్నారు "శ్రీమతి టీచర్ "మరియందాపలే"కోశాధికారి "ఎస్ పుణ్యవతి" ఉపాధ్యక్షురాలు "సుధా సుందర రామన్ లతో "పాటు అనేక మంది నాయకులు ప్రతినిధులు హాజరవుతున్నారని వారన్నారు. ఈ ఐద్వా సంఘం అఖిలభారత మహాసభలు నాలుగు రోజులపాటు జరిగే మహాసభల్లో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొనే ప్రధానమైన సమస్యలు చర్చించి రూపొందించబోయే భవిష్యత్ కార్యాచరణకు మహిళ ఉద్యమాలకు దిశా నిర్దేశం చేయనని శ్రేయోభిలాషులను పెద్దలను ప్రజలందరూ ముందుకు రావాలని వారు అన్నారు. జాతీయ సంఘమైన ఐద్వా మహిళ సమానహక్కులు ఐద్వా బాల్య నిషేధం ఆస్తి హక్కు చట్టం వరకట్న వేధింపులు నిరోధానికి ఐపిసి 498 ఏ సెక్షన్ కేంద్ర రాష్ట్ర మహిళా కమిషన్ల గృహహింస నిరోధక చట్టం పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు తదితర కోసం మహత్తరమైన పోరాటాలు చేసిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మహిళా సంఘం మండల కమిటీ నాయకులు బీబీ, మేరీ, ఓబులమ్మ, మున్ని, వెంకట లక్ష్మమ్మ, ఫాతిమా, రహమత్, దస్తగిరిమ్మ, వసంత, లచ్చమ్మ మహిళా సంఘం నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వం యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్వర్



ప్రజాభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్ల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఉద్దికట్ట వీధిలో మంగళవారం ఉదయం కూలీ పనులకు వెళ్తున్న ఉపాధి కూలీలతో మాట్లాడి, విబి జీ రామ్ జి చట్టం కాకుండా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్నే అమలు పరచెంతవరకు పోరాటం చేయాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్వర్ వారికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి కూలీలతో మాట్లాడుతూ! ఎం.జీ.ఎన్.ఆర్.ఈ.జి.ఏ. చట్టాన్ని నిర్వీర్యం చేసే దిశగా మోడీ ప్రభుత్వం అడుగులు వేస్తుందని, దానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా వారి అడుగులకు మడుగులు ఒత్తుతుందని ఆయన మండిపడ్డారు. గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద కేంద్రం 90% నిధులు ఈ చట్టానికి కేటాయిస్తే, రాష్ట్ర ప్రభుత్వాలకు కేవలం 10% మాత్రమే నిధులు మాత్రమే కేటాయించి పనులు చేయించే వారిని కాబట్టి ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉపాధి కూలీలకు పని దొరికి, కూలీల సొమ్ము వారి బ్యాంకు ఖాతాలో వాళ్లకు లభించేది అన్నారు. కానీ ఇప్పుడు అలా కాకుండా కొత్తగా ఏర్పాటుచేసిన విబి జీ రామ్ జీ చట్టం అమలు అయితే కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వాలాపై 40 శాతం నిధులు కేటాయించడం వల్ల రాష్ట్రాలు ఈ రుణాన్ని చెల్లించలేక ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తాయి అని అన్నారు. కావున ఉపాధి హామీ కూలీలు ఈ విషయాన్ని గమనించి మహాత్మా గాంధీ జాతి గ్రామీణ ఉపాధి హామీ పథకమే అమలయ్యేలా పోరాటం చేయాలని వాళ్లకు వివరించి, కర పత్రాలనుకూడా పంపిణీ చేశారు.

## భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన నితిన్ నబీన్ కి అభినందనలు తెలిపిన పోరుమామిళ్ల బీజేపీ మండల అధ్యక్షుడు నాగేంద్ర



ప్రజాభూమి పోరుమామిళ్ల :
సాధారణ కార్యకర్త నుండి జాతీయ అధ్యక్షుని వరకు క్రమశిక్షణతో నిబద్ధతతో మీరు సాగించిన ప్రయాణం కోట్లాదిమంది కార్యకర్తలకు స్ఫూర్తిదాయకం. పార్టీ కోసం కష్టించి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు బిజెపిలో మాత్రమే లభిస్తుంది అనడానికి ఇది ప్రత్యక్ష నిదర్శనం. కలియుగ వెంకటేశ్వర స్వామి ఆసిస్సులతో బిజెపి జాతీయ అధ్యక్షులుగా మీ ప్రయాణం దిగ్విజయంగా సాగాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్ఫూర్తివంతమైన మార్గదర్శనంలో మీ హయాంలో భారతీయ జనతా పార్టీ మరింతగా జన బాహుళ్యానికి చేరాలని వికసిత భారత ప్రయాణ లక్ష్య సాధన మరింత బలోపేతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## రమ్య పెసరరకం విత్తనాలతో నాణ్యమైన దిగుబడులు - వ్యవసాయ శాఖ ఏవో రాజు



ప్రజా భూమి తొండూరు :
విత్తనాలతో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి రాజు రైతులకు మంగళవారం సూచించారు. తొండూరు మండలం గోటూరు గ్రామంలో రైతు నిమ్మకాయల వీరారెడ్డి పులివెందుల శ్రీ గురు బాలాజీ రైతు డిపో నుంచి సిద్ధార్థ సీడ్స్ కంపెనీ వారి రమ్య పెసర రకం విత్తనాలను తీసుకొచ్చి పంటను సాగు చేశాడు. ఈ పంటను మంగళవారం ఏవో రాజు రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రకం పెసర పంట 70 నుంచి 80 రోజుల్లో వస్తుందని,కాయ పరిమాణం పెద్దదిగా ఉండి 16 నుంచి 17 గింజలు వస్తాయన్నారు. పంట దిగుబడి 8 నుంచి 12 క్వింటాళ్లు దిగుబడి వస్తుందని చెప్పారు కార్యక్రమంలో రైతులు,వ్యవసాయ సిబ్బంది,సిద్ధార్థ సీడ్స్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధీ పథకంనే అమలు చేయాలి - విబి జి రామ్ జీ చట్టం వద్దు

### కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల నియోజకవర్గం వేముల మండలం వేములలో మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి మాబు,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సాయి కుమార్ రెడ్డి, పులివెందు ల పట్టణ అధ్యక్షులు భోనాల ఖాదర్ వల్లి, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయపాటి రాజా,కిస్సాన్ సెల్ పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షులు బద్రీనాథ్, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు విజయ, ఉపాధ్యక్షులు చంద్రబాబు లతోకలిసి విబి జీ రామ్ జి చట్టం వద్దు ఎంజిఎనచవతీతీచరచవతీతీచజిఎ చట్టం అమలు పరచాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి కోరారు ఈ సందర్భంగా మాట్లా డుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉంటే కేంద్రం 90% నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10% మాత్రమే నిధులు ఇస్తున్నందువల్ల ఇప్పటివరకు ఇబ్బంది జరగకుండా ఉపాధి కూలీలకు పని దొరకడమే కాకుండా కూలీల సొమ్ము ఎవరి బ్యాంకు ఖాతాలో వాళ్లకు వచ్చేవి అన్నారు అది కాకుండా విబి జీ రామ్ జీ చట్టం అమలు అయితే కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చాలి అందువల్ల రాష్ట్రాలు ఈ రుణాన్ని చెల్లించలేక ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తారన్నారు అనంతరం ఉపాధి హామీ కూలీలతో సంతకాలు సేకరించి తీర్మానించారు ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను, సాయి కుమార్,లోకేష్,శ్యామ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆకస్మికంగా దూసుకొచ్చిన జేసీబీ పల్సర్ బైక్‌పై వెళ్తున్న యువకులకు గాయాలు

### -మల్లెల-కొర వానివల్లె మధ్య చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం





ప్రజా భూమి తొండూరు :
రోడ్డు ప్రమాదాలు ఎంత అనూహ్యంగా జరుగుతాయో మరోసారి రుజువైంది. బోడివారిపల్లె గ్రామానికి చెందిన లక్ష్మీ చైతన్య మరియు శివ మనోహర్ అనే ఇద్దరు యువకులు ఈరోజు సాయంత్రం సుమారు 5:10 సమయంలో పల్సర్ బైక్‌పై మల్లెల గ్రామం నుంచి బోడివారిపల్లె గ్రామానికి ప్రయాణిస్తున్నారు. మల్లెల నుంచి కొర వానిపల్లె మధ్యలో ఉన్న రహదారిపైకి, పొలాల వైపు నుంచి అకస్మాత్తుగా ఒక జేసీబీ వాహనం రావడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఆ జేసీబీ పల్సర్ బైక్‌ను ఢీకొనడంతో బైక్‌పై వెళ్తున్న లక్ష్మీ చైతన్యకు మోకాలి వద్ద తీవ్ర రక్తగాయం అయ్యింది. శివ మనోహర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయని సమాచారం.

**108 ద్వారా ఆసుపత్రికి తరలింపు** :ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి తొండూరు 108 అంబులెన్స్ సహాయంతో గాయపడిన ఇద్దరినీ పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి వైద్య చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది.

## అగ్నికి ఆహుతైన అరటి చెట్లు -10 లక్షల నష్టం



ప్రజాభూమి, పులివెందుల
పులివెందుల మండలంలోని మోట్నూతలపల్లి గ్రామంలో ఇరువురి రైతుల అరటి చెట్లు, పైపులు, డ్రిప్పు పరికరాలు అగ్నికి ఆహుతయ్యాయి. మోట్నూతలపల్లె గ్రామానికి సమీపంలో ఉన్న కొండకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో కొండ పక్కన ఉన్న తలుపుల రామచంద్రుడు, భీముడు నాయక్ సంబంధించిన అరటి తోటలో మంటలు చెలరేగి అరటి తోటకు మంటలు వ్యాపించడంతో ఇది గమనించిన గ్రామస్తులు ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారు. స్పందించిన ఫైర్ స్టేషన్ అధికారులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు అయినప్పటికీ దాదాపు 8వేల అరటి చెట్లు, డ్రిప్పు పరికరాలు, పైపులు దగ్ధమై దాదాపు పది లక్షల నష్టం జరిగినట్లు రైతులు తెలిపారు. గొర్రెల కాపరులు గడ్డి కోసం కొండకు నిప్పు పెట్టినట్లు రైతుల తెలిపారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు. ఈ ఘటనపై రైతులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం.

## 50 కోట్ల రూపాయలతో గ్రామీణ ఆలయాలకు ప్రతిపాదన

### నియోజక వర్గంలో 11 కోట్ల తో 22 ఆలయాలు నిర్మాణం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



ప్రజా భూమి బ్యూరో
అన్నమయ్య జిల్లా
నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలోని చిన్న చిన్న ఆలయాలు పూర్తి చేసేందుకు 50 కోట్ల రూపాయలు ప్రతిపాదనలు పంపించామని అలాగే రాయచోటి నియోజకవర్గంలోని ప్రస్తుతం 11 కోట్ల రూపాయలతో 22 ఆలయాలు నిర్మాణం చేపడుతున్నామని రాష్ట్ర రోడ్డు రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక అనంతపురం గంగమ్మ జాతరలో పార్వేటు తిరుణాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రసాదాలు పంచిపెట్టారు. అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రతి ఆలయంలో పనిచేస్తున్న అర్చకునికి ధూపదీప నైవేద్యానికి పదివేల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఎంతో కృషి చేస్తుందని ఆయన అన్నారు. అనంతపురం గంగమ్మ తల్లి కృప వల్ల నియోజకవర్గ ప్రజలు క్షేమంగా ఉన్నారని ఆయన అన్నారు. గంగమ్మ జాతర ఆలయ అభివృద్ధి కోసం నాలుగు కోట్ల రూపాయలతో గర్భగుడి ,మహా మండపం ,12 విశ్రాంతి గదులు, రాజగోపురం, రెండేళ్లలోపు పూర్తి చేస్తామన్నారు. దాతలు 10 శాతం నిధులు అందిస్తే ప్రభుత్వం 10 లక్షలు నుండి 10 కోట్ల వరకు నిధులు అందిస్తుందన్నారు. నియోజకవర్గంలోని వీరభద్ర ఆలయం నల్లగంగమ్మ ఆలయం అమ్మవారి పుట్టినిల్లయిన చాగలగుట్టపల్లి ఆలయాలకు మాస్టర్ ప్లాన్ వేసి అభివృద్ధికి తోడ్పడుతామన్నారు. 2 కోట్ల రూపాయలతో నల్ల గంగమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు.

### జాతరలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

ఫిబ్రవరి 16,17,18 తేదీలలో జరగబోవు అనంతపురం గంగమ్మ జాతరకు అన్ని వసతులు కల్పిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా రెవిన్యూ పోలీసు పంచాయతి రాజ్ అధికారులతో సమావేశపరిచి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు మరుగుదొడ్లు వాహనాల పార్కింగ్ అన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆదిమూలం రామచంద్ర కుటుంబ సభ్యులు మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి, మండల అధ్యక్షుడు మదన్ మోహన్, రాష్ట్ర అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ రెడ్డి యాదవ్, మార్కెట్ చైర్మెన్ షఫీ నాయక్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫినాయక్, మాజీ ఎంపీపీ ఉమా పతి రెడ్డి, రామాపురం మండల అధ్యక్షుడు సురేంద్రా రెడ్డి, ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి, గాజుల ఖాదర్బాషా, మద్దిరేవుల సింగల్ విండో అధ్యక్షుడు దేవేంద్రా రెడ్డి, సుధీర్, దేవేంద్రా రెడ్డి, ఆదిమూలం రెడ్డి శేఖర్, ఆలయ ఈవో శ్రీనివాసులు, తాసిల్దార్ క్రాంతి కుమార్ ఎంపీడీవో రెడ్డయ్య, డిప్యూటీ ఎంపీడీవో వెంకటరమణ, ఎస్సైలు,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చాంద్ భాషా కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్

### 20000 వేలు ఆర్థిక సాయం - పిల్లల చదువు బాధ్యత నాదే



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని నాలుగవ వార్డ్ , పాత గవర్నమెంట్ హాస్పిటల్స్ సమీపంలో నివాసముంటున్న షేక్ చాంద్ బాషా డ్రైవర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి మంగళవారం వారి నివాసానికి వెళ్లి ఆ కుటుంబాని పరామర్శించి, మీకు అన్ని విధాల అండగా ఉంటా మని హామీ ఇచ్చారు. చాంద్ బాషా భార్య షేక్ భానుకు 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి, చాందు కుమారు డు పీర్ మహమ్మద్ ని పదో తరగతి వరకు చదివించే బాధ్యత ఆయన తీసుకున్నారు. ప్రభుత్వం నుంచి ఏమైనా సహా యం అందిస్తామని కూడా వారికి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకు లు ఓబుల్ రెడ్డి, బాలుడు, రాజశేఖర్ ,జగన్, నాగరాజు, ఓబన్న,నాగలక్షమయ్య ,నరసింహుడు, బాబా తదితరులు పాల్గొన్నారు.

## స్మశానానికి దారి ఏర్పాటు చేస్తాం ప్రజలు అధైర్య పడవద్దు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రవీంద్రారెడ్డి



ప్రజాభూమి
పోరుమామిళ్ల :
కాశినాయన మండలం మిద్దెల ఎస్సీ కాలనీలో సుమారు 300 కుటుంబాలు నివసిస్తున్నారు. వారిలో ఎవరైనా మరణిస్తే పంట పొలాల గట్టుమీద, నీటి గుంటల మీద వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని సోమవారం కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేయడంతో పలు వార్త కథనాలు వచ్చాయి. ఈ విషయంపై టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ఆదేశాల మేరకు బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి మండల తాసిల్దార్ వెంకటసుబ్బయ్య తో కలసి స్మశానానికి వెళ్లే దారిని పరిశీలించారు. ఎవరైనా మరణిస్తే ఎన్నోకష్టాలు ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు ఆయనకు విన్నవించుకున్నారు. ఎవరు అధైర్య పడవద్దని సంబంధిత అధికారులతో చర్చించి మీ సమస్యను పరిష్కార దిశగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. స్మశానానికి వెళ్లే దారి గురించి విచారణ చేపట్టి వేగంగా తమకు నివేదిక అందిస్తే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తామని అధికారులకు తెలిపారు. వెంటనే స్పందించి స్మశాన సమస్యను తెలుసుకునేందుకు స్వయంగా ప్రజల వద్దకు వచ్చిన రవీంద్రారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతోపాటు ఆరచవతీచ అమర్నాథ్ రెడ్డి, వీఆర్వో, సర్వేయర్, టీడీపీ నాయకులు పోలిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## నేడు మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా "సఖి సురక్ష కార్యక్రమం




ప్రజాభూమి,పులివెందుల
నేడు మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా సఖి సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా, ప్రధాన కార్యాలయం వారు రాష్ట్ర వ్యాప్తంగా మెప్మా లో ఉన్న ప్రతి సంఘ సభ్యురాలికి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ ఆరోగ్యం పై అవగాహన కల్పించాలి అనే దృఢ సంకల్పం తో నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ సహకారంతో, ఈ వైద్య ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యం తో "సఖి సురక్ష" కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా నేడు పట్టణంలోని నగరి గుట్ట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్,భాకరాపురం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మున్సిపాలిటీ కార్యా లయం ఆవరణలో మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా సఖి సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ట్లు ఆయన తెలిపారు. మెప్మా అద్వర్యంలో నిర్వహించే ఈ శిబిరాలలో మహిళలకు ఉచితము గా 3 రకముల ఆరోగ్య స్క్రీనింగ్ పరీక్షలు, 16 రకముల ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడతాయ న్నారు. కావున మున్సిపాలిటీ పరిధిలోని మహిళ లు సఖి సురక్ష కార్యక్రమము లో పాల్గొని ఆరోగ్య పరీక్షల అవకాశమును సద్వినియోగము చేసుకోవాలని ఆయన కోరారు.

## రాజముద్రతో ముద్రించిన పాస్ బుక్కులు తప్పుల తడకలు

ప్రజాభూమి,పులివెందుల
రాజముద్రతో ముద్రించి పంపిణీ చేస్తున్న పట్టాదారు పాస్ పుస్తకాల్లో భూముల వివరాలు, రైతు మొబైల్ నెంబర్ తప్పుల తడకగా ఉన్నాయని రైతులు వాపోతున్నారు.పులివెందుల మండలంలో ని రీ సర్వే నిర్వహించిన అన్ని గ్రామాలలో రెవెన్యూ అధికారులు గ్రామ సభ నిర్వహించి పాస్ పుస్తకాల పంపిణీ చేశారు. అయితే పాస్ బుక్ తెరిచిన రైతులు అయోమయంలో పడ్డారు. గ్రామాలలో పలువురి రైతులకు చెందిన పొలాల విస్తీర్ణంలో చాలా తేడాలు, రైతుల మొబైల్ ఫోన్ నెంబర్ తప్పులు, కనిపించడంతో ఈ విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకొచ్చినట్లు సమాచారం.విస్తీర్ణం తక్కువగా ఉన్న రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తా మని రెవెన్యూ అధికారులు తెలిపారు. ఏదేమైన ప్పటికీ పాసుబుక్కుల తప్పుడు ముద్రణల వలన అటు ప్రభుత్వానికి ఆర్థికంగా నష్టం తో పాటు రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారు అని చెప్పవచ్చు. మరలా రీ సర్వే నిర్వహించి విస్తీర్ణం యధావిధిగా ఉండేటట్లు చూడాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## అడ్డగుట్ట ఆంజనేయస్వామికి మాఘ మాస పూజలు



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణ సమీపంలోని అంబకపల్లె రోడ్డు ఏపీ మైన్స్ కు వెళ్లే దారిలో వెలసిన అడ్డగుట్ట ఆంజనేయస్వామి ఆలయంలో మాఘమాస తొలి మంగళవారాన్ని పురస్కరించుకుని ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకుడు రమణ దంపతులతో కలసి స్వామి వారికి ప్రత్యేక పూజలు, ఆకుపూజ. అర్చనలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. అనంతరం భక్తుడు వెన్నపూస చరణ్ కుమార్ రెడ్డి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

బుధవారం 21 జనవరి 2025

# విద్య తోనే సాధ్యం బంగారు భవిష్యత్తు

## - ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ





ప్రజాభూమిప్రతినిధి - శ్రీకాళహస్తిరూరల్

శ్రీకాళహస్తి మండలం ఓబులాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపి మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు దాతలు విద్యార్థులకు నోట్ బుక్ పంపిణీ చేయడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. ప్రముఖ సంఘ సేవకులు నరేంద్ర కుమార్ వారి అబ్బాయి పుట్టినరోజు మోక్షిత్ పుట్టినరోజు సందర్భంగా నోట్ బుక్స్ పంపిణీ చేయడం తమకెంతో ఆనందదాయకమని విద్యార్థులు విద్యతోనే అభివృద్ధి సాధిస్తారని తెలిపారు ముున్ముందు విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ కన్వీనర్ చంద్రశేఖర్ కో కన్వీనర్ రామచంద్ర ఉపాధ్యాయులు మోహన్ బాబు రాజేష్ తిలక్ కుమార్ సాదిక్ భాషా ముని చంద్ర లోకనాథ్ రెడ్డి జ్ఞాన ప్రసన్న షహనాజ్ విద్యార్థులు దాతలు నాగేంద్ర కుమార్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్య వైద్య బృందం పర్యటన



ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలో తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్య వైద్య బృందం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించింది. ఈ బృందంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ పి.ఉదయ్ కిరణ్, మానసిక సలహాదారు ఎస్.యాసిన్ పాల్గొన్నారు.



ఈ సందర్భంగా బుచ్చినాయుడు కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని మానసిక వికలాంగుల కేంద్రం 'భవిత'లోని విద్యార్థులను పరిశీలించి వారి ఆరోగ్య స్థితిగతులను విశ్లేషించారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలను ఉపాధ్యాయులకు వివరించారు. పరీక్షలకు సన్నద్ధమవుతున్న పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు మానసిక ఒత్తిడిని ఎలా తగ్గించుకోవాలి, మనో ధైర్యాన్ని ఎలా పెంపొందించుకోవాలి, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి, చెడు అలవాట్లకు ఎలా దూరంగా ఉండాలి, పరీక్షలకు సమర్థవంతంగా ఎలా సిద్ధం కావాలి అనే అంశాల పై సుదీర్ఘంగా అవగాహన కల్పించారు. తగినంత నిద్ర, సరైన విశ్రాంతి, క్రమమైన వ్యాయామం, ఏకాగ్రతతో కూడిన చదువు అవసరమని, విద్యార్థులు తమ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని చదువును కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా.డి.ఎన్.ఎ.వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

# కలెక్టర్ కార్యాలయంలో జీఓల అమలు పై సమీక్షా సమావేశం



**పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి**

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి

తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో సబార్డినేట్ లెగిస్లేషన్ కమిటీ చైర్మన్ తోట త్రిమూర్తులు అధ్యక్షతన జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, మెడికల్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన జీఓ ఎం.ఎస్ నెం.127, జీఓ ఎం.ఎస్ నెం.311 అమలు పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా జీఓల అమలు స్థితిగతులు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్య శాఖ పథకాల పురోగతి పై విస్తృతంగా చర్చించారు. ఈ సమీక్షా సమావేశానికి కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి హాజరై పలు సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, తోటి శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా జీఓల అమలును పటిష్టంగా చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు...

# గురుకుల హాస్టల్‌ను తనిఖీ చేసిన బొజ్జల బృందమ్మ

## విద్యార్థుల భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి

## వంటగది పరిశుభ్రత పరిశీలన



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ : శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ పట్టణంలోని గురుకుల పాఠశాల హాస్టల్‌ను మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను



తనిఖీ చేశారు. అలాగే హాస్టల్ వంటగది పరిశుభ్రతను నిశితంగా పరిశీలించి, భోజనం తయారీ విధానం, నిల్వలు, వంట సామగ్రి శుభ్రతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మన ఇంటి పిల్లలతో సమానమని, వారికి మెరుగైన వసతులు, పౌష్టికాహారం అందించడంలో ఎలాంటి రాజీకి ఆస్కారం ఉండకూడదని హాస్టల్ యంత్రాంగాన్ని ఆదేశించారు. భోజన నాణ్యత, పరిశుభ్రతపై రోజువారీ పర్యవేక్షణ ఉండాలని, లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యంగా ముందుకెళ్లాలని హాస్టల్ నిర్వాహకులకు స్పష్టంగా తెలియజేశారు.

# ఈనారీ, సీఆర్‌పీల వ్యూహంతో మహిళల సమగ్ర అభివృద్ధి





ప్రజా భూమిప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి ఎన్ కండ్రిగ మండలంలోని వెలుగు కార్యాలయంలో ఈ--నారీ, సమాజ వనరుల వ్యక్తుల (సీఆర్?పీలు) శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రాజెక్టు నిర్వహణ అధికారి మునెయ్య మాట్లాడుతూ, వెలుగు కార్యక్రమం ప్రారంభమై గత 25 సంవత్సరాలుగా మహిళల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలు మరింత పారదర్శకంగా ప్రతి సభ్యురాలికి చేరాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ--నారీ సీఆర్‌పీల వ్యూహాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ వ్యూహంలో భాగంగా ప్రతి పది సంఘాలకు ఒక ఈ--నారీని నియమించడం జరిగిందని చెప్పారు. ఈ--నారీలు సంఘ సమావేశాలు సక్రమంగా నిర్వహించడం, ఖాతా పుస్తకాలు రాయించడం, సంఘ లావాదేవీలను అనుబంధ పట్టిక--2లో రెండు ప్రతులుగా నమోదు చేసి ఒకటి సంఘానికి, మరొకటి గ్రామ సంఘానికి అందజేయాలని సూచించారు. అలాగే "మన డబ్బులు -- మన లెక్కలు" అనువర్తనం ద్వారా ప్రతి సభ్యురాలు తన ఆర్థిక వివరాలను తానే పరిశీలించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. మానవ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ఆరోగ్యం, పోషణ, లింగ సమానత్వంపై మహిళలకు అవగాహన కల్పించడం, బ్యాంకు రుణాల మంజూరుకు రుణ ప్రణాళికలు సిద్ధం చేయడంలో సహకరించాలని తెలిపారు. సీఆర్‌పీలు వ్యవసాయ అనుబంధ రంగాలు, వ్యవసాయేతర రంగాల్లో వివిధ జీవనోపాధి కార్యక్రమాలపై సభ్యులకు అవగాహన కల్పించి ఆసక్తి గల వారిని గుర్తించాలని సూచించారు. ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్త తయారవ్వాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయానికి అనుగుణంగా పని చేయాలని పిలుపునిచ్చారు. మధ్యాహ్నం తిరుపతి జిల్లా ప్రాజెక్టు నిర్వహణ అధికారి ఐ.బి. వెంకటేశులు శిక్షణకు హాజరై ఈ--నారీలు మరియు సీఆర్‌పీలు నిర్వహించాల్సిన కార్యక్రమాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ--నారీ సీఆర్‌పీల వ్యూహంతో మహిళల అభివృద్ధి సాధ్యమవుతుందని ఇందుకోసం ప్రభుత్వం నెలవారీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. ఆ ప్రణాళిక ప్రకారం ప్రతి కార్యక్రమం ప్రతి సభ్యురాలికి చేరేలా పని చేయాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో 20 గ్రామ సంఘాల నుంచి ఈ--నారీలు సీఆర్‌పీలు సమాజ సమన్వయకులు పయని, వెంకటరత్నం, జీవ, ఖాతాల బాధ్యులు హిమగిరిజ, శిరీషతో పాటు మండల సమాఖ్యలు పాల్గొన్నారు.

# సంఘాల అభివృద్ధికి ఈనారీ సిఆర్పిల సేవలు అందించాలి - ఏపిఎం.టి. ధనంజయ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

పారదర్శకత,జవాబుదారీతనం,సంఘాల అభివృద్ధి వంటి కార్యక్రమాలు సభ్యులకు తెలిపేందుకు ఈనారీ, సిఆర్పిలు వివిధ సేవలు అందించాలని సెర్ప్ సహాయ ప్రాజెక్ట్ అధికారి టి. ధనంజయ రెడ్డి తెలియజేసారు.మంగళవారం నారాయణ వనం మండల సమాఖ్య కార్యాలయంలో ఇబి నారీలు / సి.ఆర్. పి లు పని చేసే విధానం మీద రెండవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో సెర్ప్ సహాయప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ ఇబి నారీలు ప్రతి 10 సంఘాలకు ఒక్కరిని నియమించడం జరిగిందన్నారు. 25 సంఘాలు దాటినా వి ఓ లలో 10 సంఘాలకు ఒక ఇబినారీ, జీవనోపాధులకు సమబంధించి ఇద్దరు సి. ఆర్. పి లను నియమించడం జరిగిందన్నారు. ఒక సి ఆర్ పి వ్యవసాయ జీవనోపాదులు, రెండవ సి ఆర్ పి వ్యవసాయేతర జీవనోపాధులు పై అవగాహన కల్పించవలసి ఉంటుందని తెలిపారు.శిక్షణ పొందిన వారు వారికి కేటాయించిన సంఘాల మీటింగులు హాజరవడం, సంఘాల పుస్తకాలు వ్రాయడం,సంఘం సమావేశం లో ఆర్థిక లావాదేవిలు అనుబంధం 2 లో రాసి వి ఓ ఏ లకు సమర్పించి వారి చేత లైవ్ మీటింగ్స్ డేటా అప్డేట్ చేయించాలన్నారు. ప్రతి సంఘం సభ్యురాలికి వారి నెల వారి ఆర్థిక లావాదేవీలు "మన డబ్బులు మన లెక్కలు " మొబైల్ యాప్ నందు సభ్యులు చూసుకొనే విధంగా తయారు చేయాలని తెలియజేసారు. మొబైల్ బుక్ కీపింగ్ నందు పారదర్శకతగా సభ్యుల లెక్కలు ఉండే విధంగా చూడాలని కోరారు. మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన రుణాలను ఎంసీపీ( సూక్ష్మ ఆర్థిక రుణ ప్రణాళిక ) తయారుచేసి వాటిని పొందే విధంగా చూడాలని వివరించారు. ఆరోగ్యం, పోషణ, లింగ వివక్షత, బ్యాంకు రుణాలు, ఎఫచవతీతీచఓ బలోపేతం,జీవనో పాదుల పెంపు పై నిరంతరం కృషి చేయాలన్నారు. వివిధ రకాల రుణాలు పొందిన వారు వ్యాపారాలను ప్రారంభించి కుటుంబానికి ఒక వ్యాపారవేత్త తయారయ్యే విధంగా చూడాలని ఆదేశించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎపియం టి. ధనశీజయ రెడ్డి, సి సి లు రాజేశ్వరి, అరుణ్ కుమార్, నిమ్మి, నాగేంద్ర రావు, ఎమ్మెస్ అధ్యక్షురాలు రామ తులసి,అకౌంటెంట్ మల్లిక, ఇబినారీలు, సి .ఆర్. పి లు పాల్గొన్నారు.

# బూటకపు ప్రజాభిప్రాయ సేకరణతో ప్రజల పై భారం వెయ్యొద్దు

## పేదల గుడిసెలకు విద్యుత్ మీటర్లు తక్షణమే మంజూరు చేయాలి -సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు డిమాండ్




ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి

రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ ఏపీఈఆర్సి ఆధ్వర్యంలో జరుగుతున్న బూటకపు ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా ప్రజల పై అధిక భారం మోపద్దని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు డిమాండ్ చేశారు. తిరుపతి ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో జరిగిన ఏపీఈఆర్సి సమావేశంలో చైర్మన్ కి అనేక సమస్యలతో కూడుకున్న వినతి పత్రాలను సిపిఐ నాయకత్వం సమర్పించింది. ఎస్పీడీసీఎల్ కార్యాలయం గేటు బయట సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యుత్ చార్జీలు పెంచరాదని స్మార్ట్ మీటర్లు బిగించకూడదని చంద్రబాబు ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోడీ ఆలోచనలు కనుగొనంగా ఆదానీ అంబానీలకు ఆదాయాలు చేకూర్చే పద్ధతులలో విద్యుత్ చార్జీలు పెంచుతూ.. సర్చార్జిలు పెంచుతూ స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై మరింత భారం మోపడానికి బూటకపు ప్రజాభిప్రా య సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబు నాయుడుకి ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు నేరుగా వాట్సాప్ ద్వారా విద్యుత్ చార్జీలు పెంచుతాం స్మార్ట్ మీటర్లు బిగించుకోండి సర్చార్జీలు పెంచుతాం మీ అభిప్రాయం చెప్పండి అని అడిగే ధైర్యం ఉంటే ప్రజలు సూటిగా సమాధానం చెప్తారని ప్రశ్నించారు. ఏపీఈఆర్సి సమావేశాలు ఏసీ రూముల్లో కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సబ్ స్టేషన్ల వద్ద ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల కళ్లగంతలు కట్టి చంద్రబాబు నాయుడు మోడీ ఆలోచనలను తూచా తప్పకుండా అమలు చేయడానికి తహతహలాడుతున్నాడని అందులో భాగంగానే స్మార్ట్ మీటర్లు విషయాన్ని ముందుకు తీసుకు వస్తున్నారని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ..చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత జగన్మోహన్ రెడ్డి విధానాలనే కొనసాగిస్తున్నదే తప్ప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏమాత్రం అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. తిరుపతి చుట్టుపక్కల ఎస్సీ, ఎస్టీ బీసీలకు చెందిన నిరుపేదలు గుడిసెలు నిర్మించుకొని కాపురాలు ఉంటున్న పేదలకు కరెంటు మీటర్లు ఇవ్వకుండా విద్యుత్ అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. పేదలందరికీ విద్యుత్ మీటర్లు ఇవ్వాలని ఎస్.పి.డి.సి.ఎల్ సీఎండీబి కి విద్యుత్ శాఖ మంత్రి కి ఇతర అధికారులకు ఎన్ని అర్జీలు ఇచ్చిన అర్జీలు అన్ని బుట్ట దాఖలవుతున్నాయే తప్ప పేదలకు ఒక్క మీటర్ ఇచ్చిన పాపాన పోలేదని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ రెగ్యులేటరీ కమిటీ కేవలం బూటకం మాత్రమేనని రైతులను ఎక్కడ ఈ సమావేశాలకు ఆహ్వానించిన దాఖలాలు లేవని రైతులు అనేకమంది ట్రాన్స్ఫార్మర్ల కోసం పెట్టుకున్న అర్జీలు కూడా అతీగతీ లేకుండా రైతులు అవస్థలు పడుతున్నారని ఇంతటి దుర్మార్గంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం కేవలం మోడీ మెప్పుకోసమేనని విమర్శించారు. తక్షణమే ప్రజల పై భారం వేయకుండా స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని గుడిసెలు నిర్మించుకునే నివాసముంటున్న పేదలందరికీ విద్యుత్ మీటర్లు తక్షణమే మంజూరు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఏపీఈఆర్సి ప్రజాభిప్రాయ సేకరణ చైర్మన్ ఇచ్చిన అర్జీలకు స్పందిస్తూ.. తప్పకుండా చార్జీలు పెంచమని గతంలో వస్తున్న సర్చార్జీలు ఫిబ్రవరి వరకు మాత్రమే వస్తాయని పేదలందరికీ గృహాలకు విద్యుత్ మీటర్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చిత్తూరు జిల్లా సహాయ కార్యదర్శిలు టీ.జనార్దన్, కే.శివారెడ్డి, తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం.పెంచలయ్య కే.రాధాకృష్ణ నగర కార్యదర్శి జే.విశ్వనాథ్ నగర కార్యవర్గ సభ్యులు వి.ఉదయ్ కుమార్, కే.పద్మనాభ రెడ్డి, ఎన్.శ్రీరాములు, ఓటేరు.కృష్ణ, మునీశ్వర్, నాగరాజు, విజయ, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, జయ చంద్ర, వేణుగోపాల్, జిబిఎస్.సాయి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు...



# మద్యం సేవించి వాహనాలు నడిపిన 25 మందికి జరిమానా

## - ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున, మొత్తం 2,50,000 రూపాయలు జరిమానా విధింపు



ప్రజాభూమిబ్యూరో - చిత్తూరు

జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, చిత్తూరు సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ టి. సాయినాథ్ ఆధ్వర్యంలో చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. లక్ష్మీనారాయణ నిర్వహించిన వాహన తనిఖీల సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 25 మంది వ్యక్తులు పట్టుబడ్డారు. వీరిని ఈ నెల 17 వ తేదీన 6 మందిని, 20 వ తేదీన 19 మందిని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి కుమారి ఉమా దేవి గారు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున, మొత్తం 25 మందికి 2,50,000 రూపాయలు జరిమానా విధించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాటిని తప్పనిసరిగా పాటించకపోతే భారీ జరిమానాలు తప్పవని, మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ఇది వాహనదారుల ప్రాణాలకు మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తుందని, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. లక్ష్మీనారాయణ హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడిపినప్పుడు మోటారు వాహనాల చట్టం సెక్షన్ 185 ప్రకారం మొదటి సారి నేరం చేస్తే రూ.10,000 జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష లేదా రెండూ విధించబడవచ్చు అని ఆయన తెలిపారు. రెండవసారి నేరం చేస్తే రూ.15,000 జరిమానా లేదా 3 సంవత్సరాల జైలు శిక్ష లేదా రెండూ విధించబడవచ్చు అని కాబట్టి వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు మరియు రహదారి నిబంధనలను పాటించి ప్రమాదాలు, జరిమానాలు, శిక్షలకు గురి కాకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. లక్ష్మీనారాయణ వాహన దారులను కోరారు.

# పులికాట్ మత్స్యకారుల సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ గురుమూర్తి

## సమస్య పరిష్కారం కోసం మరోసారి పార్లమెంటులో వేదికగా ప్రశ్నిస్తామని మత్స్యకారులకు హామీ

ప్రజాభూమిబ్యూరో - తిరుపతి



తిరుపతి జిల్లా పులికాట్ ప్రాంతంలో కొనసాగుతున్న అంతర్రాష్ట్ర జల వివాదం సమస్య గురించి స్థానిక మత్స్యకారులు తిరుపతి ఎంపీ గురుమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలోని సుమారు 24 గ్రామాల మత్స్యకారులకు పులికాట్ సరస్సు, దాని పరిసర తీర ప్రాంతాల్లో చేపల వేటే ప్రధాన జీవనాధారమని, అందులో ఐదు గ్రామాలు పూర్తిగా మత్స్యవృత్తిపైనే ఆధారపడి ఉన్నాయని వారు ఎంపీకి వివరించారు. పన్నంగాడు ప్రాంతంలో ఉన్న పులికాట్ సరస్సు పబ్లిక్ పులికాట్ మ్యాప్స్ ప్రకారం పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలోనే ఉందని, ఈ ప్రాంతం అంతర్రాష్ట్ర సరిహద్దుకు సుమారు 3.34 కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ తమిళనాడు రాష్ట్రానికి చెందిన మత్స్యకారులు సరిహద్దులు మార్చేశారని అందువలన చేపల వేట కొనసాగించడం సమస్యగా మారిందని మత్స్యకారులు తెలిపారు. దీనివల్ల తరచు ఘర్షణలు చోటుచేసుకుంటూ, స్థానిక మత్స్యకారులు భయభ్రాంతులకు గురవుతూ జీవనాధారం కోల్పోయే పరిస్థితి నెలకొందని ఎంపీకి తెలియజేశారు. ఈ అంశం గురించి వారితో మాట్లాడిన ఎంపీ ఈ సమస్య గురించి గతంలో పార్లమెంటు సమావేశాలలో మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ విషయమై మరోసారి పార్లమెంటులో ప్రస్తావిస్తానని వారికి తెలిపారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడిన ఎంపీ గురుమూర్తి అక్రమ చొరబాట్లను అరికట్టి స్థానిక మత్స్యకారులకు రక్షణ కల్పించాలని, వారి సంప్రదాయ మత్స్యకార హక్కులను కాపాడేలా శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

# ప్రాణాపాయ స్థితిలోని వారికి అభయం

## శ్రీవేంకటేశ్వర ప్రాణదానం ట్రస్టు • ప్రాణాపాయ స్థితిలోని వారికి అభయం ట్రస్టు నిధులతో మేలైన చికిత్సలు • స్విమ్స్‌లో 27,258 మందికి ఉచిత సర్జరీలు • అవయవాల మార్పిడి, నెఫ్రాలజీ, కార్డియాలజీ, కార్డియోథొరాసిక్, నెఫ్రాలజీ, న్యూరాలజీ, క్యాన్సర్, న్యూరో సర్జరీ తదితర వ్యాధులకి చికిత్స

ప్రజాభూమి ప్రతినిధి – నెల్లూరు టౌన్




మానవసేవే మాధవ సేవగా భావించే తిరుమల తిరుపతి దేవస్థానం, "శ్రీవేంకటేశ్వర ప్రాణదానం ట్రస్టు" ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి జీవితాలకు అభయంగా నిలుస్తోంది. దేవస్థానానికి వచ్చే భక్తులు ఈ ట్రస్టుకు అందిస్తున్న విరాళాలతో ఆరోగ్య సేవలను మరింత విస్తృతం చేస్తోంది. ప్రాణాపాయ స్థితిలోని పేదలకు తిరుపతిలో టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ ద్వారా ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తూ ఆయువు పోస్తోంది. సీఎం రిలీఫ్ ఫండ్, ఆరోగ్యశ్రీ, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భవ వంటి పథకాలేవీ లేని రోజుల్లోనే 2001వ సంవత్సరంలో ఎస్వీ ప్రాణదానం ట్రస్టు పురుడుపోసుకుంది. 2014వ సంవత్సరంలో ఆరోగ్యశ్రీతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ఇక్కడ అందుబాటులోకి వచ్చాయి. వాటి పరిమితికి మించి అయ్యే ఖర్చును ఈ ట్రస్టు ద్వారా సమకూరుస్తున్నారు. గడిచిన 23 ఏళ్లలో దాదాపు 27,258 మంది పేద రోగులు దీని ద్వారా లబ్ధి పొందారు. ఈ ట్రస్టుకు రెండు దశాబ్దాల్లో రూ.వెయ్యి కోట్లకు పైగా విరాళాలు అందాయి. వాటిలో సుమారు రూ.442 కోట్లు వైద్యసేవలకు మాత్రమే వెచ్చించారు. 2025వ సంవత్సరంలో సుమారు 2,223 మంది ప్రాణదానం ట్రస్టు ద్వారా లబ్ధి పొందారు.

**ఎలాంటి వ్యాధులకు? :** అవయవాల మార్పిడి, నెఫ్రాలజీ, కార్డియాలజీ, కార్డియోథొరాసిక్, నెఫ్రాలజీ, న్యూరాలజీ, క్యాన్సర్, న్యూరో సర్జరీ, యూరాలజీ విభాగాలతో పాటు ఈఎన్‌టీ, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, గైనకాలజీ, పిడియాట్రిక్, ఆప్తల్మాలజీ, జనరల్ సర్జరీ తదితర వ్యాధులకు ఈ ట్రస్టు ద్వారా సేవలు అందుతున్నాయి. శ్రీవారి ఉదయాస్తమాన సేవ ద్వారా సేకరించిన నిధులను ప్రాణదానం ట్రస్టుకు బదలాయించి దాదాపు రూ.230 కోట్లతో శ్రీపద్మావతి చిన్నపిల్లల సూపర్? స్పెషాలిటీ ఆసుపత్రిని కూడా నిర్మిస్తున్నారు. అక్కడ జరిగే అన్నిరకాల అవయవ మార్పిడి శస్త్రచికిత్సలకు ప్రాణదానం నిధులను వెచ్చించనున్నారు.

**"ప్రాణదానం" ట్రస్టు రికార్డులు :** చిత్తూరు జిల్లా పూతలపట్టుకు చెందిన హేమకుమార్ ఇటీవల ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, బంధువులు తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో చేర్చారు. పరీక్షించిన వైద్యులు, హేమకుమార్‌ను బ్రెయిన్ డెడ్‌గా ప్రకటించారు. కుటుంబ సభ్యుల సమ్మతి మేరకు అతని గుండె, మూత్రపిండాలు, కాలేయం సేకరించిన వైద్యులు, అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళకు కాలేయాన్ని, మరో మహిళకు మూత్రపిండాన్ని అమర్చారు. శ్రీపద్మావతి చిన్న పిల్లల హృదయాలయంలో ఓ యువకుడు గుండె వ్యాధితో బాధపడుతుంటే అతనికి గుండె మార్పిడి శస్త్రచికిత్స చేశారు. సుమారు రూ.1.5 కోట్ల విలువైన మూడు సర్జరీలను టీటీడీ ఆధ్వర్యంలోని 'ప్రాణదానం' ట్రస్టు నిధులతో ఒకే రోజు నిర్వహించారు. నిగుంటూరు జిల్లా మాచర్లకు చెందిన సైదాబీ ఛాతీలో పెద్దగడ్డతో స్విమ్స్ ఆసుపత్రిని ఆశ్రయించారు. సీటీ సర్జరీ విభాగం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని గుండె, ఊపిరితిత్తులకు ఇబ్బంది లేకుండా ఛాతిలో ఉన్న గడ్డను తొలగించింది. ఆరోగ్యశ్రీ ద్వారా అతనికి అందిన డబ్బులు పోనూ, అదనపు ఖర్చును అంతా ప్రాణదానం ట్రస్ట భరించింది. నిఅన్నమయ్య జిల్లాకు చెందిన సోమశేఖర్ గుండెలోని 4 కవాటాలూ దాదాపు పూర్తిగా పూడుకుపోయాయి. హైదరాబాద్‌లోని ఆసుపత్రులను సంప్రదించినా ఏ ఆసుపత్రి కూడా సర్జరీకి ముందుకురాలేదు. చివరకు స్విమ్స్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ కింద చేర్చుకొని రెండు కవాటాలు మార్చి, మరో రెండింటిని బాగుచేశారు. ఆపరేషన్లు చేస్తే గానీ కోలుకోలేని రోగులు, మునుపటి స్థితికి రాని పేదలు, ఇతరులు స్విమ్స్ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ, ఓపీ ఆదివారం మినహా విభాగాల్లోని వైద్యులను సంప్రదించవచ్చు. వారు పరీక్షించి, రోగి పరిస్థితిని బట్టి రోగిని అడ్మిట్ చేసుకుంటారు. ఆరోగ్యశ్రీ పరిధిలో లేని జబ్బులకు చికిత్స చేయాల్సి వస్తే రోగుల నుంచి డబ్బులు తీసుకోకుండానే, ప్రాణదానం ట్రస్టుకి వచ్చిన నిధులను చికిత్స నిమిత్తం వెచ్చిస్తాం. దీని కోసం ప్రత్యేక కమిటీ భేటీ అయ్యి, అర్హులకు మొత్తం ఆమోదం తెలుపుతుంది. రేషన్ కార్డు లేని రోగులు, ఇతర రాష్ట్రాల ప్రజలకు వ్యాధి తీవ్రతను బట్టి ప్రతి చికిత్సలను అందిస్తాం. అని స్విమ్స్ డాక్టర్ ఆర్‌వీ కుమార్, డైరెక్టర్ కమ్ వైస్ ఛాన్సలర్, తెలిపారు...

# ధైర్య స్పర్శ – భయానికి ముగింపు – భద్రతకు ఆరంభం

## కొత్త నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

ప్రజాభూమిబ్యూరో – చిత్తూరు



చిత్తూరు జిల్లా ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసే దిశగా చిత్తూరు జిల్లా ఎస్పీ ధైర్య స్పర్శ అనే ఈ కార్యక్రమాన్ని భయానికి ముగింపు భద్రతకు ఆరంభం అని జిల్లా వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ప్రతి మండలంలో క్రైమ్ హాట్స్పాట్‌లుగా గుర్తించబడిన ప్రదేశాలను ఎంపిక చేసారు. అక్కడ బహిరంగ మద్యం సేవించడం, ప్రజలు వెళ్లే దారుల్లో ఈవ్ టీజింగ్ తదితర నేరాలకు పాల్పడటం, సరైన లైటింగ్ లేక చీకటి కారణంగా ప్రజలు భయపడే ప్రాంతాలు, జూదం, డ్రగ్స్ వంటి కార్యకలాపాలు జరిగే ప్రదేశాలు ఇలాంటి వాటిని పూర్తిగా నియంత్రించి, ప్రజలకు భయ రహిత వాతావరణం కల్పించడం. ఈ కార్యక్రమంలో భాగంగా పూతలపట్టు ఇన్స్పెక్టర్ డి.గోపి పూతలపట్టు మండల పరిధిలోని ఎస్.వి. ఇంజనీరింగ్ కాలేజ్ పక్కన ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జిని క్రైమ్ హాట్‌స్పాట్‌గా గుర్తించి, అక్కడ ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించేలా, సురక్షిత వాతావరణాన్ని కల్పించే దిశగా పలు చర్యలు చేపట్టడం జరిగింది అని వారు తెలిపారు.

**చేపట్టిన చర్యలు:** అక్కడ ఉన్న మద్యం వ్యర్థాలు తదితర చెత్తను తొలగించడం, మట్టిదిబ్బలను చదును చేసి ప్రజలకు రాకపోకలను సౌకర్యవంతంగా మార్చడం(ముత్తిరేవులకు వెళ్లే మార్గం), ప్రజలకు ఇక్కడ పోలీసు భద్రత ఉంది అన్న భావన కలిగించేలా ధైర్య స్పర్శ పెయింటింగ్, బోర్డులు ఏర్పాటు చేయడం. సీసీ కెమెరాలు అమర్చడం, సరిపడా లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఇది మన రాష్ట్రంలోనే తొలిసారిగా చిత్తూరు జిల్లాలో ఎస్పీ ఆలోచనతో రూపొందించబడిన ప్రత్యేక కార్యక్రమమని తెలిపారు. ఈ చర్యలతో ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ పరిసర ప్రాంతాలలో ఇకపై ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని తెలియజేశారు.

# బర్న్స్ హాస్పిటల్ లో రహదారి భద్రత అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:



రహదారి భద్రత మాసో త్సవాల్లో భాగంగా తిరుపతి నగరంలోని బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సర్జరీ, రీసెర్చ్ అండ్ రిహాబిలిటేషన్ ఫర్ ది డిసేబుల్డ్ హాస్పిటల్‌లో డైరెక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో రవాణా శాఖ అధికారులు రహదారి భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ జోన్ ప్రాంతీయ సంయుక్త రవాణా కమిషనర్ డాక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ, తిరుపతి జిల్లాలో అత్యవసర ట్రామా కేర్ ఇన్స్టిట్యూట్‌ను పూర్తి సిబ్బందితో స్థాపించాల్సిన అవసరం గురించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ జిల్లాలో 1196 ప్రమాదాలు జరిగాయని తద్వారా 540 మంది మరణించారని 1485 మంది క్షతగాత్రులయ్యారని తెలియజేశారు. ప్రమాదాల



పునరావాసం, ట్రామా కేర్ మరియు పాలియేటివ్ కేర్ రంగాల్లో పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించాల్సిన అవసరం ఆసుపత్రి యాజమాన్యానికి ఎంతైనా ఉందని తెలియజేశారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ వెంకా రెడ్డి మాట్లాడుతూ, తిరుమల తిరుపతి దేవస్థాన అనుబంధ సంస్థగా వైద్య సహాయ చర్యలను పలు రకాలుగా చేపడుతున్నట్లు, ట్రామా కేర్, వికలాంగులు, రోడ్డు ప్రమాద బాధితుల కోసం పాలియేటివ్ కేర్ రంగాల్లోని కీలక కార్యక్రమాల గురించి వివరించారు. అత్యవసర వైద్య సేవలు, పునరావాసం, దీర్ఘకాల సంరక్షణకు సంబంధించిన చేపట్టిన మరియు ప్రతిపాదించిన చర్యలను ఆర్ ఎం ఓ డాక్టర్ కృష్ణమూర్తి తెలియజేశారు. ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ కౌశిక్ మాట్లాడుతూ రహదారి భద్రత మనందరి బాధ్యత అని తెలియజేస్తూ సిబ్బంది రహదారిలో పాదాచార్యులుగా నడిచేటప్పుడు మరియు వాహనం నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులందరూ రోడ్డు భద్రత మెరుగుదల, ప్రమాదాల తగ్గింపు, ప్రమాదానంతర వైద్య సంరక్షణను బలోపేతం చేయడంలో సమిష్టిగా పనిచేస్తామని ఆసుపత్రి యాజమాన్యం హామీ ఇచ్చింది. ఈ కార్యక్రమం చివరిలో పాల్గొన్న అందరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని, రోడ్డు భద్రతపై అవగాహన పెంచుతామని, ప్రమాద బాధితుల ప్రాణాలు రక్షించే కార్యక్రమాలకు సహకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మోటార్ వాహనాలు తనిఖీ అధికారి శ్రీనివాసరావు మరియు యోగా మాస్టర్ రాంజీ గారు రహదారి భద్రత వైద్యురాలు పూజ వాణి ఉపాధ్యాయ పాల్గొన్నారు.

# డ్రోన్ నిఘా నీడలో చిత్తూరు జిల్లా

## – డ్రోన్ సహాయంతో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన ఇద్దరు

## -అదుపులోకి తీసుకున్న చిత్తూరు 1 టౌన్ పోలీసులు

ప్రజాభూమిబ్యూరో – చిత్తూరు



చిత్తూరు జిల్లా మొత్తాన్ని నిరంతరం డ్రోన్ నిఘాలో ఉంచి పర్యవేక్షిస్తున్న సందర్భంగా, చిత్తూరు 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పివికెఎన్ కాలేజ్ వెనుక వైపు బహిరంగంగా మద్యం సేవిస్తున్న ఇద్దరిని పోలీసులు డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించారు. తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని, సంబంధిత చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. 1 టౌన్ ఇన్స్పెక్టర్ మహేశ్వర ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గుంపులుగా చేరి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం చట్టవిరుద్ధమని, ఇటువంటి చర్యలు ఎవరైనా కొనసాగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జనహితానికి, ప్రజల భద్రత కోసం డ్రోన్ నిఘా మరియు పర్యవేక్షణ కొనసాగుతుందని ఆయన తెలియజేశారు.

# ఉచిత మెగా పశు వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాభూమి ప్రతినిధి – రేణిగుంట



రాష్ట్రీయ సేవా సమితి రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ సంస్థ ఆధ్వర్యంలో నేడు రేణిగుంట మండలం గొల్లపల్లి గ్రామం నందు ఉచిత మెగా పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్. వెంకటరత్నం మరియు నాగరాజు వారి ఆదేశాల ప్రకారం రాస్ మహిళా పొదుపు సంఘాల కుటుంబ సభ్యుల సౌకర్యార్థం ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం పశు వైద్యాధికారి డా.అనూష వారి ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. మొత్తం 67 పశువులకు గాను 37 దూడలకు పిడుదులు, గోమార్లు, బొటాక్స్ మందులను స్ప్రే చేయడం జరిగింది. 18 పశువులకు సాధారణ చికిత్సలు మరియు 12 గర్భకోశ చికిత్సలు అందించారు. 12 మేకలకు నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగింది. ఈ వైద్య శిబిరం 36 కుటుంబాలకు ఉపయోగపడింది. అంతకుముందు ఏర్పాటు చేసిన సమావేశంలో పశువులకు తీసుకోవలసిన జాగ్రత్తలు చలికాలంలో వచ్చే సీజనల్ వ్యాధులకు సంబంధించిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. అనారోగ్య పశువులకు ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ శిబిరంలో రాస్ అధికారులు రవి, అన్బలగన్, రామానుజులు, శంకరయ్య, స్వాతి, జ్యోతి, ఉష, తదితరులు పాల్గొన్నారు...

# ప్రజల భద్రతే లక్ష్యం

## సబ్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్ విస్తృత ట్రాఫిక్ తనిఖీలు

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ




తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని బస్టాండ్ ఆవరణలోనిసబ్ ఇన్‌స్పెక్టర్ హరి ప్రసాద్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం మరియు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా



ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే విషయంపై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదాల సమయంలో తల గాయాలు సంభవించి ప్రాణ నష్టం కలిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని వాహనదారులకు వివరించారు. వాహనాలకు సంబంధించిన నమోదు పుస్తకం, బీమా, కాలుష్య నియంత్రణ ధ్రువపత్రం, డ్రైవింగ్ లైసెన్స్ వంటి తప్పనిసరి పత్రాలు లేకుండా వాహనాలు నడిపేవారిని గుర్తించి నిబంధనల ప్రకారం జరిమానాలు విధించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం పోలీసుల భయం కోసం కాదని, ప్రతి ఒక్కరి కుటుంబ భద్రత కోసమేనని సబ్ ఇన్‌స్పెక్టర్ హరి ప్రసాద్ పేర్కొన్నారు. వేగ నియంత్రణ, సిగ్నల్ నియమాల పాటింపు, మద్యం సేవించి వాహనం నడపకూడదని, సెల్‌ఫోన్ వినియోగం వాహనం నడుపుతూ చేయకూడదని వాహనదారులకు సూచించారు. ప్రజలు స్వచ్ఛందంగా ట్రాఫిక్ నియమాలు పాటించినప్పుడే ప్రమాదాలు తగ్గుతాయని, ప్రతి వాహనదారుడు తన బాధ్యతను గుర్తించి క్రమశిక్షణతో వ్యవహరించాలని ఆయన కోరారు...

# అపాచీ కంపెనీలో అనుమానాస్పద మృతులు -అంతు చిక్కని కారణాలు

ప్రజాభూమి ప్రతినిధి – తడ



తిరుపతి జిల్లా తడ మండలం అపాచీ కంపెనీలో కార్మికుడు మృతి. మృతుడు దార్ల.యుగంధర్ 41సం నాయుడుపేట మండలం గొట్టిప్రోలు తనమాల గ్రామం. అపాచీ కంపెనీలోని ప్లాంట్ బి బాత్రూంలో ఉరి వేసుకొని చనిపోయిన కార్మికుడు. బాత్రూంలోకి తోటి కార్మికులు వెళ్లగా వేలాడుతున్న మృతదేహం చూసి భయభ్రాంతులకు గురైన కార్మికులు. అపాచీ కంపెనీలో ఎన్నో అంతుచిక్కని మరణాలు? ఎవరికి తెలియని కారణాలు? తెలియాల్సి ఉంది...

# నిజాయితీ వార్తలకే ప్రజాభూమి ప్రత్యేక గుర్తింపు

- ప్రజల పక్షాన నిలిచే జర్నలిజానికి నేతల మద్దతు
- శ్రీకాళహస్తిలో ప్రజాభూమి క్యాలెండర్ ఘన ఆవిష్కరణ
- టిడిపి నాయకుల చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :



నిజాయితీతో కూడిన జర్నలిజం, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటంతో ముందుకుసాగుతున్న ప్రజాభూమి దినపత్రిక క్యాలెండర్‌కు శ్రీకాళహస్తిలో ఆదరణ కొనసాగుతోంది. మంగళవారం శ్రీకాళహస్తిలో జరిగిన కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్సీ ఇన్చార్జి పెరిమిడి రఘు ఆధ్వర్యంలో నాగమల్లి దుర్గాప్రసాద్ మాజీ కౌన్సిలర్, టిడిపి యూత్ నాయకులు బాలాజీ రెడ్డి, టిడిపి టౌన్ బ్యాంక్ డైరెక్టర్ తదితర నాయకుల చేతుల మీదుగా ప్రజాభూమి క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ధైర్యంగా వెలుగులోకి తెస్తూ, ప్రజల తరఫున నిలిచే పత్రికగా ప్రజాభూమి విశ్వసనీయతను సంపాదించుకుందని పేర్కొన్నారు. సమాజానికి అవసరమైన విషయాలను బాధ్యతాయుతంగా ప్రచురిస్తూ ప్రజాభూమి జర్నలిజానికి కొత్త దిశ చూపుతోందని అభినందించారు. ప్రజా సమస్యలపై రాజీ లేని పోరాటంతో ప్రజాభూమి మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. విభిన్న వర్గాల నుంచి లభిస్తున్న ఆదరణ, ప్రజల మధ్య ప్రజాభూమికి ఉన్న నమ్మకానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఆంబూరు నూతన పంచాయతీ భవన నిర్మాణ పూజ

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం



తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలంలోని అంబూరు పంచాయతీలో బుధవారం ఉదయం 10:00 గంటలకు నూతన గ్రామ పంచాయతీ భవనంనకు భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. వరదయ్య పాలెం మండలంలోని అంబూరు గ్రామ పంచాయతీ నూతన కార్యాలయ భవనం భూమి పూజా కార్యక్రమంనకు తెలుగుదేశం పార్టీ సత్యవేడు నియోజకవర్గం ప్రోగ్రామ్స్ కో – ఆర్డినేటర్ కూరపాటి. శంకర్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజా కార్యక్రమం నిర్వహించబడును... అని వరదయ్య పాలెం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, నందకిశోర్ రెడ్డి పేర్కొన్నారు.. కార్యకర్తలు, కూటమి భాగస్వామ్యం అయి జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి అని ఆణిముత్యం.నందకిశోర్ రెడ్డి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు...

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

బుధవారం 21 జనవరి 2025


## స్థానిక, అనుబంధ ఆలయాలలో ప్రత్యేకంగా కార్పస్ ఫండ్ ఏర్పాటు

### - టిటిడి ఆలయాల నిర్వహణపై టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ సమీక్ష



ప్రజాభూమిబ్యూరో - తిరుపతి

టిటిడి స్థానిక, అనుబంధ ఆలయాల నిర్వహణ, బడ్జెట్, ఎస్వోపీ, అభివృద్ధి పనులపై టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్ లో మంగళవారం అధికారులతో టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, టిటిడి అనుబంధ, స్థానిక ఆలయాల వార్షిక హుండీ ఆదాయం, ఖర్చులు ఎంత వస్తోంది, ఏ ఏ ఆలయాలకు బడ్జెట్ కు లోబడి ఖర్చులు అవుతున్నాయి, ఏఏ ఆలయాలలో ఆదాయానికి మించి ఖర్చులు అవుతున్నాయనే అంశాలపై అధికారులతో చర్చించారు. ఇకపై ప్రతి ఆలయ నిర్వహణ కోసం ఒక కార్పస్ ఫండ్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలయాల రోజువారి నిర్వహణ, మరమ్మతులు తదితర సాధారణ ఖర్చులను కార్పస్ ఫండ్ కు వచ్చే వడ్డీ సొమ్ముతో ఖర్చు చేయాలని సూచించారు. పెద్ద స్థాయిలో మరమ్మతులు, వార్షిక ఉత్సవాల కోసం కేపిటల్ ఖర్చుగా భావించి టిటిడి నిధులతో ఖర్చు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, ప్రతి ఆలయానికి జనరల్ అకౌంట్, అన్నదానం కోసం మరో అకౌంట్ తెరిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, సినిటిలేజ్, సెక్యూరిటీ, రవాణా, ట్రాఫిక్ తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. వచ్చే వేసవి నేపథ్యంలో టిటిడి ఆలయాలలో భక్తులకు వైద్యసేవలు, తాగునీరు, వ్యర్థాల నిర్వహణ, మరుగుదొడ్ల తదితర అంశాలపై ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. టిటిడిలోని ఆలయాలలో ఉద్యోగులు మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు, కార్యక్రమాల నిర్వహణపై ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని (ఎస్ఒపి) రూపొందించాలన్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రతి ఆలయానికి విరాళాలు ఇచ్చేందుకు వీలుగా క్యూఆర్ కోడ్ విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, ఎఫ్ఏసీఏఓ, సిఏఓ ఓ. బాలాజీ, సీఈ టి.వి. సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు గుడ్ న్యూస్

### -పెళ్లకూరు మండలంలో ప్రజలకి అందుబాటులో..



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వీబీ జీరామ్‌జీ పథకం కూలీల సమస్యల ఫిర్యాదు కోసం 1800 200 1001 టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు. వేతనం చెల్లించకపోయినా..వసతులు కల్పించకపోయినా..జాబ్ కార్డు సమస్యలు ఉన్నా పై నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. 24x7 గంటలూ అందుబాటులో ఉంటుంది...

## 24న పిచ్చాటూరులో మండల సర్వసభ్య సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :

పిచ్చాటూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో 24 శనివారం ఉదయం 10:30 గంటలకు మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మహ్మద్ రఫీ తెలిపారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. అలాగే మండల స్థాయి అధికారులు తమ తమ విభాగాల నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని ఆదేశించారు.

## 26 నుండి ఫిబ్రవరి 01వ తేదీ వరకు శ్రీ గోవిందరాజస్వామి వారి తెప్పోత్సవాలు



ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి

తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో జనవరి 26 నుండి ఫిబ్రవరి 01వ తేదీ వరకు తెప్పోత్సవాలు జరుగ నున్నాయి. ఏడు రోజుల పాటు సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు స్వామివారు దేవేరులతో కలిసి శ్రీ గోవిందరాజస్వామివారి పుష్కరిణిలో తెప్పలపై విహరిస్తారు. ఆ తరువాత ఆలయ మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహిస్తారు. జనవరి 26న శ్రీ కోదండరామస్వామివారు, జనవరి 27న శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ పార్థసారథిస్వామి వారు, జనవరి 28న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారు, జనవరి 29న ఆండాళ్ అమ్మవారితో కలిసి శ్రీకృష్ణస్వామివారు, జనవరి 30, 31, ఫిబ్రవరి 01 తేదీల్లో అమ్మవార్లతో శ్రీ గోవిందరాజస్వామి వారు తెప్పలపై భక్తులకు కనువిందు చేయనున్నారు. చివరి రోజు తెప్పోత్సవం అనంతరం ఎదురు ఆంజనేయస్వామివారి సన్నిధికి స్వామివారు వేంచేపు చేస్తారు.

## ఇంటర్, పాలిటెక్నిక్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

జనవరి 28 నుంచి 30 వరకు నిర్వహించనున్న ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ స్టేట్ మీట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్‌ను తిరుపతి ఎస్.వి. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆహ్వానించారు. ఈ సందర్భంగా 28వ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్‌కు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. జనవరి 28న ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కానున్న ఈ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరచాలని వారు కోరారు. ఈ సందర్భంగా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ఈ క్రీడా పోటీలు విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, శారీరక దృఢత్వం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని కోరుతూ నిర్వాహకులకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాల ఫార్మసీ సెక్షన్ హెడ్ హరీష్ బాబు, కెమికల్ ఇంజనీరింగ్ హెడ్ కిషోర్, కోటేశ్వర రావు పాల్గొన్నారు.

## వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఉత్తర్వుల పై సమీక్ష

- హెచ్ఐవి ఉన్నవారిపై వివక్ష నేరం - గోప్యత హక్కు తప్పనిసరి
- ఆంధ్రప్రదేశ్ శాసనసభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్‌పర్సన్ తోట త్రిమూర్తులు

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:



ప్రజారోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్‌పర్సన్ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు సంబంధించిన జీఓ 85, 127, 311 అమలుపై సమగ్ర సమీ సమావేశాన్ని నిర్వహించి దిశా నిర్దేశం చేసిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్‌పర్సన్ తోట త్రిమూర్తులు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్ హాలు నందు జరిగిన వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖకు సంబంధించిన జీఓ 85, 127, 311 అమలుపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ సభ్యులు, జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, అసిస్టెంట్ సెక్రటరీ, కమిటీ ఇంచార్జ్ విశ్వనాథం, అప్సక్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నీలకంఠ రెడ్డి సంబంధిత అధికారులతో కలసి ప్రభుత్వ ఉత్తర్వుల ఉద్దేశ్యాలు, అమలు విధానం, ప్రస్తుత స్థితి, ఎదురవుతున్న సమస్యలు మరియు భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జీఓ 85, 127, 311 ద్వారా వైద్య సేవల నాణ్యతను



పెంపొందించడం, ప్రజలకు సులభంగా వైద్య సదుపాయాలు అందించడం, వైద్య సిబ్బంది సేవల్లో పారదర్శకత మరియు బాధ్యతను పెంచడం ప్రధాన లక్ష్యాలుగా కమిటీ పని చేస్తుందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలవ్వాలంటే సంబంధిత శాఖ అధికారులు మరింత సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. సమీ సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొని ఆయా జీఓ ల అమలు వివరాలను కమిటీకి నివేదించారు. ఉత్తర్వులు అమలులో ఎదురవుతున్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను అధికారులు కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై చైర్‌పర్సన్ తగిన సూచనలు, మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజారోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, అందుకే శాసనసభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ ప్రభుత్వ ఉత్తర్వుల అమలును క్షుణ్ణంగా పరిశీలిస్తోందని అన్నారు. అవసరమైతే భవిష్యత్తులో మరిన్ని సమీ సమావేశాలు నిర్వహించి, ప్రభుత్వ ఉత్తర్వులు పూర్తిస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశం ద్వారా వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖలోని కార్యక్రమాలు మరింత బలోపేతం అవుతాయని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే దిశగా ఇది కీలకమైన అడుగుగా నిలుస్తుందని తెలిపారు. హెచ్ఐవి తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల ఆరోగ్య సంరక్షణ, నివాసం (గృహం), ఉపాధి, విద్య మరియు బీమా రంగాల్లో వివక్ష చూపించడం చట్టరీత్యా నేరమని సంబంధిత అధికారులు తెలిపారు. ఇటువంటి వివక్షకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం శిక్షలు విధించబడతాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలులోకి తెచ్చిన హెచ్ ఐ వి యాక్ట్ ప్రకారం హెచ్ఐవి ఉన్నవారికి సమాన హక్కులు, గౌరవంతో జీవించే హక్కు కల్పించబడిందని పేర్కొన్నారు. హెచ్ఐవి స్థితి కారణంగా చేసుకుని వైద్య సేవలు నిరాకరించడం, ఇల్లు అద్దెకు ఇవ్వకపోవడం, ఉద్యోగం లేదా బీమా సదుపాయాలు నిరాకరించడం పూర్తిగా నిషేధించబడిందని తెలిపారు. అలాగే, హెచ్ఐవి ఉన్న వ్యక్తి యొక్క హెచ్ఐవి స్థితి గోప్యత అత్యంత కీలకమైన హక్కు అని అధికారులు గుర్తుచేశారు. సంబంధిత వ్యక్తి స్పష్టమైన సమ్మతి లేకుండా వారి హెచ్ఐవి స్థితిని ఎవరికైనా వెల్లడించడం చట్టవిరుద్ధమని, ఇది శిక్షార్హమైన నేరమని వెల్లడించారు. వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, యజమానులు, బీమా సంస్థలు మరియు ఇతరులు ఈ గోప్యతను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని తెలిపారు. హెచ్ఐవి ఉన్నవారు కూడా సమాజంలో సాధారణ పౌరుల్లానే అన్ని హక్కులు పొందేందుకు అర్హులని, వివక్షకు గురైతే సంబంధిత అధికారులను, జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థను లేదా న్యాయ వ్యవస్థను ఆశ్రయించవచ్చని సూచించారు. సమాజం హెచ్ఐవి పట్ల అవగాహన పెంచుకుని, అపోహలను విడిచిపెట్టి, మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని అధికారులు పిలుపునిచ్చారు. హెచ్ఐవి నివారణ, చికిత్స మరియు సంరక్షణ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ శాసనసభ్యులు వీరేలు, సింగనమల నగిరి, సత్తెనపల్లి, కావలి కిషోర్ కుమార్ రెడ్డి, శ్రావణి శ్రీ, గాలి భాను ప్రకాష్, కన్నా లక్ష్మీనారాయణ, వెంకటకృష్ణారెడ్డి, ఎమ్మెల్యేలు రాంగోపాల్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, డిఎంహెచ్ఓ రఘునందన్, డిసిహెచ్ అండ్ ఎఫ్ డబ్ల్యు డా పద్మావతి, జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు, డి ఎం అండ్ హెచ్ వో బాలకృష్ణ నాయక్ స్విమ్స్ ప్రిన్సిపల్ డాక్టర్ రవి ప్రభు, డాక్టర్ శైలజ, రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధా, శ్రీ పద్మావతి మహిళా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉష కళావత్, రిజిస్ట్రార్ అపర్ణ, డిప్యూటీ రిజిస్ట్రార్ రెడ్డి, డి సి హెచ్ ఎస్ ఆనందమూర్తి, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెతిక కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా - చైర్మన్ వనపర్తి వీరభద్రరావు

### -పెతిక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వనపర్తి వీరభద్రరావుకు ఘన సన్మానం.




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పెతికలకు కుల ధ్రువీకరణ పత్రాల మంజూరు సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పెతిక కులస్తులందరికీ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెతిక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వనపర్తి వీరభద్రరావు (బద్రి) అన్నారు. మంగళవారం పెతిక కుల సంఘాల నాయకులు స్థానిక యూత్ హాస్టల్ లో ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పెతిక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వనపర్తి వీరభద్రరావుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో ఉన్న పెతిక కులస్తులు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా, అలాగే ఉద్యోగ పరంగా సమగ్ర అభివృద్ధి సాధించేందుకు కృషి కృషి చేస్తానన్నారు. పెతికల ఆర్థిక అభివృద్ధి, ఉపాధి కల్పన కోసం సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. పెతిక కుల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు తక్కువ వడ్డీతో ప్రభుత్వం విద్యా రుణాలు మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. పెతికలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేసేందుకు ఎం ఎస్ ఎం ఈ ద్వారా పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం బీసీల అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నదని తెలిపారు. పెతిక కులస్తులందరూ ఐకమత్యంగా హక్కుల సాధన కోసం ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమంలో ఆకా. గుర్రప్ప, దేవరాజులు, పరమశివయ్య, కె రాజేంద్ర, పోకల రామకృష్ణయ్య, చింతా వెంకట శివయ్య, సముద్రాల నాగేశ్వరరావు, జి మదనమోహన్, సింగంశెట్టి శివశంకర్, రెడ్డి శేఖర్, బి నరేంద్ర, జి చంద్రమౌళి, పురుషోత్తం, టి వెంకట సిద్దయ్య, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో మహేర్ మానసిక వికలాంగుల ఆశ్రమంలో పలు సేవా కార్యక్రమాలు







ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం మొలకలపూడి గ్రామంలో ఉన్న మహేర్ మానసిక, వికలాంగుల ఆశ్రమంలో మంగళవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ డాక్టర్ ఎస్.కె జిలానీ భాషా ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిట్టమూరు మండలం తహసిల్దార్ రామయ్య, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు అధికారులకు శాలువాలు పూలమాలలతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం వారి చేతుల మీదుగా పలు సేవా కార్యక్రమాలను, ముఖ్యంగా ఆశ్రమంలో ఉన్న మానసిక వికలాంగులకు స్పెషల్ ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఆధార్ కార్డులను నమోదు చేయించారు. ఈ నేపథ్యంలో హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు మరియు దాతల సహాయంతో ఆశ్రమంలో ఉన్న మానసిక వికలాంగులకు దుప్పట్లు, సబ్బులు, బట్టలు, నిత్యవసర సరుకులు, కూరగాయలు, పండ్లు అందించారు. ఆశ్రమానికి అవసరమైన హాస్పిటల్ రెండు బెడ్లను అందించారు. ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ డాక్టర్ ఎస్.కె జిలానీ భాష మాట్లాడుతూ..మహేర్ ఆశ్రమం బాధితులకు మా వంతు సహాయ సహకారాలు అందించడం మాకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. ప్రతి నెల మహేర్ ఫౌండేషన్ ఆశ్రమం వారికి మా వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేశారు. అనంతరం చిట్టమూరు తాసిల్దార్ రామయ్య, ఎంపీడీవో ఉమామహేశ్వరరావులు మాట్లాడుతూ..నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ ఎస్.కె జిలానీ భాషా మా దగ్గరికి వచ్చి మహేర్ మానసిక వికలాంగుల ఆశ్రమంలో ఉన్న వారికి ఆధార్ నమోదు చేయాలని కోరారు అని అన్నారు. వెంటనే మహేర్ ఫౌండేషన్ ఆశ్రమం నందు ఆధార్ నమోదు చేసి వారికి ఆధార్ నమోదు పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. మా వంతు కూడా వారికి ప్రతి కూడా వారికి ప్రతినెలా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా చిట్టమూరు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తన వంతు సహాయంగా మెహర్ ఫౌండేషన్ ఆశ్రమం వారికి 5000 రూపాయలు సేవా దృక్పథంతో అందించారు, అనంతరం ప్రతినిధులు మాట్లాడుతూ..శమ వంతు కూడా మహేర్ ఫౌండేషన్ ఆశ్రమం వారికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ ఎస్.కె జిలానీ భాష, చిట్టమూరు తాసిల్దార్ రామయ్య, చిట్టమూరు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఆర్.ఐ సుధా, మొలకలపూడి ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ శేఖర్, టీచర్స్ముని కుమారి, ధనలక్ష్మి, హ్యూమన్ రైట్స్ నేషనల్ సెక్రెటరీ సుధాకర్, నేషనల్ హ్యూమన్ రైట్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం.సురేందర్ రెడ్డి, తిరుపతి జిల్లా హ్యూమన్ రైట్స్ మహిళా ప్రెసిడెంట్ స్వప్న, తిరుపతి జిల్లా హ్యూమన్ రైట్స్ సెక్రెటరీ ఎస్.కె పరవీన, రోటరీ క్లబ్ ప్రతినిధి ఎన్.రామ్మోహన్, మా భాష, సోము, అర్జుమాబాను, నజియా, జహీయాన్, మరియు హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు, మహేర్ ఫౌండేషన్ ఆశ్రమం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## పల్లె పండగ 2.0 కింద 49 రోడ్ల పనులు వెంటనే ప్రారంభించాలి-ఎంపిడిఓ మహమ్మద్ రఫీ



### -రు.2.83 కోట్లతో మంజూరైన పనులపై మండల స్థాయి సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :

పిచ్చాటూరు మండలంలో పల్లె పండగ 2.0 కార్యక్రమం కింద రూ.2 కోట్ల 83 లక్షల వ్యయంతో 49 సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఎంపిడిఓ మహమ్మద్ రఫీ తెలిపారు . ఈ పనుల పురోగతిపై మంగళవారం మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయితీరాజ్ శాఖ డీఈ గోపాల్, మండల ఇంజనీరింగ్ అధికారి మోహన్, జీ—రామ్ జీ సిబ్బంది, సహాయ ప్రోగ్రాం అధికారి నాగభూషణం, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ సతీష్, హౌసింగ్ ఇన్‌ఛార్జ్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు. మండలంలో మంజూరైన 49 పనుల్లో మెజారిటీ పనులు ఇంకా ప్రారంభం కాలేదని అధికారులు గుర్తించారు. దీనిపై సంబంధిత అధికారులను పిలిపించి తక్షణమే పనులు ప్రారంభించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిర్ణీత గడువులో పనులు ప్రారంభించని పక్షంలో ఆ పనులను రద్దు చేస్తామని హెచ్చరించారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. అన్ని శాఖల సమన్వయంతో పనులు వేగవంతంగా పూర్తి చేసి, ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# తిరుమల కల్యాణవేదికకు నూతన వధూవరుల నుండి విశేష స్పందన

ప్రజాభూమిప్రతినిధి - తిరుమల



టీటీడీ నిర్వహిస్తున్న ఉచిత వివాహాలకు నూతన వధూవరుల నుండి విశేష స్పందన లభిస్తుంది. టీటీడీ 2016 ఏప్రిల్ 25వ తేదీ నుండి తిరుమల పాపావినాశనం రోడ్డులోని కళ్యాణ వేదిక వద్ద ఉచితంగా వివాహాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. తిరుమలలోని కళ్యాణ వేదికలో 2016 ఏప్రిల్ 25 నుండి 2025 డిసెంబర్ 31వ తేదీ వరకు దాదాపు 26,777 వివాహాలు అయ్యాయి. ఇందులో భాగంగా పురోహితుడు, మంగళవాయిద్యంతో పాటు పెళ్లి సమయంలో పసుపు, కుంకుమ, కంకణంను టీటీడీ ఉచితంగా అందిస్తుంది. వివాహానికి కావాల్సిన ఇతర సామాగ్రిని మాత్రం వధూవరులే తీసుకురావాల్సి ఉంటుంది. వివాహానికి వధూవరుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరుకావాల్సి ఉంటుంది. పెళ్లికి రాలేని పక్షంలో అందుకు సంబంధించిన ఆధార పత్రాలను సమర్పించాలి. వివాహం అనంతరం రూ.300/- ల ప్రత్యేక ప్రవేశం ద్వారా పెళ్లికుమారుడు, పెళ్లికుమార్తెతోపాటు ఇరువురి తల్లిదండ్రులను కలుపుకుని మొత్తం 6 మందికి (తల్లిదండ్రులలో ఎవరైనా మరణించిన ఎడల మిగిలిన వారికి మాత్రమే) ఏటీసీ వద్ద గల క్యూలైన్ ద్వారా ఉచితంగా శ్రీవారి దర్శనానికి అనుమతిస్తారు. దర్శనానంతరం మ్యారేజ్ రిసిప్ట్ నందు ఎంతమంది ఉంటే అంతమందికి ఉచితంగా లడ్డూలను లడ్డూ కౌంటర్ వద్ద పొందవచ్చు.

**ఆన్లైన్లోనే బుకింగ్ కు అవకాశం :** తిరుమలలోని కళ్యాణ వేదికలో ఉచిత వివాహలు చేసుకునేందుకు ఆన్లైన్లో కల్యాణవేదిక స్లాటును బుక్ చేసుకునే సదుపాయాన్ని 2016 మే 9వ తేదీ నుండి టీటీడీ కల్పించింది. ఇందుకోసం టిటిడి వెబ్ సైట్ ను సంప్రదించవచ్చు. అక్కడ ఉన్న కల్యాణవేదిక కాలమ్ లో అబ్బాయి, అమ్మాయి వివరాలను నమోదు చేయాలి. వధూవరులు తప్పనిసరిగా తల్లిదండ్రుల వివరాలను నమోదు చేయడమే కాక ఆధార్ కార్డు వివరాలను నమోదు చేయాలి. వయసు ధృవీకరణ కోసం బర్త్ సర్టిఫికేట్ లేదా పదో తరగతి మార్కుల లిస్టు/ ట్రాన్ఫర్ సర్టిఫికేట్ లేదా పంచాయతీ కార్యదర్శి/ మున్సిపల్ అధికారులు ధృవీకరించిన బర్త్ సర్టిఫికేట్ నెంబర్ నమోదు చేయాల్సి ఉంటుంది. వీటితోపాటు అందులో వివాహ తేది, సమయాన్ని వారే నిర్ణయించుకుని అప్లోడ్ చేస్తే అక్నాలెడ్జ్మెంట్ పత్రం జారీ అవుతుంది. కొత్తగా పెళ్లి చేసుకునే వారు ఆ అక్నాలెడ్జ్మెంట్ పత్రాన్ని తీసుకుని వధూవరులు ఇరువురు వారి సంబంధి తహసిల్దార్ దగ్గర ఇదే మొదటి వివాహం అని ధృవీకరణ పత్రం తీసుకొని కేవలం 6 గంటల ముందు తిరుమల చేరుకుని కల్యాణ వేదిక వద్ద ఉన్న కార్యాలయంలో సంబందిత తహసిల్దార్ దగ్గర సంతకం చేసుకొన్న అక్నాలెడ్జ్మెంట్ పత్రాన్ని, అన్ని పత్రాలు (వధూవరులు, తల్లిదండ్రులు ఆధార్ కార్డు, వయసు ధృవీకరణ పత్రం) జిరాక్స్ పత్రాలు అక్కడి సిబ్బందికి ఇచ్చి వారి వివరాలను మరోసారి అక్కడి సిబ్బంది ద్వారా పరిశీలించుకోవాలి. తిరుమలలోని కళ్యాణ వేదికలో ఉచిత వివాహలు చేసుకునేవారికి అవకాశాన్ని బట్టి ఒక 50 రూపాయలు రూమ్ సిఆరచవతీతీచ/ఏఆర్పి కార్యాలయం వద్ద పొందవచ్చు. ఆన్లైన్లో బుక్ చేసుకునే జంటలు తిరుమలలో ఉచితంగా వివాహం చేసుకొనుటకు తప్పనిసరిగా హిందూ మతస్తులై ఉండాలి. వధువుకు 18 సంవత్సరాలు, వరునికి 21 సంవత్సరాలు నిండివుండాలి. ద్వితీయ వివాహములు, ప్రేమ వివాహములు ఇక్కడ జరుపబడవు. తిరుమలలో వివాహం చేసుకున్న నూతన వధూవరులు తమ వివాహన్ని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హిందూ వివాహ సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయాన్ని కల్యాణ వేదిక వద్ద ఏర్పాటు చేసింది. ఇందుకోసం నూతన వధూవరులు తమ వయస్సు ధృవ పత్రములు, నివాస ధృవ పత్రము, వివాహము ఫోటో, పెండ్లి పత్రిక, కళ్యాణ మండపము రసీదు పత్రాలను, వీటితో పాటు అవివాహితులుగా (అన్ మ్యారీడ్) ఉన్నట్లు స్థానిక ఎమ్మార్వో నుండి ధృవీకరణ పత్రాలను కల్యాణ వేదిక వద్ద అధికారులకు సమర్పించాలి. ఇతర వివరాలకు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయంలో నేరుగా లేదా ఫోన్ 0877 -- 2263433 ద్వారా సంప్రదించవచ్చు. తిరుమలలో వివాహం చేసుకునే దంపతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీటీడీ కోరుతోంది.

# తాకట్టులో విద్యుత్ రంగం..

**• విద్యుత్ చార్జీల ట్రూ డౌన్ కాదు..పచ్చి మోసం • చార్జీలు తగ్గించాలి.. వినియోగదారులకు ఉపశమనం కలిగించాలి**

**• ఏపీఈఆర్సి ఎదుట కందారపు మురళి వాదన**

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి






కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచలేదని 26 ఏళ్లలో ఎన్నడూ లేనివిధంగా ట్రూ డౌన్ చేసి ఛార్జీలు తగ్గించామని చెబుతున్న వాదనలో పసలేదని గడిచిన రెండేళ్లలో 17వేల కోట్ల అదనపు భారాలను కూటమి ప్రభుత్వం వినియోగదారులపై మోపిందని గడచిన వైసిపి ప్రభుత్వ హయాంలో 9సార్లు చార్జీలు పెంచి 32,000 కోట్ల రూపాయల భారాన్ని మోపిన విషయాన్ని సిపిఎం నేత కందారపు మురళి ప్రస్తావించారు. ఏపీఈఆర్సి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా తిరుపతి ఎస్పీడీసీఎల్ కాంపౌండ్ లోని అనెక్స్ ఆడిటోరియంలో మంగళవారం నాడు కందారపు మురళి ఏపీఈఆర్సి ఛైర్మన్ పివిఆర్ రెడ్డి ఆధ్వర్యంలోని ఏపీఈఆర్సి ఎదుట తన వాదనలు వినిపించారు. గత ప్రభుత్వం పెంచిన విద్యుత్ సుంకాన్ని చార్జీలను ప్రస్తుత ప్రభుత్వం యధాతధంగా వసూలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. 2022 - 24 మధ్య కాలానికి సర్దుబాటు చార్జీల పేరిట యూనిట్స్ కు 40 పైసలు వసూలు చేస్తున్న అంశాన్ని గుర్తు చేశారు. 2024 - 25 సంవత్సరానికి ముందుగానే యూనిట్ కు 40 పైసలు చొప్పున 2700 కోట్లు వసూలు చేశారని అదనంగా వసూలు చేసిన దాంట్లో 927 కోట్ల రూపాయలను తగ్గించి ట్రూడౌన్ అని ప్రజల్ని మభ్యపరచడం తగదని కందారపు మురళి వ్యాఖ్యానించారు. డిస్కములు సమర్పించిన నివేదికలలో బోగస్ లెక్కలు, తప్పుడు లెక్కలు కారణంగానే రూ. 12771 కోట్ల భారం వేయాలని ప్రభుత్వం తరుపున పంపిణీ సంస్థలు కుట్ర పన్నాయని నియంత్రణ మండలి వీటిలో అత్యధిక భాగాన్ని తిరస్కరించిందని దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వాస్తవం ఇది కాగా 26 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా ట్రూ డౌన్ చేశామని మంత్రి పదే, పదే చెప్పడం హాస్యాస్పదమని కందారపు.మురళి విమర్శించారు.

**విద్యుత్ రంగం బలహీనపడటానికి అవినీతి ప్రధాన కారణం.. :** విద్యుత్ రంగం బలహీన పడటానికి ప్రధాన కారణం అవినీతేనని కందారపు మురళి తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. సెకీ విద్యుత్ ఒప్పందం కారణంగా ?1,50,000 కోట్ల నష్టం జరిగిందని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించి ఎందుకు ఆ ఒప్పందాన్ని రద్దు చేయకుండా రాష్ట్రంలో అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. అమెరికాలో అవినీతిగా గుర్తించి కేసులు నమోదు చేస్తే భారతదేశంలో ఆంధ్ర రాష్ట్రంలో ఎందుకు పట్టించుకోలేదో అదానీకే ఎరుకని అన్నారు. అయినవాళ్లను అందలమెక్కించడం సెకి విద్యుత్ కుంభకోణంలో పరాకాష్ట అన్నారు. దీనినే క్రోనీ కాపీటలిజంగా కందారపు.మురళి అభివర్ణించారు. సెకి విద్యుత్ ఒప్పందంలో యూనిట్ ధర రూ.2.49 పైసలకే ?1.50 లక్షల కోట్ల నష్టం వస్తుందని మాట్లాడిన ముఖ్యమంత్రి, యాక్సిస్ ఎనర్జీ కంపెనీతో యూనిట్ కు రూ.4.60పై ఒప్పందం ఎలా చేసుకుంటారని ప్రశ్నించారు. ఒక్క సంతకంతో 84 కోట్ల రూపాయల లబ్ధి పొందాడని మాజీ సీఎండి గురించి మీడియా కోడై కూస్తున్నా.. ప్రభుత్వం స్పందించలేదంటే ఇందులో ఎవరి పాత్ర ఏమిటని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్లలో 29 వేల కోట్ల రూపాయల స్కాం జరిగిందని, ట్రాన్స్ ఫార్మర్ల కుంభకోణంలో అవినీతి తారాస్థాయిలో ఉందని 56 వేల రూపాయలు విలువచేసే ట్రాన్స్ ఫార్మర్ కు ?1,40,000లు చెల్లించి 84 కోట్లు అవినీతికి పాల్పడితే మాజీ సిఎండి ఉండాల్సింది జైలులోనా? ఇంట్లోనా అని ప్రశ్నించారు. ఏపీఈఆర్సి అవినీతితో నాకేమిటి సంబంధం అన్నట్టుగా ప్రవర్తిస్తోందని నియంత్రణ మండలి కూడికలు, తీసివేయటాలు చేయటం కాదని తప్పు, ఒప్పులను ప్రశ్నించేట్టుగా.. నియంత్రించేట్టుగా ఉండాలని కోరారు. కార్పొరేట్ కంపెనీలకు ఆంధ్ర రాష్ట్రం తాకట్టు పెట్టబడిందని మురళి ఆరోపించారు. దానికి ఉదాహరణ తిరుపతిలోని ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం ఆదానికి అప్పజెప్పడమేనని అన్నారు. హిందూజా కంపెనీ నుంచి ఒక్క యూనిట్ విద్యుత్తు కొనకుండా ?1200 కోట్లు చెల్లించి ప్రజాధనానికి రక్షణ లేకుండా చేశారని ఆరోపించారు. ట్రాన్స్ ఫార్మర్ ల కుంభకోణం, విద్యుత్ స్తంభాల కుంభకోణం, టవర్ల కుంభకోణం ప్రతిదీ అవినీతి కుంభకోణాలేనని కందారపు మురళి అన్నారు. ఆదానీ స్మార్ట్ మీటర్ల కుంభకోణంలో ?29 వేల కోట్ల రూపాయల స్కాం జరిగిందని మురళి తెలిపారు. సంస్కరణల వల్ల ప్రజలకు నష్టం జరిగిందని కార్పొరేట్ కంపెనీలకు లాభం జరిగిందని, ఏ తప్పును సరిదిద్దారో సమాధానం రెగ్యులేటరీ కమిషన్ చెప్పాలని, అధికారిక ముద్ర వేయడం మినహా నియంత్రణ మండలి చేస్తున్నది ఏమిటి? అని కందారపు. మురళి సూటిగా ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సబ్సిడీ బకాయిలు 10వేల కోట్ల రూపాయలను తక్షణం చెల్లించాలని డిస్కాములను ఆదుకోవాలని కందారపు మురళి డిమాండ్ చేశారు. టైమ్ ఆఫ్ డే టిఓడి విధానాన్ని రద్దు చేయాలని కందారపు.మురళి డిమాండ్ చేశారు.

**రుణాల సంక్షోభంలో డిస్కాములు :** సంస్కరణల పేరుతో డిస్కాములు అప్పుల ఊబిలో కూరుకుపోయాయని ?1,23,000ల కోట్ల రూపాయల అప్పులో ఉన్నాయని ఏడాదికి ?481 కోట్ల రూపాయల వడ్డీ చెల్లిస్తున్నారని ఆరోపించారు.

**తెలంగాణ తరహాలో కార్మికులను విలీనం చేయాలి :** ప్రతి ఏడాది చేసిన అప్పుకు చెల్లిస్తున్న వడ్డీలో సగం కార్మికుల శ్రేయసుకు ఖర్చుపెడితే విద్యుత్ సంస్థలలో పని చేస్తున్న 26,000 మంది కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయవచ్చని కందారపు.మురళి అన్నారు. తెలంగాణ తరహాలో విలీనం చేయమని ఏళ్ల తరబడి కోరుతున్నా కార్మిక సంక్షేమం గురించి యాజమాన్యం పట్టించుకోవడంలేదని మురళి అన్నారు. పర్మినెంట్ ఉద్యోగులకు కాంట్రాక్ట్ కార్మికులకు వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వానికి ఉపయోగపడని సంస్కరణలు ఎవరికోసమని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ సంస్కరణలు కేవలం కార్పొరేట్ కంపెనీల కోసమేనని కళ్ళకు కట్టినట్టు కనబడుతున్నా నియంత్రణ మండలి నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదని కందారపు మురళి ఆరోపించారు.

**విద్యుత్ బిల్లు 2025ను వ్యతిరేకించండి** : కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిన విద్యుత్ బిల్లు 2025 రాష్ట్రానికి యమపాశం వంటిదని దీన్ని చూస్తూ ఊరుకుంటే విద్యుత్ రంగం మనుగడే ప్రమాదంలో పడిపోతుందని నియంత్రణ మండలి అస్తిత్వం కూడా లేకుండా పోతుందని కందారపు మురళి తన ప్రసంగంలో పేర్కొన్నారు. విద్యుత్ బిల్లు 2025ను విద్యుత్తు ఉద్యోగులు, ప్రజలు కలిసి ఎదుర్కోవాలని సూచించారు.

**విద్యుత్ చార్జీల తగ్గింపుకై సిపిఎం సిపిఐ వినతి :** రానున్న ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని ట్రూఅప్ చార్జీల పేరిట వసూలు చేస్తున్న మొత్తాన్ని ఆపివేయాలని వినియోగదారులకు చార్జీల భారాన్ని తగ్గించి ఉపశమనం కల్పించాలని కోరుతూ సిపిఎం - సిపిఐ నేతలు ఈఆర్సీ ఛైర్మన్ పివిఆర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సిపిఎం నేతలు వందవాసి.నాగరాజు, కందారపు.మురళి, టి. సుబ్రహ్మణ్యం, ఎస్.జయచంద్ర, కే.వేణుగోపాల్, మాధవ్ కృష్ణ, సాయి లక్ష్మి, జి.బాలసుబ్రమణ్యం, మునిరాజా, బుజ్జి, నరేంద్ర, సిపిఐ నేతలు రామానాయుడు, చిన్నం పెంచలయ్య, విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు మెరుగైన ఉపాధి కల్పించుటకు పరిశ్రమల శాఖ అధికారులు కృషి చేయాలి -జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి -- తిరుపతి కలెక్టరేట్:




రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు పెద్దపీట వేస్తోందని, నూతన ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు, పరిశ్రమల్లో యువతకు మెరుగైన ఉపాధి కల్పించేలా పరిశ్రమల శాఖ అధికారులు కృషి చేయాలని, పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు సక్రమంగా అమలు అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్ హాలు నందు జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఈ.పి.సి) జరిగిన సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సింగిల్ డెస్క్ విధానంలో ఐవష,2025 నుండి 2135 పరిశ్రమలకు గాను 1946 అనుమతులు ఇచ్చామని మరో 188 పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. పరిశ్రమలు పరిశీలన కమిటీకి అందిన మేరకు 12 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ. 9.05 కోట్లు అందించడానికి నేడు ఆమోదం తెలిపారు. పెట్టుబడి సబ్సిడీ 7,విద్యుత్ సబ్సిడీ 1, వడ్డీ రాయితీ 4, యూనిట్లకు ఆమోదించారు. క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ప్రింటింగ్ క్లస్టర్, తిరుపతి, కలంకారీ క్లస్టర్, శ్రీకాళహస్తి, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్, ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించి వేగవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు వివరిస్తూ నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ మరియు ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి రాష్ట్ర స్థాయి ఆమోదం పొంది ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపారని తెలిపారు. పరిశ్రమలకు సంబందించిన అనుమతులు వివిధ శాఖల అధికారుల వద్ద ఉన్న పెండింగ్ అంశాలు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఏపిఐఐసి ద్వారా భూమి కేటాయించబడిన పరిశ్రమలు వివిధ దశలలో వున్నాయని,ఇంకా ప్రారంభించని వాటిని త్వరిత గతిన ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ అమరయ్య, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి తిరుపతి విజయ భరత్ రెడ్డి, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ రామకృష్ణ రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్,ఎ పి డి డి ఆర్ డి ఎ ప్రభావతి, సంబంధిత జిల్లా అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా పోస్టర్స్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

పజాభూమి ప్రతినిధి -- సత్యవేదు:




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, సిడాప్ ఆధ్వర్యంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆదేశాల మేరకు గురువారం ఉదయం 8 గంటల నుంచి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నాగలాపురం, నందు జాబ్ మేళా నిర్వహించబడును. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మంగళవారం జాబ్ మేళా పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలో చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువతి యువకుల కోసం ఈఎంసి క్లస్టర్, శ్రీసిటీ, తిరుపతి, చెన్నైలోని 12 బహుళ జాతీయ కంపెనీలలో 700 పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడును అని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఆర్.లోకనాథం మాట్లాడుతూ ఇందులో భాగంగా సత్యవేడు నియోజకవర్గం లోని లేదా జిల్లా లోని పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లేదా డిప్లమా లేదా ఏదైనా డిగ్రీలో లేదా పీజీలో ఉత్తీర్ణత అయిన యువతి యువకులు ఈ జాబ్ మేళా కు అర్హులన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు క్రింద తెలుపబడిన రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెను. మరిన్ని వివరాలకు క్రింద తెలుపబడిన మొబైల్ నెంబర్లను సంప్రదించగలరు అని ఆర్ లోకనాథం గారు, జిల్లా నైపుణ్యా అభివృద్ధి సంస్థ అధికారి, తిరుపతి జిల్లా ఒక ప్రకటనలో తెలియజేశారు. రిజిస్ట్రేషన్ కోసం చివరి తేదీ జనవరి 21 వరకు స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా కలదన్నారు. ఇతర వివరములు కొరకు :9440374535, 9988853335.(కాల్ సెంటర్)సంప్రదించండన్నారు. జాబ్ మేళాకు( ఇంటర్వ్యూలకు) హాజరయ్యా యువతి యువకులు పైన ఇచ్చిన రిజిస్ట్రేషన్ లింకు క్లిక్ చేసి బిల్డ్ యువర్ రెజ్యూమ్ మీద క్లిక్ చేసి ఆధార్ ఓటిపి తో ట్రైనీ రిజిస్ట్రేషన్ చేసుకొని మరియు సిటిజన్ లాగిన్ ద్వారా మీ ప్రొఫైల్ లాగిన్ అయ్యి అన్ని కంపెనీలకుఅప్లై చేసుకుని అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూలకు హాజరవ్వ వలెనన్నారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గం స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# విదారకమైన ఘటనలో మరోమారు మానవత్వం చాటుకున్న చిత్తూరు జిల్లా పోలీసులు

**-మద్యానికి బానిసైన తండ్రి నిర్లక్ష్యం కారణంగా ఇబ్బందిలో ఉన్న బాలికలు**
**- హోప్ చిల్డ్రన్స్ హాస్టల్ లో చేర్పించిన జిల్లా మహిళా పోలీసులు**

ప్రజాభూమిబ్యూరో - చిత్తూరు



చిత్తూరు జిల్లాలో చోటుచేసుకున్న ఓ విదారక ఘటనలో జిల్లా మహిళా పోలీసులు మానవత్వం చాటుకున్నారు. మద్యానికి బానిసై ఇంటికి రాకుండా పిల్లలను నిర్లక్ష్యం చేసిన తండ్రి కారణంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న 10 సంవత్సరాల బాలికను సురక్షితంగా హోప్ చిల్డ్రన్స్ స్కూల్ హాస్టల్"లో చేర్పించారు. చిత్తూరు పట్టణం రాంనగర్ కాలనీలో నివాసముంటున్న రఘునాథ్‌కు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమారుడు (12 సంవత్సరాలు), కుమార్తె (10 సంవత్సరాలు). రఘునాథ్ భార్య కువైట్‌లో ఉద్యోగం చేస్తూ ప్రతి నెల కుటుంబానికి డబ్బులు పంపుతున్నప్పటికీ, రఘునాథ్ మద్యానికి బానిసై తరచూ ఇంటికి రాకుండా తిరుగుతూ పిల్లల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నట్టు సమాచారం. ఈ క్రమంలో మంగళవారం కూడా తండ్రి ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుమారుడు పలుమార్లు తండ్రికి ఫోన్ చేసినా స్పందన రాకపోవడంతో పోలీసులకు సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న వెంటనే మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై చిన్న రెడెప్ప సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని పిల్లల పరిస్థితిని పరిశీలించారు. అనంతరం తండ్రికి ఫోన్ చేయగా మద్యం మత్తులో ఈరోజు వస్తాను, రేపు వస్తాను" అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. కాగా, కుమారుడు మాత్రం తాత్కాలికంగా వారి ఎదురింటిలో నివసిస్తున్న తన తల్లి స్నేహితురాలి ఇంటిలో ఉంటున్నట్లు పోలీసులు గుర్తించారు. పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని బాలిక సమ్మతి మేరకు ఆమె ప్రస్తుతం చదువుకుంటున్న యాదమరి మండలం పుల్లయ్యగారిపల్లి వద్ద ఉన్న హోప్ చిల్డ్రన్స్ స్కూల్ హాస్టల్ లో చేర్పించి, అవసరమైన వివరాలు సేకరించి హాస్టల్ యాజమాన్యానికి అప్పగించడం జరిగింది. చిత్తూరు జిల్లా పోలీసు శాఖ ప్రజల భద్రతతో పాటు పిల్లల రక్షణకు కూడా ప్రాధాన్యత ఇస్తూ, అవసరం ఉన్న ప్రతి సందర్భంలో తక్షణ సహాయం అందిస్తుందని ఈ సందర్భంగా తెలియజేయబడింది.

# కే వి బి పురం ఎస్సై చే ప్రజాభూమి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి కే వి బి పురం




ప్రజా భూమి క్యాలెండర్ ఆవిష్కరణ మంగళవారం కే వి బి పురం మండల ఎస్సై ఓబయ్య చే ఆవిష్కరణ జరిగింది. అతి కొద్ది కాలంగా లోనే ప్రజా భూమి దినపత్రిక అంచలంచలంగా ఎదుగుతూ వాస్తవాలను ప్రజలకు చేరవేయడం లో కీలక భూమి పోషిస్తున్నదని ఎస్సై ఓబయ్య తెలిపారు.

# గూడూరులో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పర్యటన

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్



నెల్లూరు జిల్లా గూడూరులో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పర్యటించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..గూడూరు, చిల్లకూరు ,కోట మండలాలు తిరుపతి జిల్లా నుండి నెల్లూరు జిల్లాకు మారడంతో ఈ మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పై అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించినట్లు వెల్లడించారు. క్రిస్ సిటీ పనుల పై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. సాగర మాల రహదారి పనులకు సంబంధించి సమస్యల పై అధికారులతో చర్చించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించారు. నెల్లూరు జిల్లాలో విలీనం అయిన మూడు మండలాల అభివృద్ధికి ప్రణాళిక చేస్తున్నామన్నారు...

# ప్రజాభూమి

జనరల్

బుధవారం, జనవరి 21, 2026



# రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన వజ్జా శ్రీనివాసరావు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్‌గా వజ్జా శ్రీనివాసరావు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, తనకు ఈ కీలక బాధ్యతను అప్పగించిన రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రివర్గం మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కృతజ్ఞతలు తెలిపారు.సమాచార హక్కు చట్టం – 2005 ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన చట్టమని పేర్కొన్న ఆయన, ప్రజలకు సమాచారంపై హక్కు కల్పించడం, పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడం ఈ చట్టం యొక్క ప్రధాన ఉద్దేశమని తెలిపారు.



రాష్ట్ర సమాచార కమిషన్ ఒక స్వతంత్ర, నిష్పక్షపాత సంస్థగా పనిచేస్తుందని, చట్టాన్ని మాత్రమే ప్రమాణంగా తీసుకొని నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సాధారణ పౌరుడు అడిగే సమాచారం చట్టబద్ధంగా ఉంటే, అతనికి అది తప్పకుండా అందేలా చూడటం కమిషన్ బాధ్యత అని పేర్కొన్నారు.RTI చట్టం అధికారులను భయపెట్టే చట్టం కాదని, పాలనలో విశ్వసనీయతను పెంచే సాధనంగా దీన్ని చూడాలన్నారు. సమాచార అధికారులు చట్టాన్ని సక్రమంగా అమలు చేసేలా అవగాహన కల్పించడంపై కూడా కమిషన్ దృష్టి సారిస్తుందని తెలిపారు.అలాగే, సమాచార హక్కు చట్టం కింద దాఖలైన పెండింగ్ అప్పీలు, ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించేందుకు ప్రాధాన్యం ఇస్తామని, ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్రను గుర్తుచేసిన వజ్జా శ్రీనివాసరావు, సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన పెంచడంలో మీడియా సహకారం అవసరం అని పేర్కొన్నారు.ప్రజల హక్కుల పరిరక్షణ, చట్టానికి సంపూర్ణ విధేయత, పారదర్శక పాలన అనే సూత్రాలతో తన బాధ్యతలను నిర్వర్తిస్తానని ఆయన స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాభూమిప్రతినిధి - నగరి

మున్సిపల్ పరిధి ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ సీపీఐ పార్టీ నాయకులు నగరి మున్సిపల్ కమిషనర్ బాలాజీ నాయక్, మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘంకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో వీ«ధుల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాలనీ ఏర్పాటు చేసి 15 సంవత్సరాలు అవుతున్నా కనీస అవసరాలైన రోడ్డు, కాలువలు ఏర్పాటు చేయాలన్నారు. కమిషనర్ స్పందిస్తూ సంబంధిత ప్రాంతాలను పరిశీలించి చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముత్తు, యేసయ్య, వేలు, వార్డు కమిటీ నాయకులు హేమలత, సుమతి, నిర్మలా, దేవరాజులు తదితరులు పాల్గొన్నారు.





## భక్తి శ్రద్ధలతో వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం



ప్రజాభూమి, వేంపల్లె

భక్తీ శ్రద్ధలతో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి దేవస్థానంలో మంగళవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవాన్ని నిర్వహించినట్లు ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ లు వెల్లడించారు. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో పంచామృతాభిషేకం, కుంకుమార్చన తదితర విశేష పూజలు నిర్వహించారు. అలాగే వేద మంత్రోచ్చరణతో చండీహోమం నిర్వహించి, ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో కన్యకలకు మంగళ స్నానాలు చేయించారు. అనంతరం తాంబూలం అందజే శారు. అంతేకాకుండా అమ్మవారికీ ఒడిబియ్యం పెట్టారు. అగ్ని గుండంలో నడిచి తమ భక్తీని చాటుకున్నారు. వాసవిమాత అహింసను పాటిస్తూ తన గౌరవాన్ని కాపాడుకోవడానికి 102 గోత్రాలకు చెందిన వారితో కలిసి అగ్నిలో ప్రవేశించారని, తన భౌతిక దేహాన్ని విడిచి పెట్టినట్లు వివరించారు. భక్తులకు అన్నదానంతో పాటు



తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక తహసీల్దార్ వై.హరినాథ్ రెడ్డి, పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి లు వాసవి మాతను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకుడు మిట్టామోహన్, అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం తదితర కార్యవర్గాల సభ్యులు పాల్గొన్నారు.

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆత్మీయ సహకారం కార్యక్రమం

– మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు

ప్రజాభూమి, వేంపల్లె



మండలంలోని చింతల మడుగు పల్లెలో మానవతా స్వ చ్ఛంద సేవ సంస్థ ఆధ్వ ర్యంలో ఆత్మీయ సహకారం కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్య క్రమం ద్వారా గ్రామ ప్రజల కు సేవాభావంతో సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ బి.చక్రపాణి రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు లు మాట్లాడుతూ అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ చేయూత నివ్వడమే మానవతా సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సమాజంలో సేవాభావం పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రీజినల్ చైర్మన్ చల్లా బాలాజీ, డైరెక్టర్ సభ్యులు కొప్పుల గంగయ్య, అడ్వైజరీ సభ్యులు రంగయ్య, కో–చైర్మన్ పోతిరెడ్డి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొని గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మానవతా సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఆ గ్రామస్థులు అభినందించారు.

## అభివృద్ధి బాట-సీసీ రోడ్డును ప్రారంభించిన టిడిపి మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

వేంపల్లి పట్టణంలోని మదీనాపురం వార్డులో స్థానిక ప్రజల చిరకాల కోరికను నెరవేరుస్తూ నిర్మించిన అభివృద్ధి బాట – సీసీ రోడ్డును మంగళవారం టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు. సీసీ రోడ్డు కు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత అని పేర్కొన్నారు. వార్డుల్లోని ప్రతి వీధులలోనూ కనీస వసతులు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ రోడ్డు నిర్మాణంతో మదీనాపురం కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి, టిడిపి మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, మహమ్మద్ షబ్బీర్, బాలస్వామి రెడ్డి, మహమ్మద్, చంద్రశేఖర్ రెడ్డి, డక్కా రమేష్, గంగాధర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## కళ్యాణి డ్యామ్ పోలీస్ ట్రైనింగ్ కాలేజీ లో మోటివేషనల్ శిక్షణ కార్యక్రమం..!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

కళ్యాణి డ్యామ్ పోలీస్ ట్రైనింగ్ కాలేజీలోమంగళవారంనిర్వహించినమోటివేషన్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కళ్యాణి డ్యామ్ పి టి సి మరియు చిత్తూర్ డిటిసి కు చెందినవివిధ జిల్లాలకు చెందిన సుమారు 750 మంది ట్రైనింగ్ పోలీస్ కానిస్టేబుల్ పాల్గొన్నారు. ఈకార్యక్రమానికిఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ గంప నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారుఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బందిలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందించేలా ఆయన ప్రసంగించారు. ఆయన తన ట్రైనర్స్ అందరినీ కలసి, ప్రస్తుతం పరీక్షల సమయం కావడంతో ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు మోటివేషనల్ క్లాసులు నిర్వహించాలని సూచించారు. పరీక్షల ఒత్తిడితో పిల్లలు డిప్రెషన్, యాంగ్జైటీ వంటి మానసిక సమస్యలను ఎదుర్కొంటారని, కొన్నిసార్లు అవే ఆత్మహత్యలకు దారితీస్తాయని, అలాంటి పరిస్థితుల్లో వారికి మానసిక బలం అందించడం చాలా అవసరమని ఆయన తెలిపారు. అందుకే ప్రతి ట్రైనర్ తమ ప్రాంతంలోని పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలోపోలీస్ ట్రైనింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ కే. సుబ్రహ్మణ్యం,చిత్తూర్ డిటిసి,డి.ఎస్.పి రాంబాబు, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజనల్ ప్రెసిడెంట్ తహసునిసా బేగం, ముఖేష్, డాక్టర్ శ్రీధర్ విఠలం, రత్నశేఖర్, లక్ష్మీప్రసాద్, నాగిరెడ్డి మరియు పోలీస్ సిబ్బందితదితరులుపాల్గొన్నారు.వివిధ క్లబ్బుల ప్రెసిడెంట్లు మరియు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ నెల 24న సీఎం పర్యటన ఖరారు

### జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్

ప్రజాభూమిప్రతినిధి - నగరి

స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 24న నగరిలో సీఎం పర్యటన ఖరారైంది. దీంతో మంగళవారం నగరి పట్టణానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే భానుప్రకాష్‌తో కలసి హెలిపాడ్ ఏర్పాటుకు, కార్యక్రమం ఏర్పాటుకు సంబందిత ప్రదేశాలను పరిశీలించారు. డిగ్రీకళాశాల సమీపం కేవీకే మైదానం, పార్టీ కార్యాలయం, వీకేఆర్ పురం, పీసీఎన్ మైదానం, చింతలపట్టెడల ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో సమావేశమై ఏర్పాట్లు, భోజన వసతి, త్రాగు నీరు, పార్కింగ్, విచ్చేసే వారికి చేపట్టవలసిన సదుపాయాలపై చర్చించారు. పీసీఎన్ మైదానంలో హెలిపాడ్, చింతలపట్టెడలో 28,29 వార్డులలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రపర్యటన, కేవీకే మైదానంలో సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.



## ఉరి వేసుకుని నేతన్న ఆత్మహత్య



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్న కురుబ శ్రీనివాసప్ప (52) అప్పుల బాధ తాళలేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. వివరాల మేరకు ఇందిరమ్మ కాలవనిలో నివాసం ఉంటున్న కురుబ శ్రీనివాసప్ప మగ్గం నేసుకుంటూ జీవనం సాగించేవాడు. మగ్గం పనులు సరిగా లేకపోవడంతో అప్పులు చేశాడు. ఆ అప్పులను ఎలా తీర్చాలో తెలియక గత నెల 15వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే మంగళవారం కొల్లకుంట సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో కంప చెట్టుకు తన లుంగీతో ఉరివేసుకుని వేలాడుతున్న దృశ్యాన్ని కొంతమంది చూసి, గుర్తుపట్టి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు. వెంటనే కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి గుర్తించారు. భార్య అంజనమ్మ వన్ టౌన్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ఏ.ఎస్.ఐ మద్దిలేటి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలన చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉండగా కుమార్తెకు వివాహం అయినట్లు కుటుంబ సభ్యులు వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.




## నగరి సబ్–డివిజన్‌కు ఏడు కొత్త డ్రోన్‌లు

ప్రజాభూమిప్రతినిధి - నగరి

భద్రతలో భాగంగా నగరి డివిజన్‌కు ఎస్పీ తుషార్ డూడీ ఏడు కొత్త డ్రోన్‌లను అందించినట్లు డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్ తెలిపారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా పోలీసుల దేగ కన్నుగా డ్రోన్‌లు ఉపయోగపడతాయన్నారు. ‘‘నగరి సబ్–డివిజన్ పరిధిలోని సరిహద్దు ప్రాంతాలు, అటవీ ప్రాంతాలు, రద్దీ ప్రాంతాలు, నేరాలకు అవకాశం ఉన్న ప్రదేశాలు, అక్రమ రవాణా మార్గాలు, ప్రజా కార్యక్రమాలు, ఉత్సవాలు, సమావేశాలు వంటి సందర్భాల్లో డ్రోన్‌ల ద్వారా ఎప్పటికప్పుడు నిఘా నిర్వహించి ప్రజా భద్రతను మరింత పటిష్టం చేయాల్సి ఉందన్నారు. డ్రోన్‌ల వినియోగం ద్వారా ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యల్లో మరింత పటిష్టత పెరిగి అనుమానాస్పద కార్యకలాపాలు, అక్రమ రవాణా వంటి వాటిని వేగంగా గుర్తించవచ్చని, ఉత్సవాలు,సభలు,క్రీడా కార్యక్రమాల్లో జనసమూహ కదలికలను పర్యవేక్షించి ప్రమాదాలను నివారించవచ్చున్నారు. భద్రతే లక్ష్యంగా ‘‘టెక్నాలజీ ఆధారిత పోలీసింగ్’’ వైపు అడుగులు వేస్తున్నామన్నారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేయండి

సి.హెచ్.సి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే ఆదిమూలం


ఎమ్మెల్యే చేత మెగా జాబ్ మేళా పోస్టర్లు ఆవిష్కరణ

డిగ్రీ కళాశాల సమస్య పరిష్కారం కోరుతూ ఎమ్మెల్యే కు వినతి

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సూచించారు. మంగళవారం ఉదయం సత్యవేడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ సమావేశం స్థానిక సి.హెచ్.సి లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలని, అన్నీ రకాల మందులు స్టాక్ ఉండాలని, వైద్యులు, సిబ్బంది, వసతులు కొరత ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల స్నేహ పూర్వకంగా మెలిగి వారి జబ్బులు వీలైనంత త్వరగా నయం అయ్యేలా చూడాలని ఆసుపత్రి వైద్యులు, సిబ్బందికి ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేశారు. ఆసుపత్రి మొత్తం వ్యవస్థను అభివృద్ధి కమిటీ ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ఎక్కడైనా సమస్య ఉంటే పెద్దన్న పాత్ర పోషించి చక్కబెట్టాలని, తీరని సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే జిల్లా అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే ఆదిమూలం స్పష్టం చేశారు. అనంతరం ఆసుపత్రిలో కలియ తిరిగి వార్డులలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, ఆపరేషన్ థియేటర్, మందులు స్టాక్ రికార్డులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఆసుపత్రి లో పగిలి ఉన్న కిటికీ అద్దాలను బాగు చేయాలని అభివృద్ధి కమిటీకి, వైద్యశాల బాత్ రూమ్ లలో బ్లీచింగ్, పెనాయిల్ తో శుభ్రం చేసి క్లీన్ గా ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా సత్యవేడు డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ఎమ్మెల్యే వద్దకు చేరుకొని తమ కళాశాల సమస్య పరిష్కారం కోరుతూ వినతి పత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యాశాఖ రాష్ట్ర అధికారి భరత్ గుప్త కు ఫోన్ చేసి సమస్య పరిష్కారం కోసం చర్చించారు. జాబ్ మేళా పోస్టర్లు ఆవిష్కరణ ఈ నెల 22 న నాగలాపురం ఎంపీడీఓ కార్యాలయం లో తలపెట్టిన జాబ్ మేళా పోస్టర్లు ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మంగళవారం సత్యవేడు లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులకు కార్పొరేట్ సంస్థలలో ఉపాధి చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఈ మెగా జాబ్ మేళా నిర్వహిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.









Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,opposite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

ప్రజాభూమి

జనరల్ 13

బుధవారం 21, జనవరి 2026

# గణతంత్ర దినోత్సవానికి పటిష్టమైన ఏర్పాటు చేయండి

## అధికారులను ఆదేశించిన జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు





ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

ఈ నెల 26న కాకినాడ పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో జరగనున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్టమైన, విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట రావు అధికారులను ఆదేశించారు. మంగళ వారం కాకినాడ కలెక్టరేట్ లో గణతంత్ర దినోత్సవ సన్నాహక ఏర్పాట్లపై జిల్లా అధికా రులతో ఆయన.. సమన్వయ సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా డీఆర్వో వెంక టరావు మాట్లాడుతూ.. ఈ నెల 26, సోమవా రం ఉదయం 9.గం.లకు కాకినాడ పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రజా ప్రతిని ధులు, అధికారులు, ప్రజలు పాల్గొననున్న దృష్ట్యా పటిష్టమైన బందో బస్తుతో పాటు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ వేడుకలకు హాజరయ్యే ప్రముఖులతో పాటు ప్రతి ఒక్కరికీ తగిన సీటింగ్ ఏర్పాట్లు, ఇతర అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలీస్ శాఖ తరపున పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లోపల వెలుపల చేపట్టవలసిన బందోబస్తు ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, పోలీస్, ఏపీఎస్పీ బెటాలియన్, ఎన్.సీ.సీ క్యాడెడ్స్ కవాతు నిర్వహణ, బారికేడింగ్ వంటి ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ముఖ్య అతిధి వారి గణతంత్ర దినోత్సవ సందేశం తయారీ మరియు ప్రచురణతో పాటు సరిపడిన ప్రతులు సిద్ధం చేసి అందరికీ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పటిష్టమైన పబ్లిక్ అడ్రస్ సిస్టం, మీడియా కవరేజ్ కి చర్యలు తీసుకోవాలన్నా రు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభి వృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లో విస్తృత అవ గాహన కల్పించేందుకు వివిధ శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ప్రధాన వేదిక అలంకరణ ఇతర ఏర్పాట్లు సహా స్టేడి యంలో ఇతర వసతులను కాకినాడ ఆర్డీవో పర్యవేక్షణ చేయాలన్నారు. వివిధ శాఖల శకటాల ఏర్పాటును జడ్పీ సీఈఓ, పోలీస్ పేరేడ్ మైదానం లోని పారిశుధ్య కార్యక్రమాలు, తగిన తాగునీరు ఏర్పాట్లను కాకినాడ మున్సిపాల్ కమిషనర్ పరిరక్షించాలని ఆయన సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణను జిల్లా విద్యాశాఖ అధికారి చూడాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్.శ్రీనివాస రావు, ఏపీఎస్పీ అసిస్టెంట్ కమాండెంట్ ఎస్.పద్మారావు, ఎన్.సీ.సీ అధికారి మణిదీప్ సింగ్, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, కాకినాడ మున్సిపల్ కమిషనర్ ఎస్వీవీ సత్యనారాయణ, సమాచారం పౌర సంబంధాల శాఖ ఇంచార్జి డీడీ ఆర్వీఎస్ రామచంద్ర రావు, ఏఈఐఈ సీ.బాబురావు ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్షన్ కింగ్ ఎవరో కొత్తపేట ప్రజానికానికి తెలుసు

ఎమ్మెల్యే బండారు

ఆత్రేయపురం ఉత్సవంలో ప్రోటో కాల్ పాటించలేదనడం హాస్యాస్పదం.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఆత్రేయపురం - ఈనెల 11,12,13 తేదీల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ ఉత్సవాల్లో ప్రోటో కాల్ గురించి, నిధులు అవకతవకలు జరిగాయని వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి చేసిన ఆరోపణలపై ఎమ్మెల్యే బండారు మీడియా సమా వేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ, ఆత్రేయపురం ఉత్సవానికి జాతీయ స్థాయిలో పేరు వస్తే, ఆ ఉత్సవం మీద కూడా విమర్శ చేస్తున్నారంటే చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రభుత్వం నుంచి ఏ విధమైన నిధులు రాకుండానే, టూరిజం నుంచి నిధులు విడుదల కాకుండానే దోపిడీ ఆరోపణలు చేయటం హాస్యాస్పదంగా లేదా అని ప్రశ్నించారు. స్పాన్సర్ లిస్టును నేరుగా టీవీ స్క్రీన్ మీద, ఆహ్వాన పత్రిక మీద ప్రకటించామన్నారు. సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ అనే కమిటీ ఏర్పాటయిందని, దానికి ఇన్కమ్ టాక్స్ వెసులుబాటు కల్పించమని కూడా అప్లై చేశారని, బ్యాంకు ఎకౌంటు కూడా ఉందని, బ్యాంక్ ఎకౌంట్ ద్వారానే లావాదేవీలు జరుగుతున్నాయని అన్నారు. ఆత్రేయపురం ఉత్సవం కు రిజిస్టర్ కమిటీ ఉందని అంతా క్లీన్ గా ఉందన్నారు. ఇది ఒక సంవత్సరంతో ముగించేసేది కాదన్నారు. మొన్న జరిగిన ఉత్సవం, సక్సెస్ కు ఇక్కడ ఒక ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కూడా ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వం తరుపున చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ అభినందించారని, ఇవన్నీ చూసి ఓర్చుకో లేక అవినీతి ఆరోపణలు చేస్తున్నారన్నారు. కరోనా పేరిట ఆలమూరు షిరిడి సాయి ఆలయం వద్ద కూడా చందాలు వసూలు చేసిన ఘనత గత ప్రభుత్వంలో ఉందని, పంచాయతీల్లో బ్లీచింగ్ పేరు చెప్పి బిల్లులు తీసుకున్న ఘనత తమకే ఉందని, కరోనా పేరు చెప్పి ఎంత దోచేశారో ఆ భగవంతునికే తెలుసని అన్నారు.

## ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం వారిచే శ్రీ వాసవి అమ్మవారికి సహస్ర కుంకు మార్చన పూజ నిర్వహించబడింది ఈ కార్యక్ర మంలో సంఘం అధ్యక్షులు రేపాక ప్రవీణ్ భాను ప్రధాన కార్యదర్శి భావనారాయణ కోశాధికారి బాల్రెడ్డియ్య, భోగవిల్లి నాగభూ షణం, చక్కా చిన గొల్లబాబు, బంగారు బుజ్జి, పేర్ల రాము, సొలస సుబ్బారావు, శ్రీకాకుళం మైథిలి, గమిని శ్రీను బాబి, వాసు, పసుమర్తి మాధవరావు జవ్వాజి రాజా తోట అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి చట్టం రద్దుకు నిరసనగా సిపిఎం గోడ పత్రిక ఆవిష్కరణ

### సిపిఎం పార్టీ



ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి జీరాంజీ పథకాన్ని తీసుకురా వడానికి నిరసనగా సిపిఎం ఆధ్వర్యాన ఇంటిం టికీ ఉపాధి పేరుతో ప్రచారం నిర్వహిస్తున్నట్లు సిపిఎం కాకినాడ జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు తెలిపారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్లో సిపిఎం నాయకులు గోడ పత్రికను విడుదల చేసారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ న జిల్లా వ్యాపితంగా భోగిమంటల్లో జీరాంజీ చట్టం కాపీలను దగ్ధం చేశామని తెలిపారు. పనిదినాలు పెంపు పేరుతో గతంలో ఉన్న చట్టాన్ని మార్చామని చెబుతున్నారని, దీనికి చట్టాన్ని మార్చాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. వామ పక్షాలుగా తాము 200 రోజులు పనిదినాలు కల్పించాలని డిమాండు చేస్తున్నామని, వాస్తవంగా ఇప్పుడు 50 పనిది నాలు కూడా ఉండటం లేదన్నారు. 304 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని ఉన్నా ఇప్పుడు కనీసం 220 కూడా రావడం లేదని, వాటిని మెరుగుపర్చాల్సిందిపోయి చట్టాన్ని రద్దు చేశారని అయన విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా జనవరి 18నుండి 21 వరకూ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యాన ఇంటింటికీ ఉపాధి పేరుతో ప్రజలను చైతన్యం చేస్తున్నామ ని అయన తెలిపారు. దీనిలో భాగంగా ప్రతి ఇంటికీ కరపత్రం ఇవ్వడంతోపాటు అధికారు లకు మహజర్లు ఇవ్వనున్నట్లు కరణం ప్రసాదరావు తెలిపారు.

వ్యవసాయ కార్మికులు, పేదరైతులు, చేతివృత్తిదారులు వాస్తవాలను గుర్తించి సిపిఎం చేస్తున్న కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కెఎస్ శ్రీనివాస్, ఎం రాజశేఖర్, టేకుమూడి ఈశ్వర రావు, సి రమణి, కె వీరబాబు, కె సింహాచలం, మేడిశెట్టి రమణ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె నిద్రతో గ్రామాల్లో పోలీసు భద్రత బలోపేతం

-నూజివీడు రూరల్ సీఐ కొప్పిశెట్టి రామకృష్ణ


ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు



పల్లె నిద్ర కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువవుతున్నాయని నూజివీడు రూరల్ సీఐ కొప్పిశెట్టి రామకృష్ణ తెలిపారు . చాట్రాయి మండలం కొత్తగూడెం గ్రామంలో సోమవారం సాయంత్రం ఎస్ఐ డి.రామకృష్ణ ఆధ్వర్యంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో ముఖాముఖి నిర్వహించి భద్రత, నేర నివారణ అంశాలపై అవగాహన కల్పించారు.సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బ్యాంక్ పేరుతో వచ్చే ఫేక్ మెసేజ్లు, ఆధార్ అప్డేట్ మోసాలు, ఫేక్ లింకుల ద్వారా డేటా చోరీలు, లాటరీ మెసేజ్ల ద్వారా ఓటీపీ అడిగే మోసాలపై హెచ్చరించారు. సైబర్ నేరాలపై 1930 హెల్ప్?లైన్?కు సమాచారం ఇవ్వాలని సూచించారు.అత్యవసర సమయంలో డయల్ 112 కు కాల్ చేస్తే తక్షణ పోలీసు సహాయం అందుతుందని తెలిపారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, అనుమానాస్పద వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు అందించడం ద్వారా నేరాలను నివారించవచ్చన్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి, మత్తు పదార్థాలు, ఇసుక అక్రమ రవాణా వంటి విషయాల్లో ప్రజలు పోలీసులకు సహకరించాలని, 1972 టోల్ ఫ్రీ నెంబర్కు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జనవరి 21 లోగా శాఖల వారీ పనుల జాబితా, అంచనాలకు తుది రూపం అందించాలి

### గోదావరి పుష్కరాల సన్నాహక సమీక్షలో ఇంచార్జి జిల్లా కలెక్టర్ కమిషనర్ వై మేఘ స్వరూప్



ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

రాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో గోదావరి పుష్కరాలు-2027 నేపథ్యంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశాన్ని దృష్టిలో పెట్టుకుని, ఈలోగా అన్ని శాఖల వారీగా చేపట్టాల్సిన పనుల జాబితా, అంచనాలకు తుది రూపం దిద్దాల్సిన అవసరం ఉందని ఇంచార్జి జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, కమిషనర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. పుష్కరాల నిర్వహణకు అవసరమైన బడ్జెట్లో తగిన కేటాయింపులు జరగాలంటే, అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు స్పష్టంగా, సమగ్రంగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.గోదావరి పుష్కరాల సన్నాహక ఏర్పాట్లపై నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై. మేఘా స్వరూప్, కమిషనర్ రాహుల్ మీనా సంయుక్తంగా అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ, గత పుష్కరాల అనుభవాలను పరిగణలోకి తీసుకుని ఈసారి ముందుగానే సమగ్ర ప్రణాళిక రూపొందించు కోవాలని సూచించారు. పుష్కరాల సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు, రవాణా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.అలాగే ఘాట్ల వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశమున్న నేపథ్యంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవల సమన్వయం పటిష్టంగా ఉండాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించగలమని స్పష్టం చేశారు.కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష సమావేశానికి ముందే శాఖల వారీగా ప్రతిపాదనలు సిద్ధంగా ఉండాలని, రేపటిలోగా పనుల జాబితా, అంచనాలకు తుది రూపం దిద్దాలని అధికారులను ఆదేశించారు. కొన్ని శాఖల నుంచి అంచనాలు ఇంకా సిద్ధం కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, రాష్ట్ర స్థాయి హెచ్?ఓడీలతో ముందుగానే సంప్రదింపులు జరిపి ప్రతిపాదనలను ఖరారు చేయించుకోవాలని సూచించారు.గత పుష్కరాల కంటే ఈసారి భక్తుల సంఖ్య రెట్టింపు స్థాయిలో ఉండే అవకాశమున్నందున అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని కమిషనర్ తెలిపారు. ఘాట్ల వద్ద విధులు నిర్వహించే సిబ్బందికి సమీప ప్రాంతాల్లో వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు పేర్కొంటూ, శాఖల వారీగా విధుల్లో పాల్గొనే సిబ్బంది వివరాలను అందజేయాలని ఆదేశించారు. అలాగే భక్తుల రద్దీ దృష్ట్యా ఘాట్ల సమీపంలో టెంట్ సిటీల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను గుర్తించాలని టూరిజం శాఖ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ ఆర్. కృష్ణ నాయక్, కొవ్వూరు ఆర్డీఓ రాణి సుస్మిత, అడిషనల్ ఎస్పీ ఎల్. చెంచురెడ్డి, అడిషనల్ కమిషనర్ పి.వి. రామ లింగేశ్వర్, ఎస్?ఈ (ఏపీ ఎపిడిసిఎల్) కె. తిలక్ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈ కూరెళ్ళ గోపినాథ్, జిల్లా టూరిజం అధికారి పి. వెంకట చలం, ఇతర సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## రంగారాయ మెడికల్ కాలేజీలో డా. సృజనాదేవి ఫారెవర్ మిస్ యూనివర్స్ ఇండియాకి ఘన సన్మానం

ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ



ఇటీవల జాతీయ స్థాయిలో ఫారెవర్ మిస్ యూనివర్స్ ఇండియా 2025 కిరీటాన్ని సాధించి రాష్ట్రానికి, వైద్య రంగానికి గర్వ కారణమైన రంగారాయ మెడికల్ కాలేజ్ అలుమ్నా డా. ఎం. సృజనాదేవికి రంగారా య మెడికల్ కాలేజీలో ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా. విష్ణు వర్ధన్, అనాటమీ విభాగాధిపతి వైస్ ప్రిన్సిపల్ డా. శశి, ట్రస్ట్ హాస్పిటల్స్ డైరెక్టర్, అలాగే ఐఎంఏ కాకినాడ కార్యదర్శి డా. రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. విష్ణు వర్ధన్ డా. సృజనాదేవిని శాలువా మరియు పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. అనంతరం డా. సృజనాదేవి విద్యార్థులతో మమేకమై మాట్లాడుతూ తన విద్యా భ్యాస కాలాన్ని గుర్తు చేసుకున్నారు. కళాశాల హాస్టల్ను సందర్శించి నాస్టాల్జిక్ భావోద్వేగాలకు లోనయ్యారు.విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ,“మనందరం పెద్ద లక్ష్యాలు పెట్టుకోవాలి. ఆకాశమే హద్దు. ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నిరంతర కృషి ఉంటే ఏ కల అయినా సాకారం అవుతుంది అని ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో విశేష ఉత్సాహం, ప్రేరణను కలిగించిందని కళాశాల యాజమాన్యం తెలిపింది.

## జనవరి 22 తేదిన రాజమహేంద్రవరం మోడల్ కెరీర్ సెంటర్లో జాబ్ మేళా

- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు
- జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవ కాశాలు కల్పించేందుకు రాజమండ్రి అర్బన్ నియోజకవర్గంలోని మోడల్ కెరీర్ సెంటర్ ప్రాంగణంలో జనవరి 22వ తేదీ (గురువా రం) ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె. హరీష్ చంద్ర ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో షాడో ఫేక్స్ వెర్ హౌస్, ఆకాశం స్వాత్య ప్రైవేట్ లిమి టెడ్, శ్రీ రామ్ ఫైన్నాన్స్, క్రిస్ ఫైనాన్సియల్ మరియు శాథెర్న్ డ్రగ్స్ ఫార్మాసెటుకల్స్ కంపెనీలోని పలురకాల పోస్టల భర్తీకొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడనున్నాయని ఆయన తెలిపారు.10, ఐ టీ ఐ, డిప్లొమా, నుండి ఏదైనా డిగ్రీ పూర్తిచేసిన, అనుభవం ఉన్న లేదా ఆశక్తి గల 19 నుండి 35 సంవ త్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈ ఉద్యో గాలకు అర్హులని వివరించారు. ఎంపికైన వారి కి తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా https://forms.gle/scmtadYaNPP3foX88 లింక్ ద్వారా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయి, రెజ్యూమే, ఆధార్ మరియు సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో సిద్ధంగా మేళాకు హాజరుకావాలని సూచించారు.మరిన్ని వివరాలకు 9533221189 నంబర్ను సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ తెలిపారు.

## వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని అప్రతిష్టపాలు చేయాలని చూస్తే ఊరుకోం

- మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి స్వామి బుద్ధి, జ్ఞానం ప్రసాదించాలని కోరుకుంటున్నా.
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

ఆత్రేయపురం - కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి గాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి పెరుగుతున్న ఆదరణను, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలే కే మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి లేనిపోని ఆరో పణలు చేస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తీవ్రంగా ఖండిం చారు. మంగళవారం వాడపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి ఆలయ ప్రతిష్ఠను పరిగణనలోకి తీసుకోకుం డా మాట్లాడటం బాధాకరమని, దేవాలయాన్ని అప్రతిష్టపాలు చేయడం కంటే నేరుగా తననే ఎదుర్కోవాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆరోపణలన్నీ పచ్చి అబద్ధాలేనని స్పష్టం చేశా రు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వాడపల్లి ఆలయంలో సుమారు రూ.43 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామ ని, ఇందులో ఇప్పటికే రూ.4 కోట్ల పనులు పూర్తయ్యాయని, రూ.14 కోట్ల పనులు జరు గుతున్నాయని, మరో రూ.26 కోట్ల పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపా రు. గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్లలో రూ.14 కోట్ల పనులే జరిగితే, ఈ 18 నెలల్లోనే మూడు రెట్లు ఎక్కువ పనులు చేపట్టామని చెప్పారు. ఆదాయం విషయానికొస్తే, వైసీపీ హయాంలో 2023--24లో రూ.28.88 కోట్లు ఆదాయం ఉంటే, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 2024--25లో అది రూ.39.09 కోట్లకు పెరిగిందన్నారు. బ్యాంకు నిల్వలు రూ.5.48 కోట్ల నుంచి ప్రస్తుతం రూ.27.82 కోట్లకు చేరాయని వెల్లడించారు. హుండీ ఆదాయం నాలుగు రెట్లు పెరిగిందని, షాపులు, పార్కింగ్, కొబ్బరి చెక్కలు, భూముల ద్వారా వచ్చే ఆదాయం గణనీయంగా పెరిగిందన్నారు. భక్తుల సౌకర్యాలే లక్ష్యంగా 140 టాయిలెట్లు, క్యూలైన్లు, ఫ్యాన్లు, కూలర్లు, బ్యాటరీ వాహనాలు ఏర్పాటు చేశామని, దర్శన సమయాన్ని 6 గంటల నుండి 2 గంటల లోపు తగ్గించామని తెలిపారు. 54 గదులు, నాలుగు డార్మెటరీలు నిర్మాణంలో ఉన్నాయని చెప్పారు. ఆలయంలో ఎవరైనా ఉద్యోగి తప్పు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటున్నామని, హుండీ దొంగతనం ఘటనలో కేసు నమోదు చేసి అరెస్టు చేయించామని గుర్తు చేశారు. వాడపల్లి ఆలయ అభివృద్ధిని రాజకీయాల్లోకి లాగడం సరికాదని, ఏవైనా లోపాలు ఉంటే ఆలయ ఛైర్మన్ లేదా డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. దేవాలయాన్ని అప్రతిష్టపాలు చేసేలా ప్రవర్తించవద్దని హెచ్చరిస్తూ, మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి వెంకటేశ్వర స్వామి బుద్ధి, జ్ఞానం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు తో పాటు ఆలయ ధర్మకర్తల ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, సభ్యులు కాసా చాముండేశ్వరి, పెండెం కుమారి, సలాది నాగేశ్వరావు, సరేళ్ళ సరిత, ఏపుగంటి విజయకుమారి, చింతపల్లి సత్యనారాయణ, తమ్మన సాయిప్రసాద్, సిస్ట సూర్య కుటుంబరావు పాల్గొన్నారు.